ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

22-2-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 22 పేజీలు: 12 వెల: 6.50



పీచుమిఠాయిపై రాష్ట్రంలో నిషేధం! 2లో

నేడు భూమిపై కూలనున్న ఐరోపా ఉపగ్రహం 9లో







## ఎస్సీ, ఎస్టీ, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు

# భారీగా ప్రోత్సాహకాలు

- 'జగనన్న వైఎస్సార్ బడుగు వికాసం'ద్వారా పలు రాయితీలు, ఇన్సెంటివ్‌లు
- ఇండస్ట్రియల్ పార్కుల్లో 25% చెల్లింపుపై భూములు
- ఉపాధిరంగంలో పూర్తి సాయం: సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలతో పాటు అగ్రవర్ణ పేదల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని సిఎం వైఎస్‌జగన్మోహన రెడ్డి స్పష్టంచేసారు.ఈ క్రమంలోనే ఎస్సీ,ఎస్టీ వర్గాలకు చెందిన పారిశ్రామిక ఆసక్తి కలిగిన యువతకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. స్వయం ఉపాధి రంగాల్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ వర్గాలకు ప్రభుత్వం పరిపూర్ణంగా అండగా ఉంటుందన్నారు. ఏ అంశంలోనైనా ప్రభుత్వం ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుంటే ఆ దిశలో పూర్తి దృష్టిని కేంద్రీకరిస్తోందని తెలిపారు. ఎస్సీ,ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు ఎపిఐఐసి భూకేటాయింపు ల్లో అధిక ప్రాధాన్యతను ఇచ్చే దిశలో కార్యచరణ చేపట్టింది. ఎస్టీ పారిశ్రామికవేత్తలకు 16.2శాతం,ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు 6శాతం కచ్చితంగా భూకేటాయింపు చేయాలని నిర్ణయించింది. స్టాంప్ డ్యూటీ రద్దు, విద్యుత్తు చార్జీల్లో రాయితీ, రుణాలపై వడ్డీ సబ్సిడీ రద్దుచేస్తామన్నారు. "జగనన్న వైఎస్సాఆర్ బడుగు వికాసం" పథకం ద్వారా ఎస్సీ,ఎస్టీ పారిశ్రామి వేత్తలకు భారీగా ప్రోత్సాహకాలు లభించే విధంగా చర్యలు తీసుకుంది.25శాతం చెల్లింపుపై ఇండిస్ట్రీయల్ పార్కులో 25శాతం చెల్లింపుపై భూములను అప్పగిస్తారు. 75శాతాన్ని 8శాతం నామమాత్రం వడ్డీతో 8 ఏళ్ల కాలంలో చెల్లించే వెసులుబాటును ప్రభుత్వం అందజేస్తోంది. ఆ విధంగా నికరపెట్టుబడిలో 45శాతం వరకు,గరిష్ఠంగా రూ.10లక్షల వరకు రాయితీ ఇస్తారు. మరి కొన్ని ప్రయోజనాలకు కల్పించే బడుగు వికాసం పథకాన్ని తీర్చిదిద్దాలని సిఎం జగన్ అధికారులకు కీలకాదేశాలు ఎప్పటికప్పుడు జారీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో ఎస్సీ,ఎస్టీలో ఎవరైనా పరిశ్రమ పెట్టాలనుకుంటే,ఎలా చేయాలి, ఎవరిని కలవాలి అనే అంశాలపై పూర్తిగా దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ పథకం ద్వారా సాధించిన ప్రగతిపై ఎప్పటికప్పుడు తనకు నివేదికను ఇవ్వాలన్నారు. ఎస్సీ,ఎస్టీలు శ్రామికులుగా మిగిలిపోయే కాలం పోవాలనాన్నరు.ఎవ్వరికి తీసిపోని విధంగా పారిశ్రామిక వేత్తలుగా, పెద్దపెద్ద ఇండ్రస్టీలను స్థాపించి విజయవంతంగా నిర్వహించాలని మనసారా కోరుతున్నారన్నారు. ఇన్సెంటివ్‌తోపాటు ఇతర ప్రోత్సాహకాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. రాష్ట్రంలో ఎప్పుడూ,ఎక్కడా జరగని విధంగా రూ.కోటీ వరకు ప్రోత్సహక మొత్తం ఇస్తున్నామన్నారు. ఇంకా ఎస్సీ,ఎస్టీలలో పారిశ్రామికవేత్తలను తయారు చేసేలా కొత్త,కొత్త కార్యక్రమాలు తీసుకుని వస్తున్నామన్నారు. ప్రత్యేకంగా ఫెసిలిటేషన్ సెల్స్ కూడా ఏర్పాటు,వారిలో నైపుణ్యం పెంచేలా స్కిల్ డెవలప్‌మెంటు కార్యక్రమం అమలు చేస్తామన్నారు, నవరత్నాలు ద్వారా పేదరికంలో వున్న ఎస్సీ, ఎస్టీలు, మైనార్టీలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదలందరికి మంచి జరగాలన్నారు. వారి కాళ్ల మీద వారు నిలబడాలన్నారు. వారి జీవితాలు సంపూర్ణంగా మార్చాలి అన్న ఉద్దేశంతో అడుగులు వేయాలన్నారు. పేదలకు అమ్మఒడి పథకం

>>2



సభలో ప్రసంగిస్తున్న మంత్రి జోగి రమేష్

## పోర్టు ఆధారిత పరిశ్రమల్లో యువతకు ఉపాధి

### నైపుణ్యాభివృద్ధి సంస్థల ఆత్మీయ సభలో మంత్రి జోగి రమేష్

**విజయవాడ,ఫిబ్రవరి21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పోర్టు ఆధారిత పరిశ్రమల్లో నైపుణ్య యువతకు భారీగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని గృహనిర్మాణ మంత్రి జోగి రమేష్ గ్రామీణ పేద విద్యార్థులకు వరంగా ఉచిత నైపుణ్య శిక్షణా తరగతులను సిఎం వైఎస్ జగన్ ఆదేశాలకు అనుగుణంగా ప్రభుత్వం నిర్వహిస్తోందని వ్యాఖ్యానించారు. నైపుణ్యం ఉంటే ఏరంగంలోనైనా రాణించగలమన్నారు. ప్రపంచంతో పోటీ పడే నూతన నైపుణ్య విద్యను ప్రభుత్వం అందిస్తోందన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చటానికి ఎస్ఇఇడిఎపి ఎప్పుడు ముందుంటుందన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా యువత నైపుణ్య యువతకు భారీ అవకాశాలు లభిస్తున్నాయన్నారు.ఎస్ఇఇడిఎపి.డిడియు.జికెవై, స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఇప్పటి వరకు ఉచిత శిక్షణ పొంది, ఉపాధి పొందన యువత ఆత్మీయ కలయిక(ఆల్యుమిని మీట్-2024) ఎస్ఇఇడిఎపి సిఇఒ ఎంకెవీ శ్రీనివాసులు అధ్యక్షతన బుధవారం స్థానిక తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ పేద విద్యార్థులో చదవాలన్న ఆసక్తి ఉండి చదువుకోలేక పోయిన లక్షలాది మందికి జగనన్న ప్రభుత్వం చుక్కానిలా నిలిచిందన్నారు.విద్యార్థులకు ఆసక్తి ఉన్న రంగాల్లో నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఉచితంగా అందించి పేరున్న సంస్థల్లో ఉపాధి పొందేలా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.ఆర్థిక స్తోమత సహకరించక చదువును మధ్యలోనే ఆపివేసిన వారికి సైతం శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వారు నిలబడేలా చేయడం సంతోషకరమన్నారు. మన రాష్ట్రంలో ఇప్పటి వరకు 2019 నుంచి ఇప్పటి వరకు 76 వేలకుపైగా యువతకు ఉచితంగా శిక్షణ ఇవ్వగా వారిలో 56వేల మందికిపైగా యువత ఉపాధి పొందారన్నారు.యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఇవ్వటానికి రాష్ట్రంలో స్కిల్ విశ్వవిద్యాలయం, రాష్ట్ర వ్యాప్తంగా 27 స్కిల్ ట్రైనింగ్ కాలేజీలు, నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేసి యువతకు అండగా నిలుస్తున్నామన్నారు. ఎంపి కేశినేని నాని, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి,స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా సంస్థ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్,సుధీర్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## రైతులపై బాష్పవాయు ప్రయోగం

### ఢిల్లీ సరిహద్దులో ఆందోళన ఉద్రిక్తం, ఫలించని చర్చలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** తమ డిమాండ్ల సాధనకు ఉద్యమిస్తున్న రైతుల ఆందోళన మరోసారి తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. కేంద్ర మంత్రులు, రైతు సంఘాల నేతల మధ్య జరిగిన చర్చలు పూర్తిగా విఫలం కావడంతో రైతులు బుధవారం ఆదోళనను తీవ్రతరం చేశారు. ఈ ఆందోళనలో భాగంగా ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చారు. ఈ క్రమంలో పార్లమెంట్ ముందు ఆందోళనకు రైతులు సిద్ధమయ్యారు. ఢిల్లీ వీధుల్లోకి ప్రవేశించేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. రైతులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. దీంతో రైతులపై పోలీసులు మరోసారి భాష్పవాయు గోళాలను ప్రయోగించారు. దీంతో పలువరు రైతులు అస్వస్థతకు గురయ్యారు.

రైతులు మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్‌తో ఆందోళన చేస్తున్న సంగతి తెలిసిందే. రైతుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఐదేళ్ల కాంట్రాక్టును రైతులు తిరస్కరించారు. దీంతో ఉద్యమం తీవ్రమైంది. ఢిల్లీ సరిహద్దుల్లో తిష్టవేసిన రైతులతోపాటు స్థానిక రైతులు వేలాదిగా తరలిరావడంతో పరిస్థితి చేయిదాటుతోంది. ఈ నేపత్యంలో రైతులను ఢిల్లీ సరిహద్దుల్లో పోలీసులు అడ్డుకున్నారు. ఇప్పటికే ముళ్ల కంచెలు, బారికేడ్ల సాయంతో ముందుకు రాకుండా అడ్డుకుంటున్నారు.

>>2

## వైఎస్సార్సీకి ఎంపి వేమిరెడ్డి గుడ్‌బై

**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** వ్యక్తిగత కారణాల వల్ల శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వైఎస్సార్సీ అధ్యక్ష పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామ చేస్తున్నట్లు రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించిన లేఖను తాడేపల్లిలోని ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపారు. అదేవిధంగా పత్రికా ప్రకటన ద్వారా రాజ్యసభ సభ్యత్వానికి సైతం రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వైఎస్సార్సీలో తనకు సహకారం అందించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. రాజీనామాను తక్షణమే ఆమోదించాలని ఆయన కోరారు. ఆధ్యాత్మిక, సేవ కార్యక్రమాలతో నెల్లూరు జిల్లాలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా తనకంటూ ప్రత్యేకతను సంపాదించుకున్న వేమిరెడ్డి వైఎస్సార్సీని వీడటంపట్ల పార్టీ శ్రేణులను తీవ్ర నిరాశ పరిచింది. గత సార్వత్రిక ఎన్నికల్లో నెల్లూరు జిల్లాలో 10కి 10 స్థానాలను క్లీన్ స్వీప్ చేసి వైఎస్సార్సీ అడ్డా నెల్లూరు జిల్లాగా పేరు పొందడంలో వేమిరెడ్డి

>>2

# మా ప్రభుత్వంలో అభివృద్ధి పక్కా




బుధవారం భీమవరంలో జరిగిన సభలో మాట్లాడుతున్న పవన్ కల్యాణ్

## రాష్ట్ర భవిష్యత్తు కోసమే నా నిర్ణయాలు

### మూడు పార్టీలు ఒకే తాటిపైకి రావడంతో అంతా మంచే జరుగుతుంది

### ఇక వైఎస్సార్సీ కనిపించదు: భీమవరంలో పవన్ కల్యాణ్

**భీమవరం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఏ పార్టీ ప్రభుత్వం వచ్చిన సంక్షేమ పథకాలన్నీ అమలవుతాయని, అయితే జనసేన, టిడిపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి కూడా జరుగుతుందని జనసేన పార్టీ అధినేత, పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. బుధవారం పర్యటనకు వచ్చిన ఆయన జనసేన, తెలుగుదేశం పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తాను అమలులోకి తెచ్చిన పథకాలు ఏవీ రద్దు చేయడానికి అవకాశం లేకుండా పకడ్బందీగా ఆచరణలోకి తెచ్చానని ముఖ్యమంత్రి జగన్ స్వయంగా ప్రకటించిన విషయాన్ని పవన్ కల్యాణ్ గుర్తు చేస్తూ తమ ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకివస్తే రాష్ట్ర అభివృద్ధి కూడా పక్కాగా ఉంటుందని చెప్పారు. తాను ఒక్కడినే అయిపోయాయని, అన్ని విషయాలు చక్కదిద్దడానికి సమన్వయం కోసం ముఖ్యమైన పెద్ద నాయకులతో మాట్లాడాల్సి ఉండటం వల్ల భీమవరం రావడానికి ఆలస్యమైందని అన్నారు.

కళల ముందు కనిపించేది వ్యక్తులు పార్టీలు ముఖ్యం కాదని రాష్ట్ర భవిష్యత్తే ప్రధానం అని అన్నారు. మూడు పార్టీలు సమన్వయంతో ముందుకు వెళ్లడం వల్ల రాష్ట్ర భవిష్యత్తుకు డోకా ఉండదని, గెలుపు సునాయాసం అన్నారు. ఓట్లు విచ్ఛిన్నం కాకూడదని, మూడు పార్టీల ఒకటి కావడం కోసం తాను పడ్డ మనోవేదన, ఆరాటం అంతా ఇంతా కాదని అన్నారు. దీనికోసం కొందరు పెద్దలలో మాటలు పడ్డానని అన్నారు. భవిష్యత్‌లో వైఎస్సార్సీ తుడుచి పెట్టుకుపోతుందన్నారు. కుటుంబాలు విచ్ఛిన్నం చేసే వ్యక్తి జగన్ అని అన్నారు. కులాల ప్రాతిపదికన మనుష్యుల్ని ఆయన విడగొట్టే సంస్కృతిని అమలులోకి తీసుకువచ్చాడని అన్నారు. అన్ని అనర్థాలకు కారణం మానవ ప్రవృత్తే అని విశ్వనాథ అనిన మాటలను గుర్తుచేశారు. వివిధ కులాలు కొట్టుకోవాలనేదే జగన్‌రెడ్డి ఆలోచన విధానం అన్నారు. సమాజాన్ని కలిపే వారిని జనం గుర్తు పెట్టుకుంటారని, ప్రాణ త్యాగం చేయడం వల్లే పొట్టి శ్రీరాములు అమరజీవి అయ్యారని, ఆయన త్యాగాన్ని గుర్తుచేశారు. వైఎస్సార్సీ ఎమ్మెల్సీ అనంతబాబు అతడి డ్రైవర్ని చంపి డోర్ డెలివరీ చేస్తే అనంతబాబు జైలునుంచివస్తే బాస్ ఇజ్ బ్యాక్ అన్నారన్నారు. ఇలాంటి సంస్కృతిని జీర్ణించుకునే సమాజాన్ని కోరుకోగలమా అని అన్నారు. దళితకులాల నుంచి దామోదరం సంజీ

>>2

# మెరిసిన మేడారం



బుధవారం మేడారంలో అశేష భక్తజనం

### కాంతులు విరజిమ్మిన సమ్మక్క, సారలమ్మ గద్దెలు

### కొలువుదీరిన జంపన్న, పగిడిద్దరాజు, గోవిందరాజు

### మూటాముల్లె, పిల్ల పాపలతో మేడారం చేరిన లక్షలాదిమంది

### ముగ్గురు మంత్రుల పర్యవేక్షణలో భారీ ఏర్పాట్లు

**మేడారం, ప్రభాతవార్త :** ముక్కోటి భక్తులు ఎదురుచూసే దేవతల ఆగమనంతో మెరిసింది. మేడారం అంతా పున్నమి వెన్నెల కాసింది. కన్నెపెల్లి ఆలయం నుండి ప్రధానపూజారి కాక సారయ్య, కాక వంశస్తులు, పూజారుల కాక కిరణ్, కాక శ్యామ్, కాక వెంకటేశ్వర్లు, దేవతల వెంబడి చేరుకున్నారు. సమ్మక్క, సారలమ్మ రాకతో జిలుగు వెలుగుల కాంతులు విరజిమ్మాయి. డోలు వాయిద్యాలతో తరలి వచ్చింది. కన్నెపెల్లి జాబిల్లి రాకతో మేడారం అంతా వెన్నెలమయంగా మారి పులకరించింది. ప్రభుత్వం తరుపున అధికారులంతా సంసిద్ధమై సారలమ్మ ఆగమనాన్ని కన్నులారా వీక్షించారు. ముక్కోటి మొక్కులు సమర్పించే కోట్లాదిమంది భక్తులు కన్నులారా తనివితీరా చూశారు. సమ్మక్క బిడ్డ సారలమ్మ కుమారుడు జంపన్న, అల్లుడు గోవిందరాజు, భర్త పగిడిద్దరాజు గద్దెలపై కొలువుదీరారు.

**కోట్లాదిమంది భక్తుల వీక్షణం**

సమ్మక్క బిడ్డ అయిన సారలమ్మ కన్నెపెల్లి నుండి డోలువాయిద్యాలు, మేళతాళాలతో హైమస్ లైట్ల వెలుతూరులో కన్నెపెల్లి నుండి పయనమై మేడారానికి వస్తుందని తెలవగానే కన్నెపెల్లి నుండి జంపన్నవాగు వాగు వరకు, జంపన్న వాగు నుండి ఐటిడిఏ క్యాంపు ఆఫీసు వరకు రోడ్డుకు చేరుకుని లక్షలాది మంది వేచి చూశారు. రాత్రి అయినప్పటికి ట్రాన్స్‌కో అధికారులు దేవత ఆగమనాన్ని భక్తులందరూ కన్నులవిందుగా చూసేందుకు విద్యుత్ హైమస్ లైట్లను ఏర్పాటు చేశారు. శిశు సంక్షేమ, పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్క వెమ్మటే ఉండి అధికారులు ఆదేశించారు. రోడ్డంతా హైమస్‌లైట్లతో వెలుగుతుం

>>2



## లోక్‌సభ ఎన్నికల్లో 83% పోలింగ్ లక్ష్యం

### సిఇఒ ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ, ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 83శాతంపై పోలింగ్ నమోదు లక్ష్యంగా పెట్టుకున్నట్లు రాష్ట్ర చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్(సిఇఒ) ముకుష్‌కుమార్ మీనా తెలిపారు.ఆ దిశలో ఓటర్ల చైతన్య పరిచే,ఎన్నికల భాగస్వామ్య కార్యక్రమాలను పటిష్టంగా అమలు పరుస్తున్నట్లు వివరించారు.రాష్ట్రంలో అమలు చేస్తున్న క్రమబద్ధమైన ఓటర్ల విద్య,ఎన్నికల భాగస్వామ్య కార్యక్రమాలపై సమీక్షను భారత ఎన్నికల సంఘం స్వీప్ అధికారులబృందం సిఇఒ ముఖేష్ కుమార్‌ను కలుసుకుంది. పలు అంశాలపై చర్చిం

>>2

## కాంగ్రెస్ గెలుపు తథ్యం

### వామపక్షాలతో కలిసి పోటీ చేస్తాం : సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు




మహిళా నాయకులతో సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు

**విజయవాడ, ఫిబ్రవరి21, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భావసారుప్యత కలిగిన పార్టీలతో కలిసి 2024 ఎన్నికలకు వెళ్తామని సిడబ్ల్యుసి సభ్యుడు గిడుగు రుద్రరాజు తెలిపారు.విజయవాడ ఆంధ్రరత్న భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో భారతీయ జనతాపార్టీ, రాష్ట్రంలో వైకాంగ్రెస్‌పార్టీలతో కలిసి ముందుకు సాగుతామన్నారు. వామపక్షాలతో కూడా సంప్రదింపులు జరుపుతున్నామన్నారు. ఈ నెల23న వామపక్ష పార్టీల రాష్ట్ర కార్యదర్శులతో పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సమావేశమవుతారన్నారు. చర్చల తరువాత కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. విభజన హామీలు రాజధాని వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభలునిర్వహించనున్నట్లు వివరించారు. ఈ నెల 26న అనంతపురంలో నిర్వహించే బహిరంగసభలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు జాతీయ స్థాయి నాయకులు పాల్గొంటారని తెలిపారు.

ప్రజలు కేంద్రంలో రాహుల్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. ఎపిలో ఇక జగన్ తిరిగి ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు లేవన్నారు. అనంతరం మహిళా సంఘ ఐక్యవేదిక సభ్యులు గిడుగును కలుసుకున్నారు.

>>2

22-2pg2exHMNWJQE.qxd:22-2pg2exHMNWJQE.qxd 22/02/24 12:25 AM Page 1





మేడారంలోని జంపన్నవాగులో భక్తుల పుణ్యస్నానాల దృశ్యం

# మెరిసిన మేడారం

>> దగా పున్నమి వెన్నెలవలెనే అనిపించింది. జంపన్నవాగు వరకు వచ్చిన దేవత వాగులోకి దిగి అవతలి ఒడ్డుకు చేరుకుని గద్దెలకు చేరుకుంది. భక్తులంతా బీరసాలలు, ఒడిబాల బియ్యం, పసుపుకుంకుమలు, దేవత ముందట వేసి మొక్కుకున్నారు.

**నక్షత్రవలయంగా మారిన మేడారం**

మేడారం అంతా ముప్పన్నెల జెండా వలనే హైమస్ లైట్లతో వెలుగు వెలిగి పోతుంది. గద్దెల చుట్టే కాకుండా భక్తులు విడిది చేసిన ప్రాంతం అంతా హైమాస్‌లైట్లను ఏర్పాటు చేయడం ఐదే ప్రథమంగా అనిపిస్తుంది. గతంలో కూడా మునుపెన్నడూ ప్రభుత్వ లాంఛనాలను వినియోగించలేదు. ప్రస్తుతం మేడారంలో తిష్టవేసి మంత్రి సీతక్క అన్ని ఏర్పాట్లను పర్యవేక్షణ చేసి 12 శాఖల అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. దీంతో దేవతల ఆగమనాన్ని భక్తులంతా తనివితీరా చూడగలిగారు. చిలకలగుట్టనుంచి దేవతను తీసుకువచ్చేముందు సమ్మక్క పూజారులు గుడిలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పూజారులలో పెద్ద అయిన సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో సిద్దబోయిన వంశస్తులు పవిత్ర స్నానాలు చేసి నూతన వస్త్రాలను అలంకరించారు.

గురువారం సాయంత్రం 5 గంటలకు పూజారులంతా గుట్ట దగ్గరికి కాలినడకన వెళ్తారు. ముఖ్యంగా కొండ వెలిగే పున్నమి వెన్నెల వోలే మేడారం అంతా మెరిసిపోతుంది. గుట్టపైకి ముఖ్యులు ఐదుగురు వెళ్తారు. ప్రధాన పూజారి కొక్కెర కృష్ణ దేవత ఆగమనం అవుతుంది. ఈ క్రమంలో దేవతకు యాటలను బలిచి గుట్ట కిందకు తీసుకువస్తారు. కిందకు వస్తున్న తరుణంలో పూజారులలో ఒక వ్యక్తి విజిల్ వేస్తారు. దేవత వచ్చినట్లుగా గుర్తు అని తెలుస్తుంది. అక్కడ ఉన్న మంత్రులు పోలీసు ఉన్నతాధికారులు అప్రమత్తం అవుతారు. జిల్లా ఎస్పీ శబరీష్ ఏకే తుపాకీతో కాల్పులు చేస్తారు. డోలు శబ్దాలు తుడుందెబ్బ యువకులు నినాదాలతో అడవి ప్రాంతం అంతా హోరెత్తిపోతుంది. గుట్ట సమీపంలో ఉన్న వాగు వద్దకు రాగానే ఒక నిమిషం ఆగుతారు. మళ్ళీ తుపాకీతో రెండవ దఫాగా కాల్పులు చేస్తారు. సమ్మక్క దేవత వస్తుందని గుర్తుగా ఉంటుంది. జాతర పరిసరాల్లో ఉన్నటువంటి కోట్లాదిమంది భక్తుల దేవతను కళ్లారా చూసి మురిసిపోతారు. రోడ్డు దగ్గరకు వస్తారు. పోలీసు బలగాలు మొహరించి భక్తులు రాకుండా తొక్కిసలాట జరుగకుండా అదుపు చేస్తారు. వాగు దాటగానే మూడవ దఫాగా తుపాకీ కాల్పులు చేస్తారు. అనంతరం హైమస్‌లైట్ల వెలుతూరులో దేవత కదులుతుంది. ఊరి దగ్గరకు రాగానే ఎదుర్కోళ్ళ గుడిలో గంట పాటు పూజలు చేస్తారు. ఏ దుష్ట శక్తులు సమ్మక్క ఆగమనాన్ని అడ్డుకోకుండా యాటను బలిస్తారు.

# భారీగా ప్రోత్సాహకాలు

>> తీసుకుని వచ్చామన్నారు. రైతు భరోసా పథకం, ఆరోగ్యశ్రీ, పెన్షన్లు, పెంపు తీసుకున్నా ఇవన్నీ అన్ని వర్గాల పేదల సంక్షేమానికే కీలకంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ప్రగతి కోసమన్నారు. 30లక్షల ఇళ్ల స్థలాల పట్టాలు అక్కచెల్లెమ్మల పేరు మీద రిజి స్ట్రేషన్ చేసి ఇస్తున్నామన్నారు. ఇప్పటికే 12లక్షల ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చామన్నారు. గ్రామ, వార్డు వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ తీసుకొన్నా వాటిలో కూడా దాదాపు 82శాతం ఉద్యోగాలు ఎస్సీ, ఎస్టీలు, బీసీలు మైనార్టీలకు దక్కాయన్నారు. పూర్తి ఫీజు రీఇంబర్స్‌మెంటు ద్వారా చదువుల కోసం ఏ ఒక్కరు కూడా అప్పుల పాలు కాకపోవడం జరుగుతోందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రతిపక్షం కూడా ఎవ్వరికీ మిస్‌కాకుండా, అవినీతికి తావులేకుండా పక్షపాతం లేకుండా అమలు జరుగుతోందన్నారు. వివక్షకు నాకు ఓటు వేయకపోయినా పర్వాలేదు వారికి మంచి జరగాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి పథకాలు అందజేసేది గ్రామ, వార్డు, వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసామన్నారు. అక్కడనుంచి చేయూత పథకం, ఏ పథకమైనా పేదలు కూడా పారిశ్రామికంగా వారి కాళ్లమీద వారు నిలబడేను, ఆ దిశలోనే అడుగులు ముందుకు వేస్తూ ఊతమిచ్చే విధంగా పథకాలన్నీ చేపట్టామన్నారు. అవన్నీ కూడా గ్రామ స్థాయి నుంచే మొదలు కావాలనే లక్ష్యంగానే చర్యలు చేపట్టామన్నారు. ఇందు కోసం మార్కెటింగ్‌లో ఇబ్బందులు వచ్చకూడదని అమూల్‌ను, పీఅండ్‌జీ, రిలయన్స్, హిందుస్తాన్ లీవర్, ఐటీసి వంటి పెద్దపెద్ద సంస్థలను తీసుకుని వచ్చామన్నారు. చిన్న వ్యాపారాలు చేసుకునే వారు నష్టపోకుండా చూసామన్నారు. వైఎస్సార్ చేయూత ద్వారా దాదాపు 25లక్షల మహిళలకు ప్రయోజనం కలుగుతోందన్నారు. వారికి ఉపాధి కల్పన దిశలో అమూల్, హెచ్‌యుఎల్, ఐటీసీ, రిలయన్స్, అల్లానా గ్రూపులతో అవగాహన ఒప్పందాన్ని చేసుకున్నామన్నారు. ఏటా రూ.18,750లు చొప్పున మహిళలకు మొత్తం రూ.75వేల సహాయం చేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ మహిళల్లో 45-60 ఏళ్లవారికి ఆర్థిక చేయూతను ఇచ్చే దిశగా ఈ పథకం ఏర్పాటు చేసామన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్యస్థాయి పరిశ్రమలకు అండగా నిలిచిందన్నారు. ఈ ఎంఎస్‌ఎంఇ రంగానికి పెండింగ్‌లో వున్నపారిశ్రామిక రాయితీ రూ.1100కోట్లు ఇచ్చామన్నారు. ఈ రంగంలోను ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక ప్రాధాన్యతను అందజేస్తోంది. పరిశ్రమల పట్ల ఆసక్తి ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ ఔత్సాహిక వేత్తలు బడుగు వీరా సాన్ని వినియోగించుకోవాలన్నారు.

# 27న ఉద్యోగుల విశ్వరూపం చూపిస్తాం

## - ఏపి జెఎసి చైర్మన్ బండి శ్రీనివాసరావు



**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఉద్యోగులంటే రాష్ట్ర ప్రభుత్వానికి కనీస గౌరవం లేదని ఏపీ జెఏసి చైర్మన్ బండి శ్రీనివాసరావు విమర్శించారు.ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక ధర్నా చౌక్ వద్ద సమస్యల పరిష్కారం కోసం ఎంప్లాయిస్ ధర్నా చేసారు.ఈ సందర్భంగా బండి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల మానవత్వం లేకుండా వ్యవహరిస్తోందన్నారు. తన ఉద్యోగ జీవితంలో ఎన్నడూ ఇలాంటి ప్రభుత్వాన్ని చూడలేదన్నారు. 12వ పీఆర్సీ కమీషన్ను వేసినప్పటికీ ఛైర్మన్‌ని చెప్పి,దానికి కనీసం ఒక గదికూడా ఏర్పాటు చేయలేదన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ఉద్యమ బాట పట్టామన్నారు. ఇప్పటి వరకు 11 జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలు జరిగినా, ఛాయ్, బిస్కట్లకే వాటిని పరిమితం చేసారు.ఈ నెల 27వ తేదిన విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డులో నిర్వహించే 'చలో విజయవాడ' కార్యక్రమానికి వేలాదిగా ఉద్యోగులు తరలి రావాలన్నారు. మా సమస్యలను పరిష్కరించకపోతే ఆ రోజు ఈ ప్రభుత్వం ఉద్యోగుల విశ్వరూపం చూస్తారందన్నారు. ఉద్యోగుల డిమాండ్లలో ఏదీ అసంబద్ధం కాదన్నారు.మా హక్కులను మేము అడుగుతున్నామన్నారు.వీటి పట్ల జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాల్లో కొందరు నాయకులు చేసే వ్యాఖ్యానాలు అవమానకరంగాను, చులకనగా మాట్లాడుతున్నారు. ప్రభుత్వాలు మారితే వీరిని పట్టించుకునే వారుండరన్నారు. ఉద్యోగులతో ఎలామాట్లాడాల్లో తెలియన సంస్కారంతో వారు వ్యవహరిస్తున్నారు.ఈనెల 27లోపునే ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలన్నారు.



బుధవారం కాన్పూర్‌లో భారత్ జోడోయాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ

# రాష్ట్రానికి తీరనిద్రోహం చేసిన రెండు ప్రాంతీయపార్టీలు: పల్లంరాజు

**విజయవాడ(గన్నవరం), ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని రెండు ప్రాంతీయపార్టీలు రాష్ట్రానికి ప్రత్యేకహోదా తేవటంలోనే కాకుండా అన్ని రకాలుగాను రాష్ట్రానికి తీరని ద్రోహం చేసాయని కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టో కమిటీ చైర్మన్ పల్లంరాజు ధ్వజమెత్తారు. విజయవాడలోని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్రకార్యాలయంలో బుధవారం 2024 అసెంబ్లీ ఎన్నికల మెనిఫెస్టో కమిటీ రెండవ సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో పల్లంరాజు మాట్లాడుతూ విభజన కారణంగా నష్టపోయిన రాష్ట్రానికి రావాల్సిన నిధులు, విభజన హామీలను సాధించటంలో రెండుపార్టీలు విఫలం అయ్యాయని విమర్శించారు. రాష్ట్రానికి ప్రత్యేకహోదా తేలకపోయాయని, మెదలు వంచుతానన్న ముఖ్యమంత్రి తానే మెదలు వంచాడని విమర్శల వర్షం కురిపించారు. రాష్ట్రరాజధాని ఏదో తెలియని దుస్థితి నెలకొని ఉందగా, రాష్ట్రంలోని రెండు పోర్టులను ప్రయివేటు పరం చేసారని ఆవేదన వ్యక్తం చేసారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆపేసారని మండిపడ్డారు. ఆంధ్రుల ప్రాణత్యాగాలతో సాధించుకున్న విశాఖస్టీల్ ప్లాంటును అమ్మేసేందుకు కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఆర్థికసంక్షోభంలోకి నెట్టారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలోనూ కాంగ్రెస్‌పార్టీ అధికారం లోకి వస్తుందని జోస్యం చెప్పారు. కాంగ్రెస్‌పార్టీ మెనిఫెస్టో కమిటీ సభ్యులు, విద్యార్థులు, మహిళలు, రైతులు, పారిశ్రామికవేత్తలు, తదితరులు తమ సలహాలు సూచనలు ఇచ్చారని, సిపిఐ, సిపియంలు తమతో ఎన్నికల పొత్తులో ఉన్నాయని వారి సలహాలు సూచనలతో మానిఫెస్టోలో చేర్చాల్సిన అంశాలపై చర్చించి దీనిని ఆమోదం కోసం అధిష్టానానికి పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.తులసిరెడ్డి, జంగా గౌతం, ఉషానాయుడు, రమాదేవి, సాకే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులపై బాష్పవాయు ప్రయోగం

>> ట్రాక్టర్ల సాయంతో రైతులు బారికేడ్లను తొలగించే ప్రయత్నం చేస్తుండగా టియర్‌గ్యాస్ ప్రయోగించారు. తాము శాంతియుతంగా నిరసన చేపడుతుంటే పోలీసులు రెచ్చగొడుతున్నారని రైతు సంఘాల నేతలు ఆరోపించారు. ఆదివారం జరిగిన చర్చల్లో ఐదేళ్ల కాంట్రాక్టుతో పప్పు ధాన్యాలు, పత్తి సహా పలు పంటలను కొనుగోలు చేస్తామని, ఈ బాధ్యతను సహకార సంఘాలకు అప్పగిస్తామని కేంద్ర ప్రతిపాదనను రైతు సంఘాల నేతలు తిరస్కరించారు. సోమవారం రాత్రి వరకు కేంద్ర ప్రతిపాదనపై చర్చించిన నేతలు కేంద్ర ప్రతిపాదనలు అసంబద్ధంగా ఉన్నాయని, దీనికి అంగీకరించబోమని తెలిపారు. అన్ని పంటలకూ కనీస మద్దతు ధరకు కొనాలని, కనీస మద్దతు ధరకు చట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఢిల్లీ సరిహద్దులనుంచి తిరిగి వెళ్లదిలదని భీష్మించారు. సరిహద్దుల్లోనే ఉంటూ ఢిల్లీలోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్లమెంట్ ఎదుట నిరసనలకు ఉద్యుక్తులయ్యారు. ఈ క్రమంలో బుధవారం కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండాతో ఐదో దఫా చర్చలకు రావాలంటూ రైతు సంఘాల నేతలకు పిలుపునిచ్చారు.

# పీచు మిఠాయిని నిషేధించే దిశగా ఏపి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పీచుమిఠాయిని నిషేధించేందుకు సర్కారు నిర్ణయించినట్లు సమాచారం. ఇప్పటికే తమిళనాడు, పుదుచ్ఛేరిలో దీనిని నిషేధించడం తెలిసిందే. పీచుమిఠాయిలో క్యాన్సర్ కారక పదార్థాలు వున్నాయని ఆరోగ్య శాస్త్రవేత్తలతో పాటు వైద్య నిపుణులు హెచ్చరించిన దరిమిలా నమూనాలను సేకరించేందుకు ఎపి ఆరోగ్య శాఖ నిర్ణయించింది. పీచుమిఠాయిలో సింథటిక్‌తో పాటు అనుమతిలేని రంగులను ఉపయోగిస్తున్నారని నిపుణులు చాలాకాలంగా చెబుతున్నారు. ఇదే సమయంలో కృత్రిమ రంగుతో కూడిన పీచుమిఠాయిని తినడం కూడా సరికాదని వారంటున్నారు. దీంతో పాటు అపరిశుభ్ర వాతావరణంలో వీటిని తయారు చేస్తారని నిపుణులు అంటున్నారు. రాబోయే రోజుల్లో పండగలు వుండడంతో వీటి అమ్మకాలపై మొదట నియంత్రణ విధించేందుకు ఎపి సర్కారు నిర్ణయించింది. దీని తరువాత పూర్తిస్థాయిలో నిషేధం విధించనుందని సమాచారం.

# కాంగ్రెస్ గెలుపు తథ్యం

>> కాంగ్రెస్ తమ హక్కులపై కీలకంగా పోరాటం చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా గిడుగు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ప్రజలు కేంద్రంలో,రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ మానిఫెస్టోలో మహిళలకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకర పద్మశ్రీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వేమిరెడ్డి గుడ్‌బై

>> కీలకంగా వ్యవహరించారు. స్వతహాగా సౌమ్యుడిగా పేరున్న వేమిరెడ్డి ఎన్నికల వేళ తన మార్కు రాజకీయానికి పదునుపెట్టి నమ్ముకున్న పార్టీని గట్టెక్కించడంలో చక్కగా పనిచేస్తారు. వైఎస్సార్ మరణానంతరం జగన్‌మోహన్‌రెడ్డికి అండగా వైఎస్సార్సీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేశారు. వేమిరెడ్డి తాజా నిర్ణయంతో వైఎస్సార్సీ కేడర్ ఆందోళనలో పడగా.. జిల్లా టిడిపి శ్రేణుల్లో నూతన ఉత్తేజం నింపింది. ఈ క్రమంలో పెద్ద ఎత్తున ఆయన అభిమానులు, టిడిపి కార్యకర్తలు నివాసానికి చేరుకుని వేమిరెడ్డికి మద్దతుగా నిలిచారు.

# 83% పోలింగ్ లక్ష్యం

>> చింది. ఈ సందర్భంగా మీనా మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా 79.77 శాతం పోలింగ్ నమోదైం దన్నారు.జాతీయ స్థాయిలో 69 శాతం పోలింగ్ నమోదైందన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో 83శాతం పైగా పోలింగ్ నమోదు అయ్యే విధంగా స్వీప్ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పౌరునికి,ఓటరుకు ఎన్నికల ప్రక్రియపై సమగ్ర అవగాహన కలిగించి,రానున్న ఎన్నికల్లో వారిని పెద్ద ఎత్తున భాగస్వాములను చేసేందుకు రాష్ట్రం లోని అన్ని జిల్లాల్లో స్వీప్ కార్యక్రమాలను ప్రణాళి కాబద్ధంగా అమలు చేయడం జరుగుతుందన్నారు.

# మా ప్రభుత్వంలో అభివృద్ధి పక్కా

>>వయ్య లాంటి వారు రావాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు. మంచి ప్రవర్తన వల్లే బాలయోగిని నేటికి అందరూ గౌరవిస్తారని అన్నారు. కుటుంబాలు విచ్ఛిన్నం చేసే వ్యక్తి జగన్ అని, ఈ విష సంస్కృతి ఆయన ఇంట్లో నుంచే వచ్చిందని అన్నారు.సొంత చెల్లెలికే ఆస్తి ఇవ్వని వ్యక్తి మనకు ఏమీ చేస్తారని ప్రశ్నించారు. తాను ఎవర్నైరా నమ్మితే చిత్తశుద్ధితో నమ్మకంగా ఉంటానని అన్నారు. అందరితో కలిసి ఉమ్మడి లక్ష్యం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. డబ్బులతో ఓట్లు కొనని రాజకీయం గురించి తాను ఏపుడు చెప్పలేదని, అలాంటివ్యవస్థ జరుగుతుంటే చూస్తూ ఉండిపోతున్నానని అన్నారు. ఓట్లు కొనని రాజకీయాలు రావాలని కోరుకుంటున్నానని అన్నారు. జనసేనకు ధైర్యం ఉంది, పోరాటం చేస్తాం, అంకిత భావంతో పనిచేస్తాం, ఎన్నికల్లో మాత్రం ఓట్లు వేయించుకోవడం మనకు తెలియలేదని అన్నారు. అందుకే ఈ సారి ఓట్లు చీలకూడదని పిలుపును ఇచ్చానని అన్నారు. రెండు చోట్ల ఓడిపోయినా నేను పార్టీని నడుపుతున్నానని అన్నారు. ఒకడు ధైర్యంతో వెన్ను నిలబడితే వెయ్యి మంది మరింత ధైర్యంతో వెన్నులను నిలబడతారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని అన్నారు. తాను ఎవరికైనా మాట ఇస్తే దానికి కట్టుబడే ఉంటానని అన్నారు. గత ఎన్నికల్లో ఓడిపోయాక మరింత బలపడ్డానని చెప్పారు. జగన్ సిద్ధం, సిద్ధం అని పదేపదే చెబుతున్నారని,మీరు సిద్ధంఅంటే మేము యుద్ధమే అంటామని పవన్ కల్యాణ్ అని అన్నారు. మోడీ అంటే తనకు ఎంతో ఇష్టమని అన్నారు. మహిళలు రాజకీయాల్లో చురుగ్గా ఉండాలని, 2029 నాటికి 33 శాతం రిజర్వేషన్లు అమలులోకి వస్తుంది కనుక మహిళలు కీలకపాత్ర పోషించే అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని గుర్తు చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు (చినబాబు), పార్టీ ముఖ్య నాయకుడు కనకరాజు సూరి తదితరులు ఉన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 22-02-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
త్రయోదశి మ.1.22,పుష్యమి సా.4.42
వ.తె.6.57-ఉ.8.44, దు.ఉ.10.33-11.20
2) మ.3.13-4.00, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.45-8.20
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** మీ నేర్పుతో ప్రతిభాపాటవాలతో అందరినీ ఆకట్టుకుంటారు. దైవదర్శనం.

**వృషభం :** ముఖ్యమైన వ్యక్తి తన సహకారాన్ని మీకు అందిస్తారు. మనశ్శాంతిని కలిగి ఉంటారు.

**మిథునం :** వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. పొదుపు పథకాలను పాటిస్తారు.

**కర్కాటకం :** వృత్తి యందు మీకు అవసరమైన వసతులను ఏర్పరచుకుంటారు. ధనలాభం.

**సింహం :** ఆహార విషయంలో తగు జాగ్రత్తలు పాటించవలసి ఉంటుంది. ప్రయాణాలు లాభించవు.

**కన్య :** సహోదర వర్గంతో ఏర్పడిన విభేదాలను సామరస్యంగా పరిష్కరించుకుంటారు.

**తుల :** ముఖ్యమైన కార్యక్రమాలలోఆటంకాలు తొలగిపోతాయి. ధనలాభం.

**వృశ్చికం :** సంతాన విషయమై దీర్ఘాలోచనలు సాగిస్తారు. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**ధనుస్సు :** కొత్తవారిని నమ్మి కీలకమైన బాధ్యతను వారికి అప్పగిస్తారు. వాహన యోగం.

**మకరం :** ముఖ్యమైన వస్తువులు సరియైన సమయంలో కనబడక కలవరపడతారు.

**కుంభం :** కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి. చర్చలు ఫలవంతంగా సాగుతాయి.

**మీనం :** వ్యాపార విస్తరణపైన ప్రధానంగా దృష్టిని సారిస్తారు. కాంట్రాక్టులు, లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:21/02/24

| DAY - SINGAM SERIES Dr No:227 | DAY - KUIL SERIES Dr No:227 |
|---|---|
| 1st Prize Rs.100000/- 738599 | 1st Prize Rs.100000/- 168120 |
| 2nd Prize Rs.7000/- 80317 | 2nd Prize Rs.7000/- 00268 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00658 00720 17204 21876 74822 | 07840 14444 32823 37886 50651 |
| 77912 80132 85941 96551 99060 | 53086 58263 61948 83963 88659 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3185 3590 3917 3989 5505 6002 6893 | 0854 3208 4219 4231 6998 7424 7518 |
| 7506 9534 9938 | 7556 7901 8444 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0298 0467 0849 2085 2829 4210 5016 | 0067 1209 1395 5618 5970 6635 7638 |
| 5921 6303 8336 | 8134 8517 8584 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0015 1235 3092 4580 5774 7390 9177 | 0145 1939 3141 4532 6012 7614 9145 |
| 0020 1399 3177 4644 6138 7518 9207 | 0154 1961 3147 4570 6085 7684 9156 |
| 0021 1452 3440 4662 6223 7527 9278 | 0224 2134 3302 4737 6117 7730 9180 |
| 0112 1607 3459 4760 6342 7689 9284 | 0449 2161 3356 4963 6254 8089 9271 |
| 0403 1663 3475 4785 6514 7849 9340 | 0567 2201 3486 4978 6470 8195 9400 |
| 0459 1673 3714 4918 6673 7866 9812 | 0927 2280 3515 5101 6788 8278 9450 |
| 0623 1938 3878 4934 6715 7875 9848 | 0946 2388 3617 5421 6889 8455 9697 |
| 0759 1988 4068 5207 6736 7995 9898 | 0961 2427 3627 5571 6911 8550 9760 |
| 0771 2007 4318 5232 6861 8079 9939 | 1409 2443 3671 5596 7029 8578 9868 |
| 0847 2095 4400 5364 6964 8158 9980 | 1593 2535 4052 5667 7230 8595 9915 |
| 0909 2412 4403 5374 7067 8189 | 1723 2547 4060 5692 7362 8630 |
| 0913 2461 4427 5467 7105 8194 | 1750 2555 4152 5720 7386 8800 |
| 1046 2495 4443 5473 7203 8278 | 1751 2989 4287 5752 7478 8835 |
| 1204 2855 4490 5491 7309 8603 | 1786 3042 4372 5768 7494 8900 |
| 1234 2881 4565 5701 7342 9078 | 1837 3078 4515 5846 7545 9032 |

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:21/02/24

| DAY - ROSA SERIES Dr No:227 | DAY - DEAR SERIES Dr No:227 |
|---|---|
| 1st Prize Rs.100000/- 466203 | 1st Prize Rs.100000/- 883743 |
| 2nd Prize Rs.7000/- 80220 | 2nd Prize Rs.7000/- 52612 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18895 23565 23656 39577 40175 | 02912 21810 34740 40257 43685 |
| 46004 46627 49677 50741 79872 | 44064 48162 77839 78045 90224 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0266 2490 2507 2886 3073 4400 5913 | 0217 0349 0381 0798 1758 3301 4670 |
| 5919 8358 8734 | 7422 9373 9606 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0473 3190 4844 6016 7165 7390 7542 | 1667 2090 2925 3208 4101 5332 6389 |
| 7878 9172 9903 | 6447 7329 8106 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0065 2428 3102 4192 5690 7429 9189 | 0260 1844 3587 4839 6633 7899 9466 |
| 0393 2430 3165 4395 5711 7468 9232 | 0279 1973 3877 5051 6797 8048 9487 |
| 0428 2606 3248 4430 5734 7619 9278 | 0282 1975 3967 5071 6862 8267 9574 |
| 0744 2644 3276 4483 5793 7669 9334 | 0316 2103 4009 5133 6868 8280 9605 |
| 0746 2680 3277 4612 5850 7670 9465 | 0463 2109 4222 5278 6906 8306 9745 |
| 0752 2692 3320 4684 6041 7745 9549 | 0501 2443 4254 5477 7253 8325 9751 |
| 0838 2729 3423 4726 6115 7860 9816 | 0539 2453 4278 5587 7270 8500 9784 |
| 0971 2793 3426 4752 6189 8017 9940 | 0661 2511 4280 5798 7368 8630 9839 |
| 0979 2802 3499 4790 6440 8145 9966 | 0754 2687 4287 5887 7423 8875 9914 |
| 1051 2859 3630 4839 6504 8365 9999 | 0765 2997 4472 5990 7499 8893 9969 |
| 1111 2879 3696 4993 6653 8559 | 0900 3150 4500 6225 7534 8939 |
| 1303 2914 3732 5373 6961 8585 | 1017 3345 4565 6263 7616 8950 |
| 2051 3011 3756 5428 7007 8800 | 1262 3431 4694 6271 7624 9008 |
| 2213 3016 3809 5467 7317 8962 | 1271 3506 4812 6487 7770 9313 |
| 2387 3061 4051 5486 7359 9038 | 1381 3579 4831 6570 7864 9457 |

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:21/02/24

| DAY - THANGAM SERIES Dr No:227 | DAY - VAIRAM SERIES Dr No:86 |
|---|---|
| 1st Prize Rs.100000/- 972356 | 1st Prize Rs.50000/- 638376 |
| 2nd Prize Rs.7000/- 76524 | 2nd Prize Rs.7000/- 51704 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02816 03006 10448 37892 58192 | 10892 11550 34752 55971 59459 |
| 58894 65090 80310 87576 91895 | 79789 83103 89313 94015 94517 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0989 1393 1415 2217 2649 3280 4690 | 0050 0146 4098 5964 7162 7724 8513 |
| 6713 9593 9675 | 8866 9382 9791 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0190 0663 1302 1324 4273 5062 7644 | 0162 1648 1660 3716 4662 7822 7835 |
| 8181 8608 9633 | 7947 9058 9525 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0013 1428 2790 5059 6379 8062 9334 | 0011 1692 2954 4699 6009 7797 9386 |
| 0179 1454 3148 5137 6512 8132 9427 | 0039 1750 2969 4738 6067 7935 9494 |
| 0218 1553 3209 5204 6567 8184 9445 | 0155 1811 3029 4883 6165 8007 9581 |
| 0240 1641 3362 5485 6666 8190 9493 | 0161 1817 3348 5008 6457 8020 9662 |
| 0294 1683 3437 5518 6998 8356 9601 | 0248 1950 3388 5080 6563 8129 9692 |
| 0309 1761 3448 5550 7260 8470 9608 | 0349 2009 3466 5329 6576 8152 9711 |
| 0372 1818 3509 5559 7289 8510 9663 | 0446 2222 3533 5373 6584 8221 9925 |
| 0404 1863 3608 5562 7433 8602 9795 | 0551 2316 3563 5398 6717 8229 9957 |
| 0613 2274 4081 5570 7510 8848 9802 | 0607 2323 3855 5460 6817 8243 9985 |
| 0617 2292 4191 5680 7528 9025 9943 | 0618 2497 3892 5562 6883 8423 9986 |
| 0718 2340 4282 5706 7534 9072 | 0637 2516 3940 5600 6932 8460 |
| 0951 2421 4448 5854 7544 9113 | 0745 2674 4107 5630 7227 8782 |
| 1025 2488 4574 5931 7597 9192 | 1115 2745 4161 5669 7249 8849 |
| 1132 2524 4663 6074 7690 9211 | 1377 2915 4337 5931 7428 8973 |
| 1292 2675 4809 6257 8004 9222 | 1621 2934 4368 5959 7678 9332 |

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:21/02/24

| DAY - NALLANERAM SERIES Dr No:227 | DAY - MANI SERIES Dr No:86 |
|---|---|
| 1st Prize Rs.50000/- 225285 | 1st Prize Rs.50000/- 351200 |
| 2nd Prize Rs.7000/- 40266 | 2nd Prize Rs.7000/- 35060 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01138 01738 03760 13686 13975 | 09977 12244 20202 47353 58514 |
| 17807 20341 31919 85365 89789 | 67648 68046 70331 97136 98286 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1139 1174 2427 2597 4197 5162 5252 | 2189 2665 3515 3791 5000 6705 7277 |
| 7750 7947 8931 | 7559 7772 8416 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0824 2332 3277 4565 4638 5632 7747 | 0851 2198 2666 3808 5104 5229 5511 |
| 8403 8768 9517 | 6089 6527 7564 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0136 2389 3427 5309 6624 7885 9195 | 0080 1576 2998 3835 5251 6404 8614 |
| 0441 2480 3470 5522 6684 7888 9248 | 0208 1582 3015 3966 5574 6455 8649 |
| 0468 2484 3610 5662 6722 8042 9315 | 0231 1767 3026 3995 5577 6562 8992 |
| 0778 2505 3732 5681 6725 8139 9398 | 0562 1784 3077 4118 5643 6662 9108 |
| 0919 2616 3742 5713 6799 8183 9419 | 0569 1884 3087 4402 5666 6752 9355 |
| 1058 2646 3896 5835 6841 8226 9562 | 0814 1906 3166 4589 5778 6912 9489 |
| 1166 2729 4047 6024 7060 8254 9591 | 0832 1946 3185 4598 5819 7031 9563 |
| 1200 2831 4205 6073 7156 8579 9595 | 0923 2001 3209 4723 5876 7065 9600 |
| 1328 2909 4252 6202 7219 8580 9920 | 0945 2083 3210 4729 6103 7269 9612 |
| 1339 2940 4430 6255 7558 8604 9983 | 1127 2457 3222 4903 6141 7489 9692 |
| 1512 2948 4803 6272 7616 8614 | 1171 2487 3226 4914 6194 7503 |
| 1757 3032 4830 6283 7735 8648 | 1242 2495 3574 4934 6209 7645 |
| 1903 3091 5026 6300 7760 8891 | 1245 2526 3693 4994 6294 7788 |
| 2163 3164 5041 6390 7794 8969 | 1499 2588 3712 5049 6352 8072 |
| 2347 3196 5168 6460 7800 9174 | 1508 2884 3714 5162 6362 8451 |

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:21/02/24

| DAY - KUMARAN SERIES Dr No:227 | DAY - VISHNU SERIES Dr No:227 |
|---|---|
| 1st Prize Rs.50000/- 558245 | 1st Prize Rs.50000/- 356116 |
| 2nd Prize Rs.7000/- 42706 | 2nd Prize Rs.7000/- 42380 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10020 13119 17440 24172 34104 | 30132 43585 44072 51801 61251 |
| 55483 57233 70635 71207 94810 | 65279 71411 71646 74009 95109 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0659 2072 2195 2368 2559 6410 6750 | 0766 1919 2280 2837 2887 5253 7066 |
| 6986 7025 8800 | 7158 7619 9776 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0754 1091 1893 2561 2647 3422 4829 | 0271 3296 4094 4131 5515 5534 5551 |
| 7197 7536 8432 | 9240 9477 9871 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0071 1443 2761 4436 6147 7228 8919 | 0001 1480 3393 4199 5650 7436 8881 |
| 0196 1521 3039 4860 6413 7246 8983 | 0224 1675 3474 4233 5958 7510 8956 |
| 0274 1546 3164 4957 6454 7343 9266 | 0284 1832 3523 4361 5980 7514 9162 |
| 0611 1577 3171 5174 6518 7368 9293 | 0310 1889 3524 4430 6197 7592 9343 |
| 0656 1683 3296 5214 6594 7520 9296 | 0452 2030 3528 4527 6244 7642 9453 |
| 0662 1818 3348 5438 6630 7531 9440 | 0627 2040 3625 4539 6475 7796 9582 |
| 0829 1884 3469 5490 6667 7569 9470 | 0650 2245 3646 4717 6533 7957 9624 |
| 0844 1923 3538 5525 6719 7656 9495 | 0712 2503 3661 4911 6588 8032 9661 |
| 0868 1973 3588 5798 6741 7719 9676 | 0776 2575 3688 4949 6725 8053 9850 |
| 0895 1991 3852 5844 6752 7775 9699 | 1139 2718 3871 4972 6877 8321 9994 |
| 1006 2280 3872 5896 6837 7979 | 1183 2721 3896 5019 6983 8369 |
| 1113 2421 3914 5947 6899 8172 | 1199 2848 3917 5213 7020 8471 |
| 1199 2465 3943 6085 6927 8207 | 1250 2866 4014 5242 7026 8653 |
| 1425 2588 3996 6093 6973 8542 | 1266 3156 4138 5307 7106 8768 |
| 1427 2624 4022 6101 7117 8654 | 1376 3218 4144 5542 7193 8837 |

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:21/02/24

| SWARNALAXMI SERIES Dr No:227 | DAY - LION SERIES Dr No:86 |
|---|---|
| 1st Prize Rs.50000/- 952921 | 1st Prize Rs.50000/- 262315 |
| 2nd Prize Rs.7000/- 85441 | 2nd Prize Rs.7000/- 95861 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 17442 28409 28641 39465 41969 | 16611 27424 38589 49115 49783 |
| 52129 63772 74728 85916 96166 | 51150 62628 62985 73144 84686 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0605 2089 2650 3389 3489 4321 4526 | 0072 0077 0724 1573 2028 2294 5644 |
| 6001 7348 9500 | 5906 6136 7516 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2783 3157 3349 4046 6039 7292 7625 | 0609 1127 1180 1784 2058 3166 4503 |
| 7834 8193 8972 | 5028 6382 8281 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0069 1412 3327 4955 6658 7733 8944 | 0149 1548 2698 4663 6458 7830 9130 |
| 0326 1531 3419 4986 6693 8047 9042 | 0237 1674 2725 4819 6462 7882 9146 |
| 0628 1560 3566 5065 6737 8059 9295 | 0474 1686 2789 5203 6582 8005 9196 |
| 0694 1708 3567 5253 6769 8095 9455 | 0517 1761 2848 5371 6596 8034 9402 |
| 0697 1718 3761 5297 6814 8135 9565 | 0518 1778 3272 5418 6740 8102 9455 |
| 0998 1868 3832 5358 6896 8166 9636 | 0566 1910 3587 5529 6752 8321 9484 |
| 1142 1945 3968 5694 7102 8191 9707 | 0595 1954 3806 5819 6797 8350 9651 |
| 1198 1968 3998 5792 7103 8218 9752 | 0729 2247 3925 5956 6901 8499 9693 |
| 1233 2290 4122 5864 7429 8439 9980 | 0769 2255 4010 6012 7087 8878 9746 |
| 1267 2297 4451 6069 7462 8668 9999 | 0882 2286 4159 6019 7121 8981 9959 |
| 1301 2309 4460 6119 7508 8684 | 0975 2320 4195 6034 7158 9064 |
| 1305 2620 4742 6201 7642 8718 | 1039 2385 4210 6305 7266 9069 |
| 1323 2859 4806 6326 7667 8722 | 1248 2424 4227 6317 7349 9073 |
| 1387 3238 4887 6466 7684 8777 | 1443 2574 4290 6334 7373 9104 |
| 1407 3260 4952 6592 7712 8878 | 1515 2602 4338 6373 7692 9110 |

# ఎస్‌జిటి పోస్టులకు బిఇడి అభ్యర్థుల అనుమతిపై స్టే

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** సెకండరీ గ్రేడ్ టీచర్స్(ఎస్‌జీటీ) పోస్టుల భర్తీకి బీఈడీ అభ్యర్ధుల అనుమతపై ఏపీ హైకోర్టు స్టే బుధవారం విదించింది.బీఈడీ అభ్యర్దులను ఎస్‌జీటీ పోస్టులకు అనుమతించడంపై సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్దమని ఈ కేసులో పిటీషనర్ బొల్లా సురేష్,మరి కొందరు పిటిషనర్లు దాఖలు చేసారు. పిటిషనర్ తరపున న్యాయవాది జడ శ్రవణ్‌కుమార్ వాదిస్తూ హైకోర్టు దృష్టికి ఎస్‌జిటి పోస్టులకు బిఈడీల నియామకం సరికాదని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును తీసుకుని వెళ్ళారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల డీఎడ్ అభ్యర్దులు తీవ్రంగా నష్టపోతున్నారని కోర్టుకు తెలిపారు. ఎన్‌సీఈటీ నిబంధనలకు ఇది పూర్తి వ్యతిరేకమన్నారు.ఈ వాస్తవాన్ని పక్కన పెట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్‌సీఈటీ నిబంధనల పట్టించుకోకుండా ఉపాధ్యాయ ఖాళీల భర్తీ ప్రక్రియ చేపట్టిందన్నారు.ఎస్జీటీ అభ్యర్దులు తక్కువగా ఉన్న కారణంగానే బీఈడీ అభ్యర్దులను అనుమతించాల్సి వస్తోందని ప్రభుత్వ తరపున అడ్వోకేట్ జనరల్ శ్రీరామ్ వాదనలు విన్పించారు.అర్హత సాధించిన బీయిడీ అభ్యర్దులు రెండేళ్ళ బ్రిడ్జి కోర్సు చేసిన తరువాతే ,బోధనకు అనుమతిస్తామన్నారు. సుప్రీం కోర్టు నిబంధనలకు వ్యతిరేకంగా నోటిఫికేషన్ ఎలా ఇస్తారు,బ్రిడ్జి కోర్సుకు చట్టబద్ద ఏముందని ఏజీని న్యాయస్దానం ప్రశ్నించింది.ఈ కేసులో నోటిఫికేషన్ నిలుపుదల ఉత్తర్వులు ఇచ్చేందుకు ఉన్న అవకాశాలను వినియోగించు కోమంటారా ? అని ధర్మాసనం ప్రశ్నించింది,ఈ అంశంపై ,ప్రభుత్వ వివరణ తీసుకునేందుకు ఒక్క రోజు సమయం కావాలని ఏజీ కోర్టును అభ్యర్ధించారు.దానిపై విచారణను ఇవాళ నిర్వహించిన విచారణ సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ ఉన్నత న్యాయస్దానానికి తెలిపారు.ఎస్‌జీటీ పోస్టుల భర్తీకి సుప్రీం కోర్టు నిబంధనలకు విరుద్దంగా వ్యవహరించడం సరికాదని హైకోర్టు వ్యాఖ్యానించింది.బీఈడీ అభ్యర్దులను అను మతించే రూల్‌పై బుధవారం స్టే విధించింది.



# రాష్ట్రంలోని 28 బిసి కులాలను ఒబిసి జాబితాలో చేర్చాలి

**జాతీయ బిసి కమిషన్ చైర్మన్ ఎంపి.ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లోని 28 బిసికులాలను ఓబిసి జాబితాలో చేర్చాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హన్సరాజ్ గంగారాంను కోరారు. ఈమేరకు బుధవారం ఢిల్లీలోని చైర్మన్ కార్యాలయంలో మర్యాద పూర్వంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సంరద్భంగా కృష్ణయ్య మాట్లాడతూ 28బిస కులాలను ఓబిసిలో చేర్చాలని 2023లోనే ప్రభుత్వం తరపున జాబితా పంపించినా నేట వరకు కార్యరూపం దాల్చకపోవడం బాదాకంమన్నారు. చైర్మన్ జాబితాను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు.కేంద్రబడ్జెట్‌లో బిసిల అభివృద్ధికి రెండులక్షల కోట్లు పెంచేలా చర్యలు తీసుకోవాలని, ఫీజు రియంబర్స్‌మెంట్ ,స్కాలర్‌షిప్ పథకం దేశమంతటా అమలు చేసేలా కేంద్రానికి సిఫార్స్ చేయాలని కోరారు. చైర్మన్‌ను కలిసినవారిలో ఆంధ్రప్రదేశ్ బిసి కమిషన్ మెంబర్ ఎన్.మారేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ తెచ్చిన రిజర్వేషన్లతోనే రాజకీయాల్లో మహిళలు ముందుకు

**- ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి**

**- రాష్ట్రంలో దిశ చట్టం కాగితాలకే పరిమితం.. మహిళలు స్వేచ్ఛగా బయట తిరిగే స్థితి లేదు !!**



మహిళా సదస్సులో ప్రసంగిస్తున్న ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి

**కుప్పం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** దివంగత సిఎం ఎన్టీఆర్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తీసుకొచ్చిన రిజర్వేషన్లతోనే నేడు మహిళలు రాజకీయాల్లో ముందుకు సాగుతున్నారని ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. బుధవారం నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా శాంతిపురంలో జరిగిన కుప్పం మహిళలతో ఆడబిడ్డలకు ఆర్థికస్వేచ్ఛ అంశంపై ముఖాముఖి కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో దిశ చట్టం కాగితాలకే పరిమితమైందన్నారు. మహిళలపై అత్యాచారాల్లో దేశంలోనే ఎపి నెంబర్‌వన్‌గా మారిందన్నారు. చంద్రబాబు పాలనలో మహిళలు ధైర్యంగా బయటకు తిరిగేవారని నేడు జగన్ పాలనలో అది లేదన్నారు. వైఎస్సార్సీ పాలనలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి చెప్పాల ంటే సంవత్సరాలు సరిపోవని వ్యాఖ్యలు చేశారు. గతంలో స్త్రీని ఓ అబలగా చూస్తూ వంటింటికే పరిమితం చేసేవారన్నారు. అలాంటి స్త్రీ _లకు గౌరవం, ధైర్యం, హక్కులు ఇచ్చి మహిళలను సమాజంలో తీసుకొచ్చిన వ్యక్తి దివంగత ఎన్టీఆర్ అన్నారు. 1986లోనే మహిళలకు ఆస్తి హక్కు కల్పించారన్నారు. తిరుపతిలో మహిళలకు పద్మావతి వర్సిటీ స్థాపించారన్నారు.చంద్రబాబు నాయుడు సిఎంగా ఉన్నపుడు ప్రతి కి.మీ.లకు ఓ ప్రైమరీ, మూడు కి.మీ.లకు అప్పర్ ప్రైమరీ, ఐదు కి.మీ.లకు ఓ హైసూ ్కల్, వీటితో పాటు డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలు తెచ్చారన్నారు. చం ద్రబాబు తెచ్చిన ఐటితో యువత మంచి ఉద్యోగాల్లో స్థి రపడగా వారి కుటుంబాలు బాగున్నాయన్నారు. 1997లో చంద్రబాబు బాలికా శిశుసంరక్షణ పథకం కల్పించి ఆడపిల్ల పుడితే ఐదువేలు బ్యాంకు ఖాతాల్లో వేశారన్నారు. 8-10తరగతుల బాలికలకు ఉచిత సైకిళ్లు ఇచ్చారన్నారు. దళిత మహిళ ప్రతిభాభారతినిని స్పీకర్‌గా చేశారన్నారు. గతంలో దీపం, డ్వాక్రారుణమాఫీ, పసుపుకుంకుమ, తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్, పెళ్లికానుక వంటి పథకాలు అమలు చేశారన్నారు. మరలా అధికారంలో వస్తే తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి ఏటా 15వేలు, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 18-59 ఏళ్ల మహిళలకు ప్రతినెలా రూ 1500లు అందించడం జరుగుతుందన్నారు. మహిళలను మాయ చేసేందుకు ఏదో ఒకటి చేస్తున్నామని చెప్పుకోవడానికే దిశ చట్టాన్ని జగన్ అమలు చేస్తున్నారన్నారు. అదే చంద్రబాబు సిఎంగా ఉంటే ఇలా జరిగేది కాదన్నారు. భవిష్యత్తులో మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని కోరారు. ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ మాట్లాడుతూ చంద్రబాబు అక్రమ అరెస్ట్ సమయంలో అశువులు బాసిన కార్యకర్తల కుటుంబాలను భువనమ్మ ఆదుకుని ఆర్థికసాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలను ఆర్థికంగా నిలబెట్టిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. కుప్పంలో పాడి పరిశ్రమ విరాజిల్లుతోందంటే అందుకు చంద్రబాబే కారణమన్నారు. పూలు, పళ్లు, డ్రిప్ ద్వారా పంటలు, ఇజ్రాయిల్ టెక్నాలజీతో వ్యవసాయాన్ని ప్రోత్సహించారన్నారు. మహిళలు చంద్రబాబును ఆశీర ్వదించాలని కోరారు. అనంతరం శాంతిపురం, రామకుప్పంలలో నారా భువనేశ్వరి అన్న క్యాంటీన్లను ప్రారంభించారు.

కార్యక్రమంలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, పార్టీ పరిశీలకుడు గాజుల ఖాదర్‌బాషా, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, రాష్ట్ర నేత డా॥ బిఆర్ సురేష్‌బాబు, తెలుగుమహిళ జిల్లా అధ్యక్షురాలు అరుణ, స్థానిక నేతలు పాల్గొన్నారు.



అంబాజీపేటలో వలంటీర్లకు అభినందన కార్యక్రమంలో తనకు జరిగిన అవమానాన్ని పార్టీ నాయకులకు చెప్తున్న మహిళా వలంటీర్

# అధిష్ఠానం అభినందనమంటే.. పార్టీ నాయకుడు అభ్యంతరమంటున్నాడు..

**మహిళా వలంటీర్‌పై వైఎస్సార్సీ నాయకుడు చిందులు**

**బోరున విలపించిన మహిళా వలంటీర్..**

**సేవా అవార్డు అందుకునేందుకు నిరాకరణ**

**అంబాజీపేట,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త** వైసీపీ మానస పుత్రికగా విరాజిల్లుతున్న వాలంటరీ వ్యవస్థపై ఆ పార్టీకి చెందిన నాయకులే చిందులు తొక్కుతున్నారు.పార్టీ అధిష్ఠానం అభినందనమంటే పార్టీ నాయకుడు అభ్యంతరమంటున్నాడు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అంబాజీపేటలో బుధవారం జరిగిన వాలంటరీకి అభినందనం కార్యక్రమంలో మాచవరం-3 గ్రామ సచివాలయ మహిళా వాలంటరీపై ఆ పార్టీ నాయకుడే చిందులు తొక్కడంతో ఆమె బోరున విలపించింది.సేవామిత్ర పత్రంను అందుకునేందుకు వేదిక వద్దకు వెళితే పార్టీ నాయకుడు కోపంగా దూషించాడని,మీరు పిలిస్తేనే వేదిక వద్దకు వచ్చామని,మీరిచ్చే సేవా పత్రం అక్కర్లేదని నిరాకరించి,తనపై కేకలు వేసిన వ్యక్తి క్షమాపణ చెప్పాలని వెళ్ళిపోతుండగా సచివాలయం-3 ఉద్యోగి సర్ధిచెప్పి సేవాపత్రంను ఆమెకు అందజేసారు.మహిళా వాలంటీరీయైన తన కుమార్తెపై సొంతపార్టీ నాయకుడే చిందులు వేయడంతో అదే పార్టీకి చెందిన మహిళా వాలంటరీ తండ్రి ర్యాలి శ్రీనివాస వడయార్ పార్టీ నాయకులపై కోపోద్రిక్తుడయ్యారు.వేళాపాలా లేకుండా నిరంతరం ప్రజాసేవ చేస్తున్న వాలంటరీ వ్యవస్థపై వైసీపీ అధిష్ఠానం ప్రశంసలు కురిపిస్తుండగా పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని,ఇదే విషయం ప్రతిపక్ష పార్టీలకు విమర్శల అయుధంగా మారుతుందన్నారు.మహిళా వాలంటరీకి అభినందనసభలో జరిగిన అవమానాన్ని పార్టీ నియోజకవర్గ పెద్దల ద్వారా పార్టీ అధిష్ఠానం దృష్ఠికి తీసుకువెళతానని శ్రీనివాస వడయార్ కేకలువేసారు.పార్టీ మండల నాయకులు సర్ధిచెప్పడంతో తండ్రి,కూతుళ్ళు శాంతించారు. అంతకుముందు వాలంటీరీలకు సేవావజ్ర, సేవారత్నఅవార్డులు అందజేసిన పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు,నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి విప్పర్తి వేణుగోపాలరావులు వాలంటరీలు అందిస్తున్న సేవలను కొనియాడుతూ అవార్డులను అందజేసి,వెళ్ళిపోయారు.అనంతరం ఈ ఘటన వెలుగు చూడడంతో ఎమ్మెల్యే చిట్టిబాబు,ఇన్‌చార్జి వేణుగోపాలరావులకు దృష్ఠికి వెళ్ళలేదని ఆ పార్టీ నాయకులు చెప్పారు.

# చంద్రబాబుకు రెస్ట్ ఇచ్చి కుప్పంలో నించోవాలనుంది

**- నారా భువనేశ్వరి సరదా వ్యాఖ్యలు**

- ఆపై హ్యాపీగా ఉన్నా .. రాజకీయాలకు దూరంగానే ఉంటానని ప్రకటన !!

**కుప్పం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి నిజం గెలవాలి పర్యటనలో భాగంగా బుధవారం శాంతిపురంలో జరిగిన మహిళాగోష్టి సదస్సులో ఆమె సరదాగా వ్యాఖ్యలు చేశారు. కుప్పంకు రాగానే తన మనసులోనుంచి ఓ కోరిక వచ్చిందని పేర్కొన్నారు. 35 ఏళ్లుగా చంద్రబాబుపై నమ్మకంతో గెలిపిస్తున్నారు. చంద్రబాబుకు రెస్ట్ ఇచ్చి తాను నించోవాలనుంది అని నవ్వుతూ వ్యాఖ్యలు చేశారు. అనంతరం చంద్రబాబు కావాలంటే చేతులు పైకెత్తండి.. నేను కావాలంటే చేతులు పైకి ఎత్తండి అంటూ పేర్కొనా ్నరు. దీనికి ఇద్దరూ కావాలని సదస్సుకు హాజరైన యువతులు, మహిళలు పేర్కొన్నారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ ఎప్పుడూ సీరియస్ చర్చలే కాదు సరదాగా అప్పుడప్పుడు ఉండాలని పేర్కొన్నారు. తాను చాలా హ్యాపీగా ఉన్నానని, రాజకీయాలకు తాను దూరంగా ఉంటానని, కుప్పానికి చంద్రబాబే ఉండాలని పేర్కొన్నారు. అంతకుముందు ఎల్లారుక్కు వణక్కం, నల్ల ఇరికింగలా అంటూ తమిళంలో మాట్లాడి ఆకట్టుకున్నారు. తాను చిన్నప్పటినుంచి కాలేజ్ చదివే వరకు చెన్నైలోనే ఉండేదాన్నన్నారు.

# ఎపి డీఎస్సీ-2024 పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ గడువు పెంపు

**విజయవాడ,ఫిబ్రవరి21,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి నిర్వహించే డీఎస్సీ(ఏపీ డీఎస్సీ-2024) పరీక్షకు దరఖాస్తుల స్వీకరణ గడువు పొడిగించారు..నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం బుధవారం అరన్ధరాత్రితో దరఖాస్తు ఫీజు చెల్లింపు సమయం ముగుస్తుంది,ఈ క్రమంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దరఖాస్తుల స్వీకరణ గడువును ఫిబ్రవరి25 రాత్రి12 గంటల వరకు పరీక్ష ఫీజు చెల్లింపుతో పాటు దరఖాస్తు చేసుకోనేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ బుధవారం ప్రకటించింది. ఇప్పటి వరకు టెట్‌కు 3,17,950, డీఎస్సీకి 3,19,176 మంది దరఖాస్తులు చేసుకున్నారని పాఠశాల విద్యాశాఖ తెలిపింది.హెల్ప్ డెస్క్ సమయాలను ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పొడిగించింది.ఇక దరఖాస్తులో అభ్యర్దుల విజ్ఞప్తి మేరకు ఎడిట్ ఆప్షన్‌కు ప్రభుత్వం అవకాశం కల్పించింది. అభ్యర్దుల విజ్ఞప్తుల మేరకు దరఖాస్తు చేసే సమయంలో తప్పుల్ని సవరించుకోనేందుకు అవకాశం కల్పించినట్లు పాఠశాల విద్యాశాఖ తెలిపింది.

# తిరుమల సమాచారం

## 24న తిరుపతి ఆవిర్భావ వేడుకలు

**- ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు**



**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచదేశాలకు ప్రముఖ యాత్రాస్థలంగా, పుణ్యక్షేత్రంగా కీర్తింపబడుతున్న ఆధ్యాత్మిక నగరం తిరుపతి ఆవిర్భావ వేడుకలను ఈనెల 24వతేదీ శనివారం ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అధికారులను కోరారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పాదపీఠ నగరంగా వెలసిన మన తిరుపతిజన్మదినాన్ని అందరం కలసి వైభవంగా జరుపుకోవాలన్నారు. సౌమ్యనామ సంవత్సరం పాల్గుణపౌర్ణమి ఉత్తరానక్షత్రం సోమవారం 24-02-1130న తిరుపతి నగరం ఆవిర్భవించిందని తెలిపారు. భగవద్‌రామానుజాచార్యులు తిరుపతిలో ఆరోజున గోవిందరాజ స్వామిని ప్రతిష్ఠించి ,కైంకర్య నిర్వహణ కార్యక్రమాలు రూపొందించారు. నాలుగుమాఢ వీధుల నిర్మాణం ప్రారంభించారని చరిత్ర తెలుస్తోందన్నారు. తొలుత గోవిందరాజ పట్టణంగా, తరువాత రామానుజపురంగా పిలిచవారని, 13వ శతాబ్ధం ప్రారంభం నుండి తిరుపతిగా పిలుస్తున్నారని తెలిపారు. తిరుపతి ఆవిర్భావ వేడుకల్లో 24న ఉదయం 8గంటలకు గోవిందరాజస్వామి ఆలయం వద్దనుండి ఊరేగింపు ప్రారంభమవుతుంది. టిటిడి హిందూ ధర్మప్రచారపరిషత్తు, దాససాహిత్య ప్రాజెక్టు, ఎస్వీసంగీత నృత్యకళాశాల సహకారంతో విభిన్న కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు,దేవతామూర్తులతోబాటు రామానుజచార్యులు వేషధారణ ఏర్పాటుచేయాలని కోరారు. మొదట గోమాత, గజరాజులు,వివిధ కళారూపాలు మంగళధ్వని, వేదఘోష ఉంటాయన్నారు. గోవిందరాజస్వామి ఆలయం వద్దనుండి కర్నాలవీధి, బేరివీధి,గాంధీరోడ్డు, ఆంజనేయస్వామి ఆలయం వరకు ఊరేగింపు సాగుతుంది. టిటిడి ఛైర్మన్ భూమన నిర్వహించిన సమీక్షలో టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎఫ్ఎసిఎఒ బాలాజీ, సిఎఒ శేషశైలేంద్ర, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, ఎస్వీవేదవర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణిసదాశివమూర్తి, ధార్మిక ప్రాజెక్టుల ప్రోగ్రామ్ అధికారి రాజగోపాల్, హెచ్‌డిపిపి కార్యదర్శి సోమ యాజులు, డిప్యూటీ ఇఒ శివప్రసాద్‌పాల్గొన్నారు.

## అద్దెకు టిటిడి కల్యాణమండపాలు!

**- ఐదేళ్లపాటు 18 మండపాలు కేటాయింపు**

**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానమ్ యాజమాన్యం గతంలో పలువురు ఒత్తిళ్ళు, అవసరాల మేరకు అనేక చోట్ల నిర్మించిన 300కుపైగా కల్యాణమండపాలను పూర్తిస్థాయిలో నడపలేని పరిస్థితిలో ఉంది. ఈ నేపథ్యంలో కొన్ని కల్యాణమండపాలను బారీస్థాయిలో ఆధునీకరించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురాగా, మరికొన్నిచోట్ల కల్యాణమండపాలను ఏకంగా అద్దెకు ఇచ్చేందుకు నిర్ణయించింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాలతోబాటు కర్నాటకరాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో ఉన్నటువంటి దాదాపు 18కల్యాణమండపాలను ఐదేళ్ళకు అద్దెకు ఇచ్చేందుకు కార్యాచరణ రూపొందించింది. ఇందుకోసం ఆసక్తి ఉన్న నిర్వాహకులు, అవసరమైన వాళ్ళు ముందుకు రావాలని పిలుపునిచ్చింది. ఒక్కో కల్యాణమండపాన్ని ఐదేళ్ళపాటు లైసెన్స్ ప్రాతిపదికన నిర్వహించేందుకు టిటిడి ప్రతిపాదనలు సిద్ధంచేసి ఆహ్వానిస్తోంది. ఆసక్తి ఉన్న హిందూ ఆలయాలు, మఠాలు, ట్రస్టులు, సంస్థలు, వ్యక్తులు దరఖాస్తుచేసుకోవచ్చని టిటిడి తెలిపింది. మరిన్ని వివరాలకు 'డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుమల.ఓఆర్‌జి, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.తిరుపతిబాలాజీ.ఎపి.జిఒవి.ఇన్,లేక డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టెండర్.ఎపిఇప్రొక్యూర్‌మెంట్.జిఒవి.ఇన్ వెబ్‌సైట్లను సంప్రదించాలని టిటిడి తెలిపింది. ఇదిలా ఉండగా ఇప్పటికే చాలావరకు కొన్నిప్రాంతాల్లో కల్యాణమండపాలను టిటిడి అద్దెకు కేటాయించింది

## శ్రీవారి ఆశీస్సులతో ప్రజలు సంతోషంగా ఉండాలి

**- మంత్రి నాగేశ్వరరావు, డ్రమ్స్‌శివమణి**





**తిరుమల,ఫిబ్రవరి 21ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి కారుమూరి నాగేశ్వరరావు, సినీడ్రమ్స్ శివమణి తెలిపారు. బుధవారం విఐపి బ్రేక్ దర్శన సమయంలో శ్రీవేంకటేశ్వరస్వామినివేర్వేరుగా దర్శించుకున్నారు. ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# మహాశివరాత్రి ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ

**- నాయకుల్లేకుండా అధికారులతో కార్యక్రమాలు**

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయంలో మార్చి 3 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి.ఈ నేపథ్యంలో అధికారులు పరుగులు తీస్తూ కార్యక్రమాలు రూపొందించుకొని ఆచరిస్తున్నారు.ఈ నేపథ్యంలో బుధవారం ఆలయంలో ఆహ్వాన పత్రికలను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, కార్యనిర్వహణాధికారి వి.యస్ నాగేశ్వరరావు, కొందరు ధర్మకర్తల మండలి సభ్యులు హాజరుకాగా ఆవిష్కరించారు. సాధారణంగా ఈ కార్యక్రమాలను హంగామాగా గురు దక్షిణామూర్తి ఆలయం ఎదురుగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ ఇఓ సభ్యులు సిబ్బంది, అర్చకులు ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డికి ఇంటి వద్ద మొదటి పత్రికను అం దించారు. మొదట ఆహ్వాన పత్రికలను శాసన సభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి సారథ్యంలో ఆవిష్కరింపబడుతుందని ప్రకటించినప్పటికి అనివార్యకారణాలతో ఆయన హాజరు కాక పోవటంతో ధర్మకర్తల మండలి, అధి కారులు కలసి ఆవిష్కరించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శివరాత్రి ఆహ్వాన పత్రికలను ఎంఎల్ఏకు అందజేస్తున్న ఇఓ ధర్మకర్తల మండలి సభ్యులు

ఆదివారం ఉదయం శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని గురుదక్షిణా మూర్తి ఆలయం వద్ద ఆహ్వాన పత్రికల ఆవిష్కరణ మహోత్సవాన్ని ఏర్పాటు చేసారు.ఆలయ ఇఓ వి,యస్ నాగేశ్వరరావు, చైర్మెన్ శ్రీనివాసులు సారథ్యంలో ఆలయ పారోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠిస్తుండగా ఆలయ ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్ హాజరు కాగా ఆవిష్కరింపజేసారు. మొదటి పత్రికను ఇఓ చైర్మెన్‌కు తరువాత సభ్యులకు అందజేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే కార్యక్రమాలను స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి దిశ దేశా నిర్దేశంతో సాగుతున్నాయి. బుధవారం కార్యక్రమాల తరువాత మొదటి పత్రికను ఎంఎల్ఏ ఇంటి వద్ద అందజేసారు.ఈ కార్యక్రమాల్లో చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఇఓ నాగేశ్వరరావు,డెప్యూటీ ఇఓ ఏకాంబరరావు, ఎసి మల్లికార్జున ప్రసాద్,ఎఇఓలు ధనపాల్, సతీష్‌మాలిక్ ఆలయ పారోహితులు అర్ధగిరిస్వామి,బోర్డు సభ్యులు మున్నారాయల్, బుల్లెట్ శ్యామ్ రాయల్, కొండూరు సునీత, రమాప్రభ, వేదపండితులు అర్ధగిరి స్వామి, శ్రీనివాసమూర్తిశర్మ,పట్టణ ప్రముఖులు కొండూరు నంద,భాస్కర్‌ముదిరాజ్, కృష్ణ తదితరులు ఉన్నారు.



# ఒయస్‌డి ఎదుట ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు

**రివార్డు నగదుతో పాటు ప్రశాంత జీవితం గడపటానికి సహకారం**

**చింతూరు డిశంబర్ 21 ప్రభాతవార్త** చింతూరు ఒయస్‌డి ఎదుట ఇద్దరు మావోయిస్టులు లొంగిపోయినట్టు ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డి తెలిపారు.బుధవారం చింతూరు ఎయస్‌పి కార్యాయలంలో ఆయన విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఛత్తీస్‌ఘడ్‌లోని గొల్లపల్లి యల్‌ఒయస్,కిష్టారం ఏరియా కమిటిలో సభ్యులుగా పనిచేస్తున్న పద్దం అడమయ్య,మిటలరి ప్లాటూన్ మెంబర్‌గా పనిచేస్తున్న కణితి లచ్చయ్య ఇద్దరు లొంగిపోయారని,వారి తలపై ఉన్న రివార్డు రూ॥లక్ష రూపాయాలతో పాటు వారు జనజీవన స్రవంతిలో ప్రశాంతంగా జీవించటానికి సహకారం అందజేస్తామని ఆయన ప్రకటించారు.మావోయిస్టులతో పనిచేస్తు వీరిద్దరు ఛత్తీస్‌ఘడ్‌లోని పొటకపల్లిలో 2016లో ముగ్గురు సిఆర్‌పియఫ్ జవాన్లను హతమార్చిన ఘటనలో పాల్గొన్నారని,2017లో గొల్లపల్లి యల్‌ఒయస్,కిష్టారం ఏరియా కమిటితో కల్సి కొత్తచెరువు వద్ద అంబూష్ ఎటాక్ చేశారని,ఈ ఘటనలో 12 మంది సిఆర్‌పియఫ్ జవాన్లు మృతిచెందారని,అదే 2017లో జేగురుగొండ పోలీసు స్టేషన్ పరిధిలోని రాయిగుడ ప్రాంతంలో సిఆర్‌పియఫ్ బలగాలపై దాడి చేసి ఏడుగురు సిఆర్‌పియఫ్ జవాన్లు హతమార్చిన ఘటనలో పాల్గొన్నారని దండకారణ్యంలో పోలీసు క్యాంపుల ఏర్పాటుతో మావోయిస్టుల కదలికలు కష్టంగా మారటం,మావోయిస్టులలో ఆదిపత్యం,క్రిందిస్దాయి వారిని సొంత అవసరాలకు వాడుకోవటం వంటి వాటితో విరక్తి చెంది పరివర్తన కార్యక్రమము ద్వారా ఆకర్షితులై తొంగిపోయినట్టు ఒయస్‌డి తెలిపారు.ఈ విధంగా మావోయిస్టులలో పనిచేస్తున్న వారు ఏవరి ద్వారా అయినా లొంగిపోవటానికి రావచ్చని,పరివర్తన కార్యక్రము ద్వారా జనజీవన స్రవంతిలో కలవ టానికి అవకాశం కల్పిస్తామని, ఎవరైనా మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఎసిబి వలలో కొండాపురం ఎస్ఐ ఖాజావలి

**కొండాపురం,(నెల్లూరు) ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** ఏసిబి వలలో కొండాపురం ఎస్ఐ ఖాజావలి బుధవారం చిక్కుకున్నారు. మండలంలోని ఎర్రబొట్లవల్లి గ్రామానికి చెందిన కుక్కపల్లి చిన్నహజరత్, ఆయన స్నేహితుడు విజయ్‌కుమార్‌లు ఒక కేసు విషయంలో ఎస్ఐ 30 వేల రూపాయలు లంచం డిమాండ్ చేయడంతో వారు ఏసిబిని ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఏసిబి డిఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో ఎస్ఐ ఖాజావలిని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి డిఎస్పీ శ్రీనివాసులు మాట్లాడారు. మండలంలోని ఎర్రబొట్లపల్లి గ్రామానికి చెందిన కుక్కపల్లి చిన్నహజరత్, అతని స్నేహితుడు విజయ్‌కుమార్‌లపై 2023 జులైలో ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదైందన్నారు. అంతేకాకుండా చిన్నహజరత్ భార్య తన భర్త వేధిస్తున్నాడని 2023 ఆగస్టులో కొండాపురం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిందన్నారు.


**YOGI VEMANA UNIVERSITY : KADAPA**
**CONVOCATION NOTIFICATION**
Help Line Mobile : 9705812813

No.YVU/CE/11th, 12th & 13th Convocation/2024 Dated : 21-02-2024

University is Conducting **11th, 12th & 13th** Convocations in the month of April, 2024. Eligible candidates are informed to submit their application online on or before **21st March, 2024.** For more details visit : http://convocation.yvuexams.in Sd/- Registrar

**MUNICIPAL CORPORATION :: NELLORE**
INVITATION FOR EXPRESSION OF INTEREST (EOI) TO APPOINT 3rd PARTY QUALITY ASSURANCE AGENCY IN NELLORE MUNICIPAL CORPORATION.

ROC. No.263 /NMC (DB (2 Years/TPQC Dt: 21-2-2024

[illegible]

Issue of Tender Schedules: 22-2-2024 11:00 AM to 28-2-2024 5:00 PM
Receipts of Bids : 29-2-2024 up to 3:00 PM
Opening of Bids : 29-2-2024 5:00 PM

[illegible]

Sd/- Commissioner
Municipal Corporation :: Nellore


ఉన్నత పదవిని అలంకరించినప్పుడు గర్వపడకండి. అప్పుడు పేదవారికి మీ కంటే తక్కువ స్థాయిలో ఉన్నవారికి అందుబాటులో ఉండండి.

-జరాతృష్ణ

# చరిత్రాత్మక తీర్పు

'రాజ్యం వీరభోజ్యం' అన్న రాజుల కాలం నాటి క్షాత్రధర్మాన్ని నేటికీ మన నేతలు మరిచిపోలేకపోతున్నారేమోననిపిస్తున్నది. డబ్బులు వెదజల్లో, మద్యం ఏరులాపారించో రిగ్గింగ్ చేసో, గజకర్ణ, గోకర్ణ, టక్కుటమార లాంటి విద్యలు ఎన్నిఅయినా ప్రదర్శించి విజయం సాధించాలనే ఏకైక లక్ష్యంగా చాలా మంది నేతలు, పార్టీలు వ్యవహరిస్తుండడంతో రాజకీయంలో గందరగోళ పరిస్థితులు నెలకొంటున్నాయి. రానురాను ఇది పెరిగిపోతుండడంతో రాజకీయ వ్యవస్థ పతనావస్థకు చేరుకుంటున్నది. ఇప్పుడు తాజాగా ఎన్నికల ప్రక్రియలో దుర్మార్గంగా వ్యవహరించి ఫలితాలు తారుమారు చేసిన సంఘటన చండీగఢ్ మున్సిపాలిటీ మేయర్ ఎన్నికల్లో చోటు చేసుకున్నది. ఏ పార్టీకి ఎంతమంది మద్దతు తెలుపుతున్నారో అంతా బహిరంగ రహస్యమే. కానీ మెజార్టీ ఉన్న పార్టీకి వచ్చిన ఓట్లలో కొన్నింటిని చెల్లవని పక్కన పెట్టి తక్కువఓట్లు వచ్చిన పార్టీ నేతను మేయర్‌గా ప్రకటించడం సుప్రీం ధర్మాసనం కల్పించుకొని తప్పును సరిదిద్దడం బహుశా దేశ చరిత్రలోనే మొదటిసారి కావొచ్చు. ఎన్నికల అధికారి హస్తలాఘవంతో చేసిన ఈ దగాను పరాజయం పాలైన పార్టీ దేశ అత్యున్నత న్యాయస్థానం తలుపుతట్టడంతో జోక్యం చేసుకొని ఈ అక్రమానికి అడ్డుకట్ట వేసింది. గత నెల30వ తేదీ చండీగఢ్ మేయర్ పదవికి జరిగిన ఎన్నికల్లో పదహారు ఓట్లతో బిజెపి అభ్యర్థి మనోజ్‌శంకర్ విజయం సాధించినట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఆప్ అభ్యర్థికి పన్నెండు ఓట్లు మాత్రమే వచ్చినట్లు వివరించారు. ఎనిమిది ఓట్లు చుక్కలు ఉన్న కారణంగా పక్కన పెట్టామని లెక్కల్లోకి తీసుకోలేదని స్పష్టం చేశారు. దీంతో ఆమ్ ఆద్మీపార్టీ ఆప్ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో బ్యాలెట్ పత్రాలను, కౌంటింగ్ రోజు నమోదు అయిన సిసిటీవీని పరిశీలించిన సుప్రీంప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆమ్ ఆద్మీ అభ్యర్థి కుల్దీప్‌ను విజేతగా ప్రకటించింది. ఎన్నికల అధికారి ఎనిమిది ఓట్లపై 'ఎక్స్' అని రాసి వాటిని చెల్లనివిగా పరిగణిస్తూ తీసుకున్న నిర్ణయం సిసిటీవీ ఫుటేజ్‌లో స్పష్టంగా నమోదైంది. బ్యాలెట్ పత్రాలను కౌన్సిలర్లే నిర్వీర్యం చేసుకున్నారని, అందుకే తాను వాటిపై 'ఎక్స్' మార్క్ రాసి చెల్లనివిగా లెక్కించానని ఎన్నికల అధికారి సుప్రీంకోర్టుకు సోమవారం తెలిపారు. మంగళవారం ఆ పత్రాలను తెప్పించి పరిశీలించిన ధర్మాసనం ఆ ఓట్లు ఎలా చెల్లలేదో వివరించాలని అధికారిని ధర్మాసనం నిలదీసింది. వాటిపై చిన్న చిన్న చుక్కలు ఉన్నాయని అధికారి తరపున సీనియర్‌న్యాయవాది వాదించారు. అందుకే అవి చెల్లనివిగా అంచనాకు వచ్చారని తెలిపారు. ఈ వాదనతో ధర్మాసనం ఏకీభవించలేదు. ఈ విషయంలో ఎన్నికల అధికారి ఉద్దేశ్యపూర్వకంగా ఎనిమిది ఓట్లను చెల్లనివిగా ప్రకటించారని ధర్మాసనం స్పష్టం చేసింది. ఇందులో ఆయన రెండు తప్పులు చేశారని, చట్టవిరుద్ధంగా మేయర్ ఎన్నికను తారుమారు చేశారు. రెండోది సుప్రీంకోర్టు ఎదుట తప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చారని ఇందుకు ఆయన బాధ్యతవహించాల్సిందేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎన్నికల అధికారి చర్యలు ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చేలా ఉన్నాయని అభివర్ణించింది. ఎన్నికల ఓట్ల లెక్కింపును సుప్రీం ధర్మాసనం స్వయంగా వీక్షించడం దేశ అత్యున్నత న్యాయస్థానం చరిత్రలో ఇది మొదటిసారి కావొచ్చు. న్యాయస్థానంజోక్యం కలిగించుకోకపోతే అక్రమాలకు పాల్పడిన ఎన్నికల అధికారి చేతివాటంతో తక్కువఓట్లు వచ్చిన అభ్యర్థి మేయర్‌గా ఎన్నికయ్యేవారు. సిసి కెమెరాల్లో ఎన్నికల ప్రక్రియ అంతా రికార్డు అవుతుందని తెలిసికూడా ఇంతటి అక్రమాలకు బరితెగించిపోయారంటే చట్టం, ఎన్నికలు కమిషన్ అంటే ఎంతటి భయభక్తులున్నాయో చెప్పకనే చెప్తుంది. ఇక్కడేకాదు అనేక చోట్ల జరుగుతున్న ఎన్నికల్లో అక్రమాలకు, అవకతవకలకు అంతేలేకుండాపోతున్నది. రాబోయే సాధారణ ఎన్నికలను దృష్టిలోఉంచుకొని గెలుపే లక్ష్యంగా దొంగ ఓట్లను నమోదు చేసే కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతూనే ఉన్నది. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల ఉన్నతాధికారులతోసహా కిందిస్థాయిలో ఉన్న అనేకమంది ఉద్యోగులపై చర్యలుతీసుకున్నారు. వేలాదిఓట్లు తొలగించారు. అయినా ఈ కార్యక్రమం ఆగడంలేదు. ఎన్నికల కమిషన్ అంటే భయభక్తులు సన్నగిల్లాయి. అధికారంలో ఉన్న రాజకీయ నాయకుల అడుగులకు మడుగులొత్తే అధికారులు ఈ ఘోరాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. ప్రజాస్వామ్య మనుగడకు ఎన్నికలు ప్రాణం వంటివి. ఆ ఎన్నికలకు ఎన్నికల కమిషనేఊపిరి. అందుకే భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా రాగద్వేషాలకు అతీతంగా వ్యవహరించగలిగే స్వతంత్ర ప్రతిపత్తి హోదాతో ఎన్నికల కమిషన్‌ను ఏర్పాటు చేస్తారు. రాష్ట్రాలకు సంబంధించి ప్రత్యేకంగా ఎన్నికల కోసమే కమిషన్ ఉంది. నియమ నిబంధనలు స్పష్టంగా ఉన్నాయి. కానీ కొన్ని ప్రాంతాల్లో బడిత గలవారిదే బర్రె అన్నట్లు వ్యవహరిస్తున్నారు. రాజకీయాలు కలుషితమైపోతున్నాయి. ఏదోరకంగా అధికారం సంపాదించుకోవాలనే ఆరాటం పెరిగిపోతున్నది. ఈ ఆరాట పోరాటంలో నైతిక విలువలు, నియమ నిబంధనలుపాటించడంలేదు. ఈ అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన సమయమిది. ఇప్పుడు సుప్రీంకోర్టు వెలువరించిన నిర్ణయం ప్రజాస్వామ్య వాదుల్లో హర్షం వ్యక్తమవుతున్నది. ఎన్నికల కమిషన్‌కూడా రాజకీయాలకు, రాగద్వేషాలకు అతీతంగా నిష్పాక్షికత, విశ్వసనీయతే ఊపిరిగా పనిచేయాలి.

ఇతరులు అనుసరించడానికి, తమనే ఉదాహరణగా తీసుకోవాలని తమకు తామే ఎవరైతే అనుకుంటారో, వారు అభివృద్ధి చెందలేరు.



గోల్డ్‌స్మిత్

నిరంతరం నేర్చుకుంటూ ఉంటే తప్ప ఉపాధ్యాయుడనే వాడు నిజంగా మరొకరికి విద్య నేర్పలేడు.



రాగూర్

# బంధవిముక్తులను చేసిన సుప్రీం తీర్పు

**పార్టీలు ప్రజల మంచికోసం దేశంకోసం పనిచేసినప్పుడే ప్రజాస్వామ్య విలువలు కాపాడిన పార్టీలుగా గుర్తించబడతాయి. ఇంతవరకూ ఎన్నివేలకోట్లు రాజకీయ పార్టీలకు ఈ స్కీమ్‌వల్ల చేరాయో ఊహకు అందని విషయంగా ప్రస్తుతానికి ఉన్నా అన్నిలెక్కలు తేలి బయటకు వచ్చిననాడు, ప్రభుత్వాలూ, రాజకీయ పార్టీలు విరాళాల రూపంలో డబ్బుదండుకొని ఓట్లు దండుకోటానికి, ఇచ్చి పుచ్చుకోటానికి ఈ ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ఉపయోగించుకున్న విధానం వల్ల ప్రజాస్వామ్యం విలువలు ఎంతగా దిగజారాయో అవగతమవుతుంది. ఈ స్కీమ్ ప్రవేశపెట్టిన నాటి నుండి 'క్విడ్ ప్రోక్వో' ఏ విధంగా అమలు చేయబడింది. వెలుగులోకి తీసుకొని రాకతప్పదు. అప్పుడే సుప్రీంకోర్టు తీర్పువల్ల ప్రజలకు అంతిమ విజయం దక్కినట్లవుతుంది.**



రావులపాటి సీతారాంరావు

ఎలక్టొరల్ బాండ్స్‌స్కీం–సుప్రీం కోర్టు ధర్మాసనం కొట్టివేయడంతో కొన్ని విషయాలు కొట్టొచ్చినట్లు బయటపడ్డాయి. ఎలక్టొరల్ బాండ్స్ ప్రవేశపెట్టక మునుపు కార్పొరేట్ సంస్థల విరాళాల మీద నియంత్రణ ఉండేది. ప్రభుత్వాన్ని ప్రభావితం చేయకుండా ఉండేందుకు చట్టంలో ఉంచిన నియంత్రణ ఇది. ఈ బాండ్స్ స్కీమ్ వల్ల కార్పొరేట్ సంస్థల లాభాల్లో ఎంతైనా విరాళంగా ఇవ్వొచ్చు. అంతేగాదు నష్టాలలో ఉన్న సంస్థలు కూడా 'డొనేట్' చేయొచ్చు. ఇది కేవలం షెల్ కంపెనీల ప్రోత్సాహం కోసమే అన్న లొసుగును ఎలక్షన్ కమిషన్ వేలెత్తి చూపింది కూడా! ప్రజాస్వామ్యాన్ని పరిహసించే ఈ స్కీమ్'బ్లాక్ మనీ'ని వెలికి తీయడం కోసం అని చెప్పడం కేవలం పైపై మాటగా మారటమే కాకుండా బ్లాక్‌మనీని మరింత ప్రోత్సాహకరంగా రాజకీయ పార్టీలకు అందించే వెసులుబాటు కల్పించిన వైనాన్ని సుప్రీంకోర్టు ఎత్తిచూపింది. విచిత్రకరమైన అంశం ఏమిటంటే ఫైనాన్స్ బిల్లుకు సవరణ ఈ స్కీమ్ కోసం లోక్‌సభ తేవటం! మరే దేశంలోనైనా కరెన్సీ గానీ, బాండ్స్‌గానీ ఇష్యూ చేసే అధికారం సెంట్రల్ బ్యాంకులకు మాత్రమే ఉంటుంది. మనదేశంలో ది రిజర్వ్ బ్యాంక్ యాక్ట్ సెక్షన్ 31 ప్రకారం 'ఆర్.బి.ఐ లేక ఆథరైజ్డ్ చేసిన సెంట్రల్ గవర్నమెంటు మాత్రమే డబ్బును బాండ్స్ కలిగిన వారికి ఇవ్వాలి. అయితే గవర్నమెంట్ ఆర్.బి.ఐ యాక్ట్‌ను ఫైనాన్స్ యాక్ట్‌ను ఉపయోగించుకొని సవరించి కొత్తగా ప్రవేశపెట్టిన క్లాజ్ 31(3) ప్రకారం గవర్నమెంట్ ఆథరైజ్ చేసిన ఏ షెడ్యూల్ బ్యాంక్ అయినా ఎలక్టొరల్ బాండ్స్ ఇష్యూ చేయొచ్చు అన్న వెసులుబాటును కలిగించింది. సుప్రీంకోర్టు ఈ సవరణను కూడా కొట్టివేయడం జరిగింది. ఫైనాన్స్ బిల్లులో ఆర్.బి.ఐ యాక్ట్‌ను సవరించడానికి గల కారణం రాజ్యసభలో బిల్లుపాస్ చేయాల్సిన అవసరం లేదు కనుక ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ప్రవేశపెట్టినప్పుడు అధికారంలో ఉన్నపార్టీకి రాజ్యసభలో మెజార్టీ లేకపోవడంతో ఈ దొంక తిరుగుడు వ్యవహారం అవలంబించడం జరిగింది. అసలు ఫైనాన్స్ బిల్లులో ఇలాంటిది చొప్పించవచ్చా అన్న విషయం విజ్ఞులు కూలంకషంగా చర్చించాల్సిన అగత్యం ఏర్పడింది. అంతేగాదు చాలాచట్టాలు, ఈ బాండ్‌ను ప్రవేశపెట్టడానికి సవరించారు. ఆర్.బి.ఐ యాక్ట్ 1934, రిప్రంజెంటేషన్ ఆఫ్ ప్యూపిల్స్‌యాక్ట్, 1951, ఇన్‌కంటాక్స్ 1951) కంపెనీ యాక్ట్ 2013 సవరించక తప్పలేదు. సెంట్రల్ ఇన్‌ఫర్‌మేషన్ కమిషన్, రాజకీయ పార్టీలు విరాళాల వ్యవహారంలో పారదర్శకంగా ఉండాలి అన్న రూలింగ్






ఇవ్వడం వల్ల ఈ సవరణలు తప్పనిసరి అయ్యాయి. సి.ఐ.సి రూలింగ్‌ను తప్పించుకోటానికి రాజకీయంగా పారదర్శకతను పక్కకు నెట్టేయక తప్పలేదు. సామాన్య ఓటర్‌కు చట్టాల సవరణలు ఎందుకు చేస్తారో తెలియదు. సవరణలు ఎన్ని నష్టాలు రాజకీయంగా ఓటర్‌కు కలిగిస్తాయో అర్థం కాని పరిస్థితి. నాలుగు సవరణలు ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ప్రవేశపెట్టడానికి చేయాల్సివచ్చింది. లాభం సామాన్యుడికి కలగలేదు. ధనికులను అత్యంత ధనికులుగా మార్చడానికి ఈ సవరణలు వచ్చాయన్నది సుప్రీంకోర్టు తీర్పువల్ల కొంతలో కొంత జనానికి తెలిసింది. క్విడ్‌ప్రోక్వో'కు అసలు అర్థం అవగతమయింది. ఇవ్వేమీ సాంకేతికతను ప్రతిబింబించే అంశాలు కాకపోగా ప్రజాస్వామ్య మూలాలు కదిలించే అంశాలుగా సుప్రీంకోర్టు తీర్పువల్ల తెలిసినట్లయింది. ప్రభుత్వానికి మెజార్టీ ఉంటే ఏ చట్టమైనా చేయొచ్చు. ఏ చట్టన్నయినా సవరించవచ్చు. అమెరికాలో శాసనాలు చేసే సభ్యులు స్వతంత్రంగా పార్టీ పాలసీ ప్రకారం కాకుండా తమ ఇష్టాన్ని ప్రతిబింబించేవిధంగా చట్టసభలో ఓటు చేయొచ్చని చెప్తారు. మనదేశంలో మాత్రం పార్టీలపరంగానే ఓటు చేయక తప్పదు. దీనివల్ల అధికారంలోని పార్టీ, మెజార్టీ నిలుపుకోగలిగితే ఏ బిల్లునయినా ఇష్టానుసారంగా ప్రవేశపెట్టవచ్చు. చట్టంగా మల్చునూవచ్చు. ఎలక్టొరల్ బాండ్స్‌స్కీమ్ విషయంలో పార్లమెంటులో చర్చలు జరిగిన దాఖలాలులేవు. సుప్రీంకోర్టు ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను కొట్టివేయడం ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించటమే. అన్ని సవరణలు (చట్టాలకు చేసినవి)కొట్టేయబడటం ముదావహం! రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 19,14 సమాచార హక్కునూ, అందరూ సమానులే అన్న ఫండమెంటల్ రైట్స్‌ను గుర్తించేవి. ఈ హక్కులను ఎవరూ ఉల్లంఘించకూడదు. సుప్రీంకోర్టు బాండ్స్‌ను ఎక్స్‌ఛేంజ్ చేసే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఎలక్టొరల్ బాండ్స్‌ను ఇష్యూ చేయవద్దని ఆదేశించింది. అంతేకాదు అన్ని వివరాలు ఎస్.బి.ఐ ఎలక్షన్ కమిషన్‌కు మార్చి (2024) 6వ తేదీ కల్లా సమర్పించాలి. రెండు వారాల్లో ఎలక్షన్ కమిషన్ తమ వెబ్‌సైట్ ద్వారా ఈ వివరాలు అందరికీ తెలియచేయాలని కూడా నిర్దేశించింది. నిజానికి సుప్రీంకోర్టు ఎలక్షన్ కమిషన్ ప్రజాస్వామ్యాన్ని తమ చర్యల ద్వారా రక్షించినట్లయింది. పార్లమెంట్ పాస్ చేసే చట్టాలపై జ్యుడిషియల్ రివ్యూఎంత అవసరమో చెప్పకనే చెప్పినట్లయింది. నిరంతరం జాగ్రత్తగా ఉంటేనే ప్రజాస్వామ్యం పదికాలాలపాటు మనగలుగుతుంది. ప్రజాస్వామ్యంలో రాజకీయపార్టీల అవసరం ఎంతైనాఉంది. కానీ ఈ పార్టీలు ప్రజల మంచికోసం దేశంకోసం పనిచేసినప్పుడే ప్రజాస్వామ్య విలువలు కాపాడిన పార్టీలుగా గుర్తించబడతాయి. ఇంతవరకూ ఎన్నివేల కోట్లు రాజకీయ పార్టీలకు ఈ స్కీమ్‌వల్ల చేరాయో ఊహకు అందని విషయంగా ప్రస్తుతానికి ఉన్నా అన్ని లెక్కలు తేలి బయటకు వచ్చిన నాడు, ప్రభుత్వాలూ, రాజకీయ పార్టీలు విరాళాల రూపంలో డబ్బు దండుకొని ఓట్లు దండుకోటానికి, ఇచ్చి పుచ్చుకోటానికి ఈ ఎలక్టొరల్ బాండ్స్ స్కీమ్‌ను ఉపయోగించుకున్న విధానం వల్ల ప్రజాస్వామ్యం విలువలు ఎంతగా దిగజారాయో అవగతమవుతుంది. ఈ స్కీమ్ ప్రవేశపెట్టిన నాటి నుండి 'క్విడ్ ప్రోక్వో' ఏ విధంగా అమలు చేయబడింది. వెలుగులోకి తీసుకొని రాకతప్పదు. అప్పుడే సుప్రీంకోర్టు తీర్పు వల్ల ప్రజలకు అంతిమ విజయం దక్కినట్లవుతుంది. ●

# రాజకీయ ప్రయోజనమా! బిసిల సంక్షేమమా?

చిలగాని జనార్ధన్

బిసి గణనకు తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అన్ని పార్టీలు మద్దతు తెలిపిన విషయం తెలిసిందే. ఇక్కడి వరకు బాగానే ఉన్నా సుమారు 60 శాతం జనాభా ఉన్న బిసిలకు జనాభా గణన ఆధారంగా ఏ మేరకు మేలు చేస్తారనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. గణన పూర్తి కాలపరిమితి లేదు. ఇది పూర్తయి నివేదిక ప్రభుత్వానికి అందే వరకు సంవత్సరాలు పట్టే అవకాశాలున్నాయి. అప్పటి వరకు అణగారిన వర్గాలకు ఏ మేరకు లబ్ధి చేకూర్చుతారనేది ప్రశ్నార్థకం. బిసి సంక్షేమ శాఖ, కార్పొరేషన్ ద్వారా చేపట్టే సంక్షేమాలపై స్పష్టత లేదు. ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల సమయంలో అన్ని పార్టీలు బిసిల జపం చేస్తున్నారు. బిసిల సంక్షేమం, గణనపై దేశవ్యాప్త చర్చ జరుగుతోంది. బీహార్ ప్రభుత్వం బిసి గణన కూడా చేపట్టింది. కేంద్రంలోని బిజెపి సర్కార్ ఈ అంశానికి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వడం లేదు. కాంగ్రెస్ అగ్రనేత బిసి కులగణనను ప్రధానాస్త్రంగా ప్రచారం చేస్తున్నారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బిసిల సామాజిక, ఆర్థిక పరిస్థితులపై సర్వే చేయడం వరకు బాగానే ఉన్నా, తద్వారా చేపట్టబోయే సంక్షేమాలు, ఆర్థిక సంక్షేమ అభివృద్ధికి ఏమేరకు చర్యలు తీసుకుంటారనే దానిపై చర్చ జరగాల్సి ఉంది. దేశవ్యాప్తంగా ఆర్థిక అసమానతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. దీని పర్యవసానం ప్రజల జీవన స్థితిగతులు, ప్రమాణాలపై పడుతోంది. దేశంలో ఆర్థిక, సామాజిక అంశాలను పరిగణనలోకి తీసుకుని వాటి ఆధారంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పథకాలు రూపొందించి అమలు చేయాల్సి ఉంది. కాని దురదృష్టవశాత్తు ప్రభుత్వాలు, పార్టీలు, ఓట్లు, సీట్ల కోసం ఎత్తులు పై ఎత్తులు వేయడం, ప్రజలను ప్రలోభ పెట్టే అంశాలపై ప్రాధాన్యతిస్తున్నాయి. ఇవి పార్టీలను అధికారంలోకి తీసుకురావచ్చు. కాని దీర్ఘకాలిక ప్రయోజనాలను ఎప్పుడూ నెరవేర్చలేవనేది సత్యం. భారతదేశంలో ప్రధాన జనాభా పెరుగుదల, ఆకలి సమస్య సవాల్‌గా మారింది. ఎప్పుడో 2011లో చేసిన జనాభా లెక్కలనే ఇప్పటికీ అనేక శాఖలు పరిగణనలోకి తీసుకుంటున్నాయి. 2023 ఏప్రిల్‌లో భారతదేశం చైనాను అధిగమించి 142 కోట్లతో ప్రపంచంలోనే జనాభా అత్యధికంగా కలిగిన దేశంగా అవతరించినట్లు ఐక్యరాజ్యసమితి ప్రకటించినప్పటికీ కచ్చితమైన లెక్కలేవీ లేవు. చైనా కంటే రెండు కోట్లు అధిక జనాభా ఉన్నట్లు అంచనా వేసినప్పటికీ అది కేవలం ఊహాజనితమే తప్ప గణన ద్వారా తేల్చలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత జనాభా గణన చేస్తామని 2023 సెప్టెంబర్‌లో హోంమంత్రి ప్రకటించినప్పటికీ 2024 ఫిబ్రవరి ఒకటవ తేదీన ప్రవేశపెట్టిన బడ్జెట్లో జనాభా లెక్కల కోసం పరిమిత కేటాయింపులే చేసింది. కేంద్ర ప్రభుత్వంతోపాటు ఎన్నికల సంవత్సరంలో జనగణన అసాధ్యమన్న రిజిస్టర్ జనరల్ ఆఫ్ ఇండియా






అధికారిక ప్రకటన కూడా జనాభా లెక్కలు వాయిదా పడే ప్రమాదాన్ని తెలియచేస్తుంది. సంక్లిష్ట పరిస్థితులలో అమెరికా, రష్యా, యూకే, చైనా, బ్రెజిల్, బంగ్లాదేశ్ వంటి అనేక దేశాలు జనాభా లెక్కలను పూర్తిచేసి తమ ప్రాధాన్యతలను తెలిపినా, భారతదేశంలో ఆవైపుగా ప్రభుత్వం ఆలోచించకపోవడం సామాన్య అట్టడుగు పేద వర్గాల ప్రయోజనాలను తుంగలో తొక్కడమే అవుతుంది. దేశ సమగ్రాభివృద్ధి, సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్, పేదరికం, విద్య, వైద్యం, ఆరోగ్యం, ఉపాధి, తదితర ప్రధాన అంశాలను ఏ మాత్రం పరిగణనలోకి తీసుకోవడం లేదనేది స్పష్టమవుతోంది. 2023 గ్లోబల్ హంగర్ ఇండెక్స్ నివేదిక కేంద్ర ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టం చేస్తుంది. ఆకలి సూచిలో ప్రపంచంలోని 125 దేశాల్లో మన ఇండియా 111వ స్థానంలో నిలువడం ఇందుకు నిదర్శనం. ఐదేళ్లలోపు పిల్లల్లో పౌష్టికాహార లోపం మరణాలు, ఎదుగుదల లోపాలను ఈ సర్వే స్పష్టం చేస్తుంది. పాకిస్థాన్, బంగ్లాదేశ్, నేపాల్, శ్రీలంక దేశాల కంటే మనదేశంలో అధ్వాన్నంగా ఉందనేది దీనివల్ల స్పష్టం అవుతుంది. ఈ నివేదిక వచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వంలో సీరియస్‌నెస్ లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇటీవల బడ్జెట్ సమావేశాల్లో జనాభా వృద్ధి వేగం, జనన మరణాల రేటు, వలసల పరిస్థితి. ఆదాయ స్థితిగతులు మదింపు చేసి ఎదురై సవాళ్లను అధిగమించడానికి తగిన సూచనలు చేయడానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమిస్తామని ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ ప్రకటన చేసినా, ఆ దిశగా చర్యలు తీసుకునే అవకాశాలు కనబడడం లేదు. పదేళ్లకోసారి చేపట్టాల్సిన జనాభా గణన చేపట్టకపోవడం అందులోనూ ఆర్థిక, సామాజిక అసమానతల తొలగింపునకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వల్ల దేశంలో అనేక అనర్థాలు జరుగుతున్నాయి. 2011 నాటి లెక్కల ప్రకారమే సుమారు 10 కోట్ల మందికి రేషన్ కార్డులు లేవనేది విశ్లేషకులు చెబుతున్నారు. ఈ పదమూడేళ్ల కాలంలో 30 కోట్లకు పైగా సబ్సిడీ బియ్యం లాంటివి పొందే కార్డులు లేకపోవడం వల్ల పేదలు ఆకలితో అల్లాడుతున్నట్లు దీని ద్వారా స్పష్టమవుతుంది. దీనిపై ప్రధాన మంత్రి నీతి అయోగ్‌లో పలు అంశాలు ప్రస్తావించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా గత తొమ్మిదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుండి విముక్తి చేసినట్లు చేసిన ప్రకటనను అనేక సంస్థలు అధ్యయనాలు మేధావులు తప్పుపడుతున్నారు. ఈ విషయాన్ని వెల్లడించిన ప్రధాన మంత్రి ప్రస్తుత జనాభా అందులో పేదరికంలో ఉన్నవారు, కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఎక్కడా ప్రస్తావించకపోవడం గమనార్హం. జిఎస్టీ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ఆదాయం భారీగా పెరిగింది. అప్పులు సైతం ఈ పదేళ్లలో మూడింతలు పెరిగాయి. ఈ నేపథ్యంలో పేదరికం తగ్గాల్సి ఉండగా భారీగా పెరగడం, ఆకలి చావులు పెరగడంపై అటు ప్రభుత్వాలు, ఇటు మేధావి వర్గం దృష్టిపెట్టి నివారణ కృషి చేయాలి. ఈ అంశాలపై మీడియా కూడా ఎక్కువగా ఫోకస్ పెడితే కొంత వరకైనా ఉపయోగకరంగా ఉంటుంది. ●

# రష్యాలో ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు

డాక్టర్ కోలాహలం రామ్ కిశోర్

రష్యా, చైనా మొదలైన కమ్యూనిస్టు దేశాలలో ఏమి జరుగుతుందో బయట ప్రపంచానికి అక్కడ సమాచారం తెలియదు. ఆ ఇనుప తెరలను చీల్చుకొని నిజాలు వెలుగు చూడవు. వారు తమంతట తాము ప్రెస్‌మీట్ పెట్టి వారికి సంబంధించిన సమాచారం అందిస్తే తప్ప అక్కడి చిదంబర రహస్యం ఎవరికీ తెలిసే అవకాశం లేదు. స్టాలిన్, మావో కాలం నుండి ఇప్పటివరకు చైనాలో, రష్యాలో ఎలాంటి పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయో ఇప్పటివరకు నరమానవుడికి స్పష్టంగా తెలియదు. గోప్యత ఆదేశాల నైజం. అయితే ఈ సమాచారం ప్రపంచానికి ఎలా తెలుస్తుంది అంటే ఇప్పటికీ పాశ్చాత్యదేశాల నుండి అని చెప్పకతప్పదు. ముఖ్యంగా అమెరికా వార్తా సంస్థలు తమకు ఉన్న శాటిలైట్ శాస్త్ర సాంకేతిక వ్యవస్థ సహాయంతో సమాచారం సేకరించి ఈ వార్తలను ప్రపంచానికి తనదైన రీతిలో వండి వడ్డిస్తాయి. ఈ వార్తలలో నిజాయితీ ఎంతో ఎవరూ నిర్ణయించలేదు. ఇప్పుడు రష్యాలో అలెక్సీ నవాల్నీ మరణవార్త సంచలనం సృష్టిస్తున్నది. ఇటీవల కాలంలో రష్యాలో రాజకీయ ప్రత్యర్థులు అనుమానాస్పద పరిస్థితిలో మరణిస్తున్నారు. నిజానికి ఇదేమీ కొత్తవార్త కాదు. గతంలో అనేక మంది రష్యా ప్రభుత్వాన్ని వ్యతిరేకించి వారు అంతు తెలియని మరణాల పాలయ్యారు. ఇప్పుడు తాజాగా అలెక్సీ నవాల్నీ ఆకస్మిక మరణం ఆ కోవలోకే చేరింది. అలెక్నీ నవాల్నీ యథాప్రకారం ఉదయం వాకింగ్‌కు వెళ్లినప్పుడు అక్కడ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడని ఆయన తిరిగి లేవలేదని రష్యా జైలు అధికారులు అంటున్నారు. గత మూడేళ్లుగా ఆయన రష్యాలో ఐకే-త్రీ లేదా 'పోలార్ పల్స్'అనే జైలులో రాజకీయ ఖైదీగా శిక్ష అనుభవిస్తున్నారు. అంతేకాకుండా గత మూడు వందల రోజులుగా ఆయన సాలిటరీ సెల్‌లో ఏకాంత నిర్బంధంలో ఉన్నారు. అతనిని బయట వ్యక్తులు ఎవరూ కలుసుకోలేరు. దుర్భర ఒంటరితనం ఆవరించి ఉంటుంది. తన బాధలు, భావాలు పంచుకోవడానికి పరిసరాలలో ఎవరూ ఉండరు. ఒంటరి తనం భయంకరమైన నిశబ్ధం అక్కడ తాండవం ఆడుతూ ఉంటుంది. అలాంటి పరిసరాలలో ఎవరో ఒక్కరో ఇద్దరో మానసిక స్థైర్యం కల వారు తప్ప ఇతరులకు ఆనరకం అనుభవించడం సాధ్యం కాదు. తనలో తాను మాట్లాడుకుంటూ పిచ్చివాడు కావల్సిందే. అయితే మరణానికి ఒక రోజు ముందు అలెక్సీ నవాల్నీ ఆయన ఒక కోర్టు వీడియోలో సంపూర్ణ ఆరోగ్యంతో ఉత్సాహంగా కనిపించడాని విషయం బయటకు పొక్కింది. ఈ నేపథ్యంలో అలెక్సీ నవాల్నీ హతాన్మరణం వార్త



సంచలనం సృష్టించింది. దానితోపాటు అనేక అనుమానాలకు ఆస్కారం కలిగింది. ఆయన తలపై, చాతిపై బలమైన గాయాలు ఉన్నట్టు ధృవీకృతం కాని అనాధికార వార్త ఒకటి బయటకొచ్చింది. అది ఎంతవరకు నిజమో తెలియదు. ఆకస్మికంగా ఆరోగ్యం దిగజారిందా? లేక హఠాత్తుగా గుండెపోటు వచ్చిందా? లేక మరి ఏదైనా ఇతర సంఘటనలు కారణమా? ఆయన ప్రాణాలు ఎలాపోయాయో ఇప్పటికిప్పుడు నిజానిజాలు వెలువడకపోవచ్చు. తనను చంపాలని రష్యా ప్రభుత్వం చూస్తున్నట్టు అలెక్సీ నవాల్నీ మొదటి నుంచి చెబుతూనే ఉన్న వార్త ప్రచారంలో ఉంది. రష్యాలో జరుగుతున్న ప్రజా అణచివేతను ప్రతిఘటించినందుకు నవాల్నీ తన ప్రాణాలతో మూల్యం చెల్లించారని పాశ్చాత్య దేశాలు కోడై కూస్తున్నాయి. గత దశాబ్దకాలంగా నవాల్నీ రష్యా ప్రభుత్వంలో జరుగుతున్న అవినీతిని ఎండగడుతూనే ఉన్నాడు. నవాల్నీ ఆకస్మిక అనుమానాస్పద మరణాలపై 'క్రేమ్లిన్' మౌనం వహించింది. దాని మౌనాన్ని చూస్తుంటే ఇందులో తనకు ఎలాంటి సంబంధాలు లేవని ప్రకటించి, చేతులు దులిపేసుకునే తంతు కనపడుతుంది. అలెక్సీ నవాల్నీ రష్యా రాజకీయాల్లోకి కొత్తగా రంగప్రవేశం చేసినప్పుడు ఆయనకు ఎంతో అద్భుతమైన రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అందరూ భావించారు. ఆయన ఏదో ఒకరోజున రష్యాలో ప్రజాస్వామిక పునరుద్ధరణ చేస్తాడని ఆశించారు. అలెక్సీ నవాల్నీ దక్షిణాఫ్రికా మాజీఅధ్యక్షుడు నెల్సన్ మండేలా తరహాలో రష్యాలో మహానాయకుడు అవుతాడనిఅంతా అనుకున్నారు. అయితే 2008 నుండి ఆయన రష్యాలో రాజకీయ విషయాలకన్నా పుతిన్ అవినీతి అంతానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తుంది. పుతిన్ ప్రభుత్వ కార్పొరేషన్ల నుంచి కోట్లు కొల్లగొట్టే అధికారుల అవినీతిని ఆయన బహిర్గతం చేశాడు. 'పార్టీ ఆఫ్ గ్రూప్ అండ్ థీవ్స్' అంటే మోసగాళ్లతో కూడిన దొంగల పార్టీ అని ఆయన పుతిన్ ప్రభుత్వాన్ని సూటిగా, ఘాటుగా దుయ్యబట్టేవారు. అది ఇప్పుడు హంతకుల పార్టీగా కూడా పరిణామం చెందింది. అని అక్కడి జనం చెప్పుకుంటున్నారు. ఇప్పుడు రష్యాలో అధ్యక్ష ఎన్నికలు మరో నెల రోజుల్లో జరగనున్నాయి. ఈ తరుణంలో నవాల్నీ చనిపోవడం ఈ ఎన్నికల్లో పుతిన్ గెలిచి మరోఆరేళ్లపాటు రష్యాపై తన పట్టును నిలుపుకోవాలని పుతిన్ భావిస్తున్నారు. అధికారం ఒక వ్యక్తి చేతుల్లో కేంద్రీకృతమై ఉండడాన్ని ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించవద్దని, దానిని భగ్నం చేయాలని నవాల్నీ తరచూ ఉంటూ ఉండేవారు. రష్యాలో పుతిన్ నియంతృత్వాన్ని అడ్డుకోవాలి అంటే పార్లమెంటరీ రిపబ్లిక్ ఏర్పాటు ఒక్కటే శరణ్యమని ఆయన చెప్పేవారు. ప్రజల మాటే అంతిమం కావాలని వాదించిన నవాల్నీ అనుమానాస్పద స్థితిలో ఇలా మరణించటం ప్రజాస్వామ్యానికి అంత మంచిది కాదు. రష్యాకు ఆయన గొప్ప విషాదాన్ని మిగిల్చిపోయాడు. ఆయనను ఆకస్మిక మరణం రష్యా ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమానికి తీవ్ర విఘాతమేనని చెప్పాలి. ●

# ప్రజావాక్కు



### కొలనూర్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆపాలి

ఇటీవలకాలంలో దక్షిణమధ్యరైల్వేవారుఖాజీపేట బల్లార్షా, ఖాజీపేట విజయవాడ సెక్షన్‌లో కొన్ని స్టేషన్లలో కొన్ని ప్యాసింజర్ రైళ్లను ఆపుటకు నిర్ణయం తీసుకుని అమలు కూడా చేస్తున్నారు. క్రాసింగ్ స్టేషన్లో మొత్తం ఐదు లైన్లు ఉన్నాయి. ఈ రైళ్లు ఆపడం వలన మూడు మండల కేంద్రాలలోగల దాదాపు 30గ్రామాలకు కేంద్ర బిందువుగాఉండి ప్రజలకు విస్తృతంగా ఉపయోగంగా ఉంటుంది. తద్వారా రైల్వే శాఖకు ఆదాయం పెంపొంది దేశ ఆర్థిక వ్యవస్థ కూడా వృద్ధిచెందుతుంది. కొలనూరు రైల్వే స్టేషన్, స్టేట్‌హైవే నెంబర్1, రాజీవ్ రహదారికి అనుసంధానంగాఉన్న కాల్వశ్రీరాంపూర్ నుండి సుల్తానాబాద్ వరకు గత 30 కిలోమీటర్ల డబుల్ లైన్ల రోడ్డుపై ఉన్నది. ఈరోడ్డుపై ప్రయాణించే ప్రజలు కొలనూరు రైల్వేస్టేషన్‌కు చేరుకోవడానికి బస్సులు, ఇతర ప్రైవేట్ వాహనాలు ఉంటాయి. కానీతక్కువ రవాణావ్యయం కోసంరైళ్లను ఆపాలి.

-దండంరాజు రాంచందర్ రావు, కొలనూర్

### న్యాయస్థానంలో జాప్యాన్ని అరికట్టాలి

ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసినా ఉమ్మడి కుటుంబాల ఆస్తుల విషయంలో అన్నదమ్ములమధ్య వచ్చే పొరపచ్చలు, ఘర్షణ వాతావరణం, బహిరంగ కొట్లాటలు, ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటూ, పరస్పరదాడులుచేసుకుంటూ తమది న్యాయం అంటే తమది న్యాయం అంటూ చివరకు పోలీసు స్టేషన్‌కు, కోర్టుకు వెళ్లడం వంటివి సంభవించడం ఒక సర్వసాధారణవిషయంగా మారిపోవడం ఈసమాజానికి సంబంధించి ఏమాత్రం ఆరోగ్యకరమైన పరిణామంకాదు. ముఖ్యంగా ఈ ఉమ్మడి ఆస్తుల విషయంలో ఎవరికి చెల్లించాల్సిన ఆస్తులు వారికే చెందకుండా అంతా ఆస్తిని తాము ఒక్కరమే అనుభవించాలనే దురాశతో అన్నదమ్ముల ఆస్తులను కూడా దొడ్డిదారిలో కాజేయాలని చూస్తుండటం, నీతిమాలిన చర్య.

-బుగ్గన మధుసూదన రెడ్డి, బేతంచెర్ల, నంద్యాలజిల్లా

### బస్సుల సంఖ్యను పెంచాలి

విజయవాడ నుంచి రాయచూర్‌కు ఎక్కువబస్సులు నడుపుటకు చర్యలుతీసుకోవాలి. ప్రస్తుతం చాలా తక్కువ సంఖ్యలో బస్సులు నడుస్తున్నాయి. కర్ణాటక ప్రాంతమైన రాయచూర్ ప్రాంతంలో ఉన్న ప్రజల సత్సంబంధాలు దృష్టిలోఉంచుకొని బస్సులసంఖ్యను అధికంగా పెంచాలి. రాత్రిపూట విజయవాడ నుంచి అధిక బస్సులు నడపాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### సైన్యంలో లింగ వివక్ష నిర్ణయాలు

మహిళా ఉద్యోగులకు సంబంధించి సైన్యానికి అనుబంధంగా పనిచేసే మిలటరీ నర్సింగ్ సర్వీసెస్‌లో తీసుకొచ్చిన నిబంధనలులింగవివక్షతను ఎత్తిచూపుతున్నాయి. వివాహం చేసుకున్న మహిళలను ఉద్యోగాలనుంచి తొలగించాలన్నది ఆ నిబంధనల సారాంశం. ఇవి రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు సైన్యం తీర్పుపైఅసంతృప్తి వ్యక్తం చేస్తూ ఉత్తర్వుల్లో వ్యాఖ్యానించింది. లింగ ప్రధానమైన పక్షపాతాల ప్రాతిపదికన చట్టాలు, నిబంధనలు రూపొందించడం రాజ్యాంగపరంగా యోగ్యం కాదని స్పష్టం చేసింది. మిలటరీ నర్సింగ్ సర్వీసులో ఒక మహిళా ఆఫీసర్ హక్కులను పరిరక్షిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఆమె వివాహం చేసుకుంటోందన్న కారణంగా ఆమెను విధుల నుండి తొలగించారు. ఆమెకు రూ. 60 లక్షల నష్టపరిహారంగా చెల్లించాలని కోర్టు బెంచి ఆదేశించింది. ఆమెను తొలగించడం తప్పు, అక్రమం అని కోర్టు స్పష్టం చేసింది.

-చల్లా చంద్రశేఖర్ రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### నిపుణుల్ని నియమించాలి

నిత్యం వేలాదిమంది ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రులకు వస్తున్నా, ఉచిత వైద్యం అరకొరగానే అందుతుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో పలు చోట్ల అత్యాధునిక వైద్య పరికరాలున్నా, పూర్తి స్థాయిలో వినియోగించడంలేదు. లక్షలు వ్యయం చేసి కొనుగోలు చేసినా, పరికరాలను ఉపయోగించే నిపుణులు లేక నిరుపయోగంగా మారుతున్నాయి. కొన్నింటికి నెలలైనా మరమ్మతులు జరగడం లేదు. ఉచితవైద్యం లక్ష్యంనెరవేరటానికి మరమ్మతులు జరిపించాలి. నిపుణుల్ని నియమించాలి.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

### సోషల్ మీడియా కొత్త పుంతలు

ఎంతోమంది సోషల్ మీడియా వేదికగా కొత్తపుంతలు తొక్కుతున్నా టెక్నాలజీని వ్యాపారాభివృద్ధికి, తన టాలెంట్‌ను గుర్తింపు తెచ్చుకోవడానికి సక్రమంగా వినియోగించుకుని ఉన్నత శిఖరాలకు చేరుతున్నారు. కానీఇప్పుడది అసహనపు అంచులు దాటి, క్రూరత్వపు కోరలు చాచి నచ్చని వ్యక్తులను వేధించేందుకు, రాజకీయాల్లోను, సినిమారంగంలోను ఉన్న మహిళలను, పురుషులను అసభ్యపు మాటలతోను, అభ్యంతరకర క్రియేషన్లతోను వ్యక్తిగతంగా ట్రోల్ చేస్తూ పైశాచికానందం పొందేందుకు సాధనంగా మార్చుకున్నారు. శుష్క వాగ్దానాలతో శూన్య హస్తాలతో ప్రజలను మభ్యపెడుతున్నారు.

-జోస్యుల వేణుగోపాల్, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# గుంటూరు వార్త

## పేట విద్యుత్‌కార్యాలయంలో ఏసిబి దాడి

### లంచం తీసుకుంటుండగా పట్టుబడ్డ రూరల్ ఎఇ ప్రకాష్‌రావు నాయక్

చిలకలూరిపేట, ఫిబ్రవరి21,ప్రభాతవార్త: పట్టణంలోని ఏపిసిపిడిసిఎల్ కార్యాలయంపై బుధవారం ఏసిబి అధికారులు మెరుపుదాడి చేశారు. దాడిలో రూరల్ ఎఈ గా పనిచేస్తున్న ప్రకాష్‌రావు నాయక్‌ను లంచం తీసుకుంటుండగా కాపుకాసి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి అధికారులు ఏసిబి అడిషనల్ ఎస్పీ మహేంద్రమత్తే, డిఎస్పీ సత్యానందంలు మాట్లాడుతూ మండలంలోని కమ్మవారి పాలెం గ్రామానికి చెందిన నిరుపేద రైతు అనిల్‌కుమార్ వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కొరకు దరఖాస్తు చేసుకున్నారని, సదరు కనెక్షన్ మంజూరు చేయాలంటే రూ55వేలు లంచంగా ఇవ్వాలని రూరల్ ఎఈ డిమాండ్ చేశారని బాధితుడు తెలిపాడని అన్నారు. బాధితుడు గుంటూరుజిల్లా ఏసిబి అధికారులను సంప్రదించి సమాచారాన్ని తెలియ చేయడంతో బుధవారం వలపన్ని లంచం తీసుకుంటున్న ఎఈని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.



## 'మేడ్' క్యాలెండర్ ఆవిష్కరణ



గుంటూరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : నగరంలోని బాలయోగి గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త పద్మజ ను "మేడ్" రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ కలిసి గురుకులాల్లో ఉన్న మేడ్ సభ్యులైన ఉద్యోగస్తుల సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిందిగా విజ్ఞప్తిచేశారు.ఆ సందర్భంలో ఆమె సానుకూలంగా స్పందించి తన దృష్టికి వచ్చిన సమస్యలు అన్ని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మేడ్ క్యాలెండర్ ఆవిష్కరించారు.కార్యక్రమంలో యడ్లపూడి పాఠశాల ప్రిన్సిపాల్ ప్రమీల,మేడ్ నగర అధ్యక్ష కార్యదర్శులు రావెల నల్లయ్య,బండెల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో గుంటూరుకు ద్వితీయస్థానం

గుంటూరు స్పోర్ట్స్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : రాజమండ్రిలో జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో గుంటూరుకు ద్వితీయ స్థానం లభించింది.గత నాలుగురోజులుగా జరిగిన ఈ పోటీల్లో 40+ విభాగంలో ఈస్ట్ గోదావరికి చెందిన రామ్మోహన్,రామకృష్ణల జట్టు ప్రథమస్థానం సాధించగా,గుంటూరుకు చెందిన రాము,సతీష్‌ద్వయ జట్టు ద్వితీయస్థానంలో సిల్వర్ మెడల్ సాధించి పలువురి మన్ననలు పొందారు. 40+ మహిళల విభాగంలో వైజాగ్ ప్రథమస్థానం



సాధించగా,గుంటూరు కు చెందిన జాష్టి సౌజన్య ద్వితీయస్థానంలో సిల్వర్‌మెడల్ సాధించడం విశేషం,విజేతలకు ఎమ్మెల్సీ ,రాష్ట్ర బ్యాట్మింటన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఇందుకూరి రఘురాజు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా బ్యాట్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు రాయపాటి రంగబాబు,కార్యదర్శి దామచర్ల శ్రీనివాసరావు,సంపత్‌కుమార్,బచ్చు రమేష్,ఎం.వేంటేశ్వరరావు గెలుపొంది రాము,సతీష్,సౌజన్యలను అభినందించారు.గత మూడేళ్ళుగా మాస్టర్స్ పోటీల్లో రాణించడం గుంటూరుకు ఎంతో గర్వకారణం అని కొనియాడారు.అభినందించిన వారిలో సీనియర్ క్రీడాకారులు అంకయ్య,డాక్టర్ రాజేష్,గోలి శ్రీనివాసరావు,భాస్కర్,మురళీరాజు,తదితరులు ఉన్నారు.

## 'గుంటూరులో మంచినీటి సరఫరా వ్యవస్థ దారుణం '

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : ప్రభుత్వ నిర్లక్ష్యానికి గుంటూరులో సామాన్యులు బలవుతున్నారని, గుక్కెడు నీళ్ళు వారి పాలిట మృత్యుపాశాలవుతున్నాయని ముగ్గురు మృతి చెందినా, రెండువందల మంది ఆస్పత్రి పాలైనా మంచినీటి సరఫరా లోపాలను సరిచేయడంలేదని అవగాహన సంస్థ సభ్యుల సమావేశం ఖండించింది.సంస్థకార్యాలయంలో మంచినీటి పైప్‌లైన్ వ్యవస్థ అస్తవ్యస్థం




అంశంపై సంస్థ సభ్యులు మాట్లాడారు.సమావేశంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నాళ్ళనుంచో గుంటూరు నగరంలోని మంచినీటి పైప్‌లైన్ వ్యవస్థ లోపభూయిష్టంగా ఉందని,పాతగుంటూరు,శారదా కాలనీ వంటి అనేక ప్రాంతాలకు కలుషిత జలాలు సరఫరా అవుతునా న్న అధికారులు నిర్లక్ష్యంగా చూసి చూడనట్లుగా ఉంటున్నారన్నారు.విశ్రాంత ప్రధానోద్యాయులు ఆర్.వి.సింగరయ్య మాట్లాడుతూ గుంటూరు నగరంలో డయేరియా బాధితులు రోజురోజుకి పెరుగుతున్నారని,వాంతులు విరోచనాలతో ప్రైవేటు ఆస్పత్రుల్లో చేరుతున్నారని అధికారులు ఇప్పటికైనా ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు.సమావేశంలో సీనియర్ సిటిజన్స్ నాయకులు,ఆర్.వెంకటరత్నం ఉపాధ్యాయులు సత్యానారాయణ తదితరులు ప్రసంగించారు.

## అంగరంగ వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : స్థానిక బ్రాడీపేట ఓంకారక్షేత్రం పాలకమండలి కార్యదర్శి నంబూరు శ్రీమన్నారాయణమూర్తి,వారి కార్యవర్గం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 90వ శ్రీరామనామా సప్తాహ మహోత్సవాల్లో భాగంగా బుధవారం ఉదయం



నిత్యపూజలు,శ్రీరామపట్టాభిషేకం మహోత్సవ సందర్భంగా సీతారామ లక్ష్మణ,ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేకాలంకరణలు చేసి విశేషపూజలు నిర్వహించారు.ఆలయ నిర్వాహకులు,పూజల్లో పాల్గొన్న దంపతులు శ్రీరామ పాదుకలను తలపై ఉంచి ఆలయప్రదక్షిణ చేశారు.అనంతరం శాంతిహోమం పూర్ణాహుతి,తీర్థప్రసాద వితరణ జరిగింది.కార్యక్రమంలో విశేషంగా పాల్గొన్న భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.సాయంత్రం శ్రీ సీతారామ పరివారంతో బ్రాడీపేట పురవీధుల్లో జరిగిన నగరోత్సవంతో 90వ శ్రీరామనామ సప్తాహ మహోత్సవాలు సుసంపన్నమైయ్యాయి.





**పాత్రికేయులపై దాడి అరాచకం:** -పాత్రికేయులపై దాడికి నిరసనగా బుధవారం గుంటూరులో జర్నలిస్టుల ర్యాలీలో పాల్గొన్న గుంటూరు తూర్పు తెదేపా ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్, కన్నా, నక్కా ఆనంద్‌బాబు, తదితరులు (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## దేశాభివృద్ధికి భాషా సంస్కృతుల అభివృద్ధి దోహదం

### --ఏఎన్‌యు ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్

### --ఏఎన్‌యు లో ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : దేశాభివృద్ధి ఆయా భాసా సంస్కృతులపై ఆధారపడి ఉంటుందని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ అన్నారు.తెలుగు,సంస్కృత అకాడమీలు సంయుక్తంగా బుధవారం విశ్వవిద్యాలయంలోని వేణుగోపాల్ రెడ్డి సెమినార్ హాల్లో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని అట్టహాసంగా




నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ హాజరై తెలుగుభాష ఔన్నత్యాన్ని వివరించారు.తెలుగు భాషను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు.తెలుగు సంస్కృత అకాడమీ నిర్వహిస్తున్న ఈ భాషా దినోత్సవానికి విశ్వవిద్యాలయం వేదిక కావడం హర్షణీయమన్నారు.భాష ఎంతో విలువైందని సమాజంలో మానవీయ విలువలను భాషా సంస్కృతులతో పెంపొందించవచ్చని పేర్కొన్నారు.విజయవాడ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ తెలుగు సంస్కృత భాషలు ఎంతో గొప్పవని అన్నారు.ఈ భాషలకు మరణం లేదని భవిష్యత్ తరాలు భాషా సంస్కృతులను అధ్యాయనం చేసి పురోభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు.ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు సంస్కృత భాషలకు రాష్ట్రప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,ఇందుకుగాను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కి ధన్యవాదాలు తెలియజేశారు.తెలుగు సంస్కృత భాష అకాడమీ చైర్మన్ డాక్టర్ నందమూరి లక్ష్మీపార్వతి మాటాల్లడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌లో తెలుగు సంస్కృత భాషల అభివృద్ధికి ముఖ్యమంత్రి తోడ్పాటు అందిస్తున్నారని పేర్కొన్నారు.భాషల అభివృద్ధి పరంపరను కొనసాగించే క్రమంలో భాషా పండితులను,భాషల అభివృద్ధికి కృషిచేసిన అధ్యాపకులను సన్మానించుకొని గౌరవించడం అకాడమీ బాధ్యతగా పేర్కొనా న్నరు.ఇలాంటి కార్యక్రమాల నిర్వహణకు విశ్వవిద్యాలయం అందిస్తున్న తోడ్పాటు పట్ల హర్షం వ్యక్తంచేసి ఉపకులపతి రాజశేఖర్‌కు ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో అకాడమీ సంచాలకులు వి.రామకృష్ణ,విశ్వవిద్యాలయ రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ,అధ్యాపకులు,ఉద్యోగులు పాల్గొన్నారు.అనంతరం భాషా పండితులకు సన్మానం చేశారు.

**--సన్మాన గ్రహీతలు :** డాక్టర్ పెరుగు రామకృష్ణ,పింగళి వెంకటకృషా ్ణరావు,డాక్టర్ జంధ్యాల పరదేశిబాబు,పి.వెంకటేశ్వరరావు,భవిరి రవి,గీతానంద సుబ్బారావు పొక్కూలూరి, పుష్పాల సూర్యకుమారి,కానుకొల్లు బాలకృష ్ణ,వలివేటి వెంకట శివరామకృష్ణమూర్తి,ఏమినేని వెంకటరమణ, డిఎస్వీ ప్రసాదబాబు,మేకల కోటేశ్వరరావు,కందుకూరి వెంకట సత్యబ్రహ్మాచార్య,అన్నవరపు బ్రహ్మయ్య,సునీత అంకంరాజు,నాగరాజు,దండిభట్ల దత్తాత్రేయ శర్మ,డాక్టర్ అంకం దుర్గా సుందరి ఉన్నారు.

## 23న సిటీలో నీటి సరఫరాకు అంతరాయం

గుంటూరు నగరపాలక సంస్థ, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : నగరంలో తక్కెళ్ళపాడు హెడ్ వాటర్ వర్క్స్‌లోని 45ఎంఎల్డీ ఫిల్టరేషన్ ప్లాంట్‌ను వార్షిక మరమ్మత్తుల నిమిత్తం ఈనెల 23న నిలుపుదల చేయడం జరుగుతుందని నగరపాలక సంస్థ ఎస్ఈ సుందరరామిరెడ్డి బుధవారం తెలిపారు.శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం ఉదయం వరకు గుంటూరు నగరంలోని రాజీవ్ గాంధీనగర్,వసంతరాయపురం,హనుమయ్యనగర్,నెహ్రూనగర్,శారదాకాలనీ,రిజర్వాయర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు పాక్షికంగా అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

## 'విద్యార్థులకు క్రమశిక్షణతోనే ఉజ్వల భవిష్యత్తు'

గుంటూరు విద్య, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : విద్యార్థులు విద్యాభ్యాస కాలంలో సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ అకడమిక్ అంశాలపై దృష్టి సారించి,క్రమశిక్షణతోనే చదువుకుంటే తప్పకుండా ఆ విద్యార్థులు విద్యాభివృద్ధి సాదించగలరని ఇంటర్మీడియట్ బోర్డు గుంటూరు ఆర్ఐఓ,జికె జుబేర్ అన్నారు.గుంటూరులోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల 27వ వార్షికోత్సవ వేడుకలు కళాశాల ప్రాంగణంలో బుధవారం జరిగాయి.వేడుకలకు ప్రత్యేక గౌరవాతిధులుగా జుబేర్



విచ్చేసి మాట్లాడారు.గుంటూరు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల్లో నిష్ణాతులైన అధ్యాపకులు ఉన్నారని వారి కృషి ఫలితంగా ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రగతిని ఫలితాలను సాధిస్తున్నారని ఈ సందర్భంగా అభినందించారు.వేమూరు జిల్లా పరిషత్ హైస్కూల్ అసిస్టెంట్ కె.హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో చదివి అత్యుత్తమ స్థాయికి ఎదగాలని సూచించారు.టీచర్ సాయి సరస్వతి మాట్లాడుతూ విద్యారు ్థలు పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ జి.సునీత మాటా్లడుతూ మా కళాశాల నుంచి ప్రతి ఏడాది కూడా ఇంటర్ ఫలితాల్లో ఆణిముత్యాలు అతు య్నత ఉతీ్ణర్త శాతంతో రాష్ట్రస్థాయిలోనే ప్రథమ స్థానంలో నిలుస్తున్నారని ఇది మాకెంతో సంతోషాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు.అకడమిక్ అంశాలతోపాటు వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిధుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా బాలికలు ప్రదరి ్శంచిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిధులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## 'దళిత సాహిత్యం విస్తృతం కావాలి'

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : సమాజ పురోగతిలో దళిత సాహిత్యానికి ప్రత్యేకస్థానం ఉంటుందని ఆ సాహిత్యం విస్తృతం కావాల్సిన అవసరం ఎంతైన ఉందని విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చల్లపల్లి స్వరూపరాణి అన్నారు. విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ డాక్టర్ అంబేడ్కర్ చైర్ ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న అంబేడ్కర్ ఆలోచన విధానం ఆర్థిక అభివృద్ధి దేశ నిర్మాణం అనే జాతీయ సదస్సు బుధవారంతో ముగిసింది.ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న స్వరూపరాణి మాట్లాడుతూ నేటి రోజుల్లో యువత సాహిత్యం పై మక్కువ చూపాలని పిలుపునిచ్చారు.



విశాఖ శారదా పీఠంలో రాజశ్యామల అమ్మవారి యాగం,పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కి స్వాగతం పలికిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి.విశాఖ జిల్లాఇన్‌చార్జి మంత్రి విడదల రజనీ (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## రాష్ట్రంలో అరాచక పాలన: జీవి

వినుకొండ,ఫిబ్రవరి21,ప్రభాతవార్త: తెలుగు రైతు సంఘం అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిపై జరిగిన దాడి హత్యాయత్నాన్ని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు ఖండించారు. బుధవారం తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీ.వీ మాట్లాడారు. ఈ ఘటనలో వైసిపి కుట్రదారులు ఉన్నారని ఆరోపించారు. పోలీసులు సమగ్ర విచారణ చేపట్టి నిందితులను కఠినంగా



శిక్షించాలని డిమాండ్ చేశారు. జగన్ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా దాడులు, పత్రిక స్వేచ్ఛకు భంగం కలుగుతుందన్నారు. అవినీతిని ప్రశ్నించే విలేకరులపై వైకాపా భౌతిక దాడులు చేయడం అప్రజాస్వామికమన్నారు. వినుకొండలో ఎమ్మెల్యే బొల్లా రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తున్నారని ధ్వజమెత్తారు. తెదేపా బ్యానర్లు చింపడం, తెదేపా హయాంలో జరిగిన అభివృద్ధి శిలాఫలాలను ధ్వంసం చేయడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. 100 పడకల ఆసుపత్రి, వరికపూడిశెల ప్రాజెక్టు పూర్తి చేస్తామంటూ ప్రజలకు ఉత్తుత్తి మాటలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ప్రజలు బొల్లాకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో నాయకులు నాగేశ్వరరావు, షమీం, సుబ్బారావు, పత్తి పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## వారాహి సహిత శత చండీ కదళీ యాగం

గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : ఈనెల 29వ తేది నుంచి మార్చి 2వ తేది వరకు శ్రీశ్రీశ్రీ సప్తమాతృక పరిహార శ్రీ వారాహి శక్తిపీఠం తిరుచానూరు తిరుపతి మరియు శ్రీశ్రీశ్రీ సప్త కన్యక శక్తిపీఠం లక్ష్మీపురం వారి సంయుక్తాధ్వర్యంలో విజయవాడ తాడిగడపలోని అనుమోలు గార్డెన్స్‌లో లోక కళ్యాణార్థం రాష్ట్రస్థాయి శ్రీ వారాహి సహిత శతచండీ కదళీ యాగం అశేష జనభక్తి ప్రపత్తుల నడుమ వైభవంగా నిర్వహిస్తున్నట్లు శ్రీ ఆదివారాహి శక్తి టెంపుల్ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ మహారుద్రసా ్వమి పేర్కొన్నారు.స్థానిక అరండల్‌పేటలో ఏర్పాటుచేసిన భక్తుల సమావేశంలో



పీఠాధిపతులు రుద్రస్వామి మాట్లాడుతూ 29వ తేది వేకువ జాము నుండి రోజంతా వివిధ పూజా క్రతువులతోపాటు 108హోమ కుండాలతో శ్రీ వారాహి సహిత శత చండీ కదళీ యాగం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.వారాహి,చండీ,కదళీ హోమాలన్ని ఒకే ప్రాంగణంలో మూడు రోజుల పాటు నిర్వహించడం దా ్వరా ఈ మహోన్నత యాగం ద్వారా రాష్ట్రం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ప్రజలంతా సుభ సంతోషాలతో ఆయురారోగ్యాలతో మెలగాలనే సదుదే ్ధశ్యంతో లోకకళ్యాణార్థం ఈ మహా యాగాల క్రతువు జరుపుతున్నట్లు తెలిపారు.భక్తులు విశేషంగా పాల్గొని యాగఫలాలు పొంది శ్రీవారాహి,చండి,ఆంజనేయస్వామి వార్ల కృపకు పాత్రులు కాగలరని శ్రీశ్రీశ్రీ మహారుద్ర స్వామి తెలియజేశారు.ఆహ్వాన పత్రికల ఆవిష్కణలో జిల్లా కోఆర్డినేటర్ దుద్దుకూరి లక్ష్మీపార్వతి,నర్రా పద్మావతి నారాయణ,డాక్టర్ సంఘమిత్ర,భాను,శ్రీకాంత్,రామకృష ్ణ తదితరులు పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల ప్రత్యేక పుస్తకావిష్కరణ

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : వర్సిటీ సోషియాలజీ,సోషల్ వర్క్ విభాగ అధ్యాపకులు ఆచార్య కొలుసు ధనలక్ష్మీ,రచయిత,సంపాదకులుగా, శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ ఆచార్యులు జి.వెంకటరమణ,ఎస్వీ యూనివర్సిటీ అధ్యాపకులు ఆచార్య డి.సాయి సుజాత,నాగార్జున యూనివర్సిటీ సోషియాలజీ,సోషల్‌వర్క్ విభాగాధిపతి ఆచార్య



వి.వెంకటేశ్వర్లు,సామాజిక శాస్త్రాల డీన్ ఆచార్య ఎం.త్రిమూర్తిరావు,రచయితలుగా రచించిన భారతీయ సమాజం అనే పోటీ పరీక్షల పుస్తకాన్ని ఉపకులపతి ఆచార్య పట్టేటి రాజశేఖర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ ఇలాంటి పుస్తకాలు మరెన్నో విద్యార్థులకు ఉపయోగపడేలా రచనలను తీసుకురావాలని విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆచార్యులు ధనలక్ష్మీ,వెంకటేశ్వర్లు,త్రిమూర్తిరావు,విభాగం అధ్యాపకేతర సిబ్బంది,పరిశోధకులు,బి.కోటి,డాక్టర్ రాజశేఖర్,అవులయ్య,కృష్ణ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.ఈ ప్రత్యేక పోటీ పరీక్షల పుస్తకం తెలుగు మరియు సంస్కృత అకాడమీ సహకారంతో తీసుకొచ్చారు.

## మీడియాపై దాడి అమానుషం: మన్నవ మోహనకృష్ణ




గుంటూరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : జర్నలిస్టులపైనా, కర్నూలులో పత్రికా కార్యాలయంపైనా వైసిపీ మూకలు దాడికి నిరసనగా చేపట్టిన జర్నలిస్టు సంఘాలు,ప్రజా సంఘాలు నిర్వహించిన ర్యాలీలో పాల్గొని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,ఎన్టీఆర్ ట్రస్ట్ డైరెక్టర్ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపినేత మన్నవ మోహనకృష్ణ పాల్గొని జర్నలిస్టు సంఘాలకు మద్దతు తెలిపారు. మన్నవ మాట్లాడుతూ రాప్తాడులో జరిగిన వైసీపీ సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ శ్రీకృష్ణపై జరిగిన దాడి దారుణం అని మండిపడ్డారు. పత్రికా ప్రతినిధులపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడి చేసినట్లే అన్నారు.తీవ్రంగా గాయపడిన జర ్నలిస్టు శ్రీకృష్ణకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెపా ్పలని డిమాండ్‌చేశారు.దాడికి పాల్పడిన వారిని గుర్తించి కఠినచర్యలు తీసుకోవాలి,

## రాష్ట్రంలో రాక్షసపాలన: ప్రత్తిపాటి

చిలకలూరిపేట,ఫిబ్రవరి21,ప్రభాతవార్త: కర్నూలులో పత్రికా కార్యాలయంపై రౌడీమూకల రాళ్లదాడి రాష్ట్రంలో సాగుతున్న రాక్షసపాలనకు నిదర్శనం అని మాజీమంత్రి, రాష్ట టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. బుధవారం తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్నిరోజుల క్రితం గుంటూరు జిల్లాలో విలేకరిని బందించి చంపాలని చూశారని అన్నారు. అనంతపురంలో మీడియా ఫోటోగ్రాఫర్‌ను కొట్టి చంపబోయారని,ఈ రోజు కర్నూలులో నేరుగా పత్రికా ఆఫీసుకే వందలమంది అరాచక మూకలతో దండెత్తారని ప్రత్తిపాటి దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎలాంటి దారుణ పరిస్థితులు నెలకొన్నాయో శాంతిభద్రతలు ఎంతగా క్షీణించాయో చెప్పడానికి ఇంతకంటే ఉదాహరణలేం కావాలని ప్రత్తిపాటి ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం పోయి పాత్రికేయులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాత్రికేయులపై, పత్రికా, మీడియా కార్యాలయాలపై రౌడీలు, హంతకులు దండెత్తుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని మహిళా నాయకులు నిలదీశారు. మీడియాను అణచివేయాలనే జగన్ కుట్రలో భాగంగానే ఈ దాడులన్నీ కొనసాగుతున్నట్లు కనిపిస్తుందని ప్రత్తిపాటి ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రశ్నించే పత్రికలు, మీడియా సంస్థలు లేకుంటే రాష్ట్రాన్ని జగన్ ఎప్పుడో అమ్మివేసేవారని ప్రత్తిపాటి విమర్శించారు.



**ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ ఫోరమ్ ఖండన:**

కర్నూలులో పత్రికా కార్యాలయంపై అదేవిధంగా ఇటీవల అనంతపురం జిల్లా రాప్తాడులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సిద్ధం సభలో మీడియా కెమేరామెన్ శ్రీకృష్ణపై జరిగిన దాడిని ఉమ్మడి గుంటూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ ఫోరమ్ అధ్యక్షుడు దండా గోపి బుధవారం ఖండించారు. అదేవిధంగా చిలకలూరిపేట ఎపిజెఎఫ్ శాఖ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు, కార్యదర్శి మురికిపూడి ప్రసాద్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, సభ్యులు ఎబిఎన్ జగదీష్, ఆరాధ్యుల రామకృష్ణ, పోపూరి వేణు, జరుగుల శ్రీనివాసరావు, కిరణ్, కిషోర్ సాయి, కరిముల్లా, సిద్దిక్, పవన్ తదితరులు ఖండించారు. దాడిచేసిన నిందితులను ప్రభుత్వం పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్‌చేశారు.

## మీడియాపై దాడి హేయమైన చర్య : టిడిపి మహిళా నేతలు

చిలకలూరిపేట,ఫిబ్రవరి21,ప్రభాతవార్త: కర్నూలులో పత్రికా కార్యాలయంపై రౌడీ మూకల రాళ్లదాడి రాష్ట్రంలో సాగుతున్న రాక్షసపాలనకు నిదర్శమని టిడిపి మహిళా నేతలు ధ్వజమెత్తారు. బుధవారం టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొన్ని రోజుల క్రితం గుంటూరు జిల్లాలో విలేకరిని బంధించి చంపా లని చూశారని అన్నారు. అనంతపురంలో మీడియా ఫోటోగ్రాఫర్‌ను కొట్టి చంపబోయారని, ఈ రోజు కర్నూలులో నేరుగా పత్రికా ఆఫీసుకే వందలమంది అరాచక మూకలతో దండెత్తారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎలాంటి దారుణ పరిస్థితులు నెలకొన్నాయో శాంతిభద్రతలు ఎంతగా క్షీణించాయో చెప్పడానికి ఇంతకంటే ఉదాహరణలేం కావాలని వారు ప్రశ్నించారు. రాష్ట్ర తెలుగు మహిళా ప్రధానకార్యదర్శి జరీనా సుల్తానా,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అమరా రమాదేవి, ప్రధాన కార్యదర్శి పోపూరి లక్ష్మి, పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు అద్దంకి అనితాబాయి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయి పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థికసాయం

చిలకలూరిపేట,ఫిబ్రవరి21,ప్రభాతవార్త: పట్టణంలోని 23వ వార్డుకు చెందిన తుళ్లూరి శివ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు తుళ్లూరి శివను పరామర్శించారు. వారికి ప్రత్తిపాటి ఫౌండేషన్ ద్వారా బుధవారం రూ10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంచర్ల శ్రీనివాసరావు, గుడిపల్లి సాంబశివరావు, తెల్లబాటి మోహనకృష్ణ, కందుల రమణ, వార్డు కౌన్సిలర్ కంచర్ల కరుణ,కె రమేష్, మేకపోతుల బొల్లయ్య, నిమ్మకాయల ప్రసాద్, కె సుధాకర్, కె వెంకటేష్, మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సుభానీనగర్‌లో అర్ధరాత్రి దోపిడీ దొంగల భీభత్సం నగదు, బంగారం, వెండి అపహరణ

చిలకలూరిపేట,ఫిబ్రవరి21,ప్రభాతవార్త: పట్టణంలో సుభానినగర్‌లో ఉన్న ఓ ఇంటిలో మంగళవారం ఆర్ధరాత్రి దోపిడి దొంగలు భీభత్సం సృష్టించారు. పట్టణంలోని సుభానినగర్ లో జెండా చెట్టు ఎదురుగా ఉన్న పఠాన్ సుభాని ఇంటిలో ఆర్ధరాత్రి దోపిడి దొంగలు పడి దోచుకువెళ్లారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం సుభాని నగర్‌కు చెందిన పఠాన్ సుభాని మరియు కుటుంబసభ్యులు మంగళవారం సాయంత్రం విజయనగరంలోని ఉరుసు కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు. ఇది అదనుగా భావించిన దొంగలు అర్ధరాత్రి సమయంలో తలుపులు పగులకొట్టి నగదును, బంగారం, వెండి వస్తువులను దొంగిలించి పారిపోయారు. తెల్లవారుఝామున తలుపులు తెరిచి ఉండటాన్ని గమనించిన స్థానికులు ఇంట్లోకి వెళ్లి చూడగా ఇంటిలో కిందపడవేసిన సామాను,పగులగొట్టిన బీరువా కనిపించడంతో ఇంట్లో దొంగతనం జరిగినట్లు వారు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు హుటాహుటీన సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.





## బేకరీ షాపులో చోరీ

నాదెండ్ల,ఫిబ్రవరి21,ప్రభాతవార్త: మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న ఓ బేకరిషాపులో మంగళవారం రాత్రి దొంగతనం జరిగింది. వివరాల ప్రకారం మండలంలో ఉన్న బేకరిషాప్‌లో బేకరీ పై కప్పు తొలగించి దుకాణంలో ఉన్న నగదును దొంగలు తీసుకువెళ్లారు. ఈ విషయంపై బాధితులు పోలీసులకు పిర్యాదు చేయగా వారు స్పందించలేదని దుకాణం యజమాని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా మండలంలో గణపవరంలో ఉన్న దుకాణాలలో వరుసగా దొంగతనాలు జరుగుతుండటంతో వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వరుస దొంగతనాలపై పోలీసులు నిఘాపెట్టి దొంగతనాలకు పాల్పడుతున్న వారిని పట్టుకొని శిక్షించాలని స్థానికులు, వ్యాపారవర్గాల వారు కోరుతున్నారు.

## తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు 'మారెడ్డి'కి పరామర్శ



నాదెండ్ల,ఫిబ్రవరి21,ప్రభాతవార్త: ఒంగోలులోని కిమ్స్ ఆసుపత్రిలో జరిగిన దాడిలో గాయపడి ఒంగోలులోని రమేష్ హస్పటల్‌లో చికిత్స పొందుతున్న తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు మారెడ్డి శ్రీనివాసరెడ్డిని బుధవారం తెలుగురైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, పల్నాడు జిల్లా తెలుగు రైతు అధ్యక్షుడు మద్దూరి వీరారెడ్డిలు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.


## 'ఆక్రమించిన రోడ్డును తిరిగి ఇవ్వకపోతే ఉద్యమం ఉధృతం చేస్తాం'

చిలకలూరిపేట,ఫిబ్రవరి21,ప్రభాతవార్త: పట్టణంలోని గొర్రెలమండీ రోడ్డులో మంత్రి రజనీ కుటుంబీకులు సర్వేనెంబర్ 16/ఎ సర్వేనెంబర్‌లో రోడ్డును ఆక్రమించి గోడకట్టిన విషయంపై బాధితులు అందరూ ఒక సంఘంగా ఏర్పడి ఉద్యమం చేస్తున్న సంగతి విదితమే. బుధవారం మండీరోడ్డులో ఆక్రమించిన రహదారి వద్ద మున్సిపల్ కౌన్సిలర్ జాలాది సుబ్బారావు నాయకత్వంలో



బాధితులు పెద్దఎత్తున సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీల, ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ మంత్రి విడదల రజినీని చిలకలూరిపేట నియోజకవర్గ ప్రజలు ఆదరించి గెలిపించారని, ప్రజా సమస్యలు తీర్చవలసిన ప్రజా ప్రతినిధులు వారి కుటుంబసభ్యులే ప్రజలను సమస్యలలోకి నెట్టి వేలాదిమంది చిన్నా,చితక, బడుగు,బలహీన వర్గాల భవిష్యత్‌కు అవరోధంగా మారటం దురదృష్టకరమని అన్నారు. వివిధ రాజకీయపార్టీల నేతలు, వైఎస్ఆర్‌సిపి కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, గొంటు శ్రీనివాసరెడ్డి, గడిపూడి దశరథరామయ్య, నాయుడు వాసు, మల్లెల శివనాగేశ్వరరావు, టిడిపి నాయకులు, దామర్ల మనోహర్, కోటా కిషోర్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, భైరా వెంకటకోటి,ఆరాధ్యుల రామకృష్ణ, తోట చినకాపు, నవతరం పార్టీ నాయకురాలు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## జిల్లాలో 74.6 శాతం పేదలందరికీ ఇళ్ల రిజిస్ట్రేషన్లు : కలెక్టర్



నరసరావుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : పల్నాడు జిల్లాలో పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమానికి సంబంధించి 74.6 శాతం రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. బుధవారం ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డులు, భూ రీ సర్వే తదితర అంశాలతో పాటు పేదలందరికీ ఇళ్ళు కార్యక్రమంపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా 87,169 రిజిస్ట్రేషన్లు జిల్లా లక్ష్యమని, దీనిలో 65014 రిజిస్ట్రేషన్లు పూర్తైనట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో వెనుకబడిన మండలాలు త్వరితగతిన రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని ఆదేశాలిచ్చారు. అదే విధంగా ఆయుష్మాన్ భారత్, ఇకెవైసి కార్యక్రమంలో భాగంగా జిల్లాకు మొత్తం 9,90,997 లక్ష్యంగా కాగా 6,69,210 పూర్తి చేయడం జరిగిందన్నారు. మిగిలినవాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశాలిచ్చారు. అదే విధంగా భూముల రీ సర్వే కార్యక్రమంలోనూ లక్ష్యాన్ని పూర్తి చేసే విధంగా అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ సూచించారు.

## వైకాపా ఎంపి అభ్యర్థి అనిల్‌కుమార్‌ను కలిసిన వైశ్య ప్రముఖులు



నరసరావుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎం.పి.అభ్యర్థి అనీల్‌కుమార్ యాదవ్‌ను బుధవారం పట్టణానికి చెందిన పలువురు వైశ్య ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిశారు. రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధి బత్తుల మురళీ ఈ సందర్భంగా ఎం.పి.అభ్యర్థి అనీల్‌కుమార్‌ను కలిసి ఆయనకు స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాతో అనీల్‌కుమార్‌ను బత్తుల మురళీ సత్కరించారు. ఈ సందర్భంగా బత్తుల మురళీ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేగానూ, మంత్రిగానూ, రాష్ట్ర ప్రముఖునిగా అనీల్‌కుమార్ సేవలందించారని తెలిపారు. పల్నాడు ప్రాంత ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారని, రాబోయే ఎన్నికల్లోనూ ఆయనకు అత్యధిక మెజార్టీ ఇస్తారని బత్తుల మురళీ తెలియజేశారు.

## భాజపా ఆధ్వర్యంలో 'ప్రజాపోరు'

నరసరావుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : బిజెపి ఆధ్వర్యంలో ప్రజాపోరు కార్యక్రమాన్ని బుధవారం పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌చార్జి రంగిశెట్టి రామకృష్ణ, ఇత్తడి కిరణ్, కామినేని హనుమంతరావు తదితరులు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా రంగిశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన జరుగుతుందన్నారు. కేంద్ర, ప్రభుత్వ



పథకాలను తమ పథకాలుగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తుందన్నారు. అందుకే ప్రపంచ దేశాలలో ఇండియా నెంబర్–1 గా కొనసాగుతుందని తెలిపారు. రాష్ట్రంలోనూ బిజెపి పార్టీ బలమైన శక్తిగా ఎదుగుతుందని రంగిశెట్టి రామకృష్ణ తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించండి : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం లింగంగుంట్ల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పటల్ డెవలప్‌మెంట్ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆసుపత్రికి వివిధ ప్రాంతాల నుండి వచ్చే రోగులకు మెరుగైన సేవలు, వారికి అవసరమైనటువంటి సౌకర్యాలు పూర్తి స్థాయిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి ఆదేశాలిచ్చారు. రోగులకు సంబంధించి వైద్య పరీక్షలను సకాలంలో వేగంగా ఖచ్చితత్వంతో నిర్వహించాలన్నారు. అదే విధంగా ఆయా జబ్బులకు సంబంధించి మందులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు కోరుతామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలిపారు. అత్యాధునిక వైద్య పరికరాలు, విలువైన వైద్యసేవలు ఆసుపత్రిలో ఉండే విధంగా చూసేందుకు అభివృద్ధి కమిటీ సభ్యులు తగిన విధంగా కృషి చేయాలని, సలహాలు, సూచనలు అందించాలని సూచించారు. ఆరోగ్యశ్రీ విభాగానికి సంబంధించి అవసరమైన కంప్యూటర్స్ కొనుగోలు వంటి వాటిపై చర్చించి ఆమోదించినట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వైద్యాధికారులు డాక్టర్ రంగారావు, డాక్టర్ మంత్రునాయక్, దుర్గాబాబు, విఎస్‌పి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

## వలంటీర్ల సేవలు వెలకట్టలేనివి :గోపిరెడ్డి

నరసరావుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : వాలంటీర్లు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో మండలంలోని వివిధ గ్రామాల్లో సేవలందిస్తున్న వాలంటీర్లకు వందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. వాలంటీర్లకు సేవా మిత్ర అవార్డులను అందజేశారు. వారిని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రజల చెంతకు ప్రతి సంక్షేమ పథకాన్ని అంకితభావంతో గడపగడపకు వాలంటీర్లు అందిస్తున్నారని తెలిపారు. వాలంటీర్లే ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులని తెలిపారు. వాలంటీర్లు అంటే ప్రతిపక్షాలకు భయమన్నారు. మండల పరిధిలో 501 మందికి సేవామిత్ర అవార్డులను అందిస్తున్నామన్నారు. వరుసగా నాల్గవ ఏడాది వాలంటీర్లకు వందనం మహోత్సవ కార్యక్రమం జరగడం సంతోషంగా ఉందన్నారు. గ్రామ, వార్డు వాలంటీర్ సేవలతో పేద ప్రజలు మెరుగైన పథకాలను అందుకోగల్గుతున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పార్టీ కన్నా మిన్నగా వాలంటీర్లపైనే ఎక్కువ నమ్మకం ఉంచారని తెలిపారు. మండలంలోని ఐదుగురికి సేవారత్నాలతో పాటు ఇరువురు వాలంటీర్లకు వజ్రా అవార్డులను ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటివరకు సంక్షేమ పథకాలు మధ్య అధికారులు, దళారీలు అందిస్తుంటే నేరుగా వాలంటీర్లు ప్రజలకు వాటిని అందిస్తున్నారని, సేవామిత్రకు రూ.15 వేలు, సేవా రత్నకు రూ.30 వేలు, సేవా వజ్రాకు రూ.45 వేలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సూచించిన విధంగా వాలంటీర్లు ప్రజలకు సన్నిహితంగా ఉండి తిరిగి ప్రభుత్వాన్ని గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మూరబోయిన శ్రీనివాసరావు, మండలస్థాయి అధికారులు, గ్రామ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.



## బాల్యవివాహాల నియంత్రణపై అవగాహన



నూజెండ్ల,ఫిబ్రవరి21,ప్రభాతవార్త: బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల పుట్టే పిల్లలకు అనేక ఇబ్బందులు తలెత్తుతాని సిడిపివో అనురాధ పేర్కొన్నారు. మండలకేంద్రమైన నూజెండ్ల కేజీబీవీ పాఠశాల నందు బాల్యవివాహాలపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమని పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వివాహానికి బాలికకు 18, బాలురకు 21 ఏళ్ళ వయస్సు నిండి ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు విన్యాసమ్మ, నాగరాజుకుమారి, కార్యకర్తలు, పద్మ, అనురాధ, వాణి, ప్రసన్న, ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలకు 'మల్లెల'కు ఆహ్వానం



చిలకలూరిపేట,ఫిబ్రవరి21,ప్రభాతవార్త: పట్టణంలోని పాటిమీద గల వెంకటాచారినగర్‌లో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం 9వ వార్షికోత్సవానికి హాజరు కావలసినదిగా వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడును కమిటి సభ్యులు కోరారు. బుధవారం మల్లెల రాజేష్‌నాయుడును ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికతో పాటు శ్రీ వేంకటేశ్వరస్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి ఆహ్వానించారు. ఈనెల 25,26,27 తేదీలలో దేవస్థాన వార్షికోత్సవాలు జరుగుతాయని కమిటి సభ్యులు తెలిపారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



చిలకలూరిపేట,ఫిబ్రవరి21,ప్రభాతవార్త: పట్టణంలోని వైసిపి కార్యాలయంలో బుధవారం వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పలువురికి అందచేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా రాజేష్‌నాయుడు మాట్లాడుతూ వ్యాధుల బారినపడి, చికిత్సకు నోచుకోలేని నిరుపేదల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధితో అండగా నిలుస్తుందని తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఎంతోమంది పేద, మధ్య తరగతి ప్రజలు లబ్ది పొందుతున్నారని, ముఖ్యమంత్రి సహాయనిధి వారికి మరింత బాసటగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల వైసిపి అధ్యక్షులు గొంటు శ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ బిట్రా రాజేంద్ర, సింగరేసు పోలయ్య, రంజిత్, కస్నానాయక్, కేతావత్ తులసీబాయి, శివ, విడదల పెద్దవిష్ణు, ఉప్పరపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు లక్ష్మినారాయణ, మూసా తదితరులు పాల్గొన్నారు.

## బాధితులను పరామర్శించిన డాక్టర్ అరవింద్‌బాబు



నరసరావుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : పట్టణంలోని ఓ ప్రైవేట్ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న బాలికను టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలపాడు గ్రామంలో గ్రామానికి చెందిన వాలంటీర్ వేధింపుల కారణంగానే బాలిక ఆత్మహత్యాయత్నం చేసిందన్నారు. గతంలోనే ఈ వ్యవహారంపై సదరు యువకుని తల్లిదండ్రులకు బాలిక తరపు వారు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయితే వేధింపులు ఆగకపోవడంతో ఈ పరిస్థితి వచ్చిందన్నారు. గతంలో బాలికకు కళాశాలలో సీటు వచ్చినా పంపేందుకు కుటుంబసభ్యులు బయపడ్డారని తెలిపారు. తక్షణమే నిందితుడిని అరెస్ట్ చేసి శిక్షించాలని డాక్టర్ అరవింద్‌బాబుతో పాటు టిడిపి నాయకులు పులిమి రామిరెడ్డి, చెన్నుపాటి నాగేశ్వరరావు, కడియం కోటి సుబ్బారావు, సీతా రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

## దళితగర్జన సభను విజయవంతం చేయాలి : డాక్టర్ చదలవాడ

ఆదివారం నిర్వహించనున్న దళితగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు. ఆదివారం జరగబోయే దళిత గర్జన కార్యక్రమానికి ఎస్సీ నాయకులు తరలి రావాలన్నారు. దళితగర్జన సభ ఏర్పాట్లపై స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వం ఎస్సీ కార్పోరేషన్ నిధులను పక్కదారి పట్టించిందన్నారు. ఎంతో మంది దళిత వైద్యులను, అధికారులను వేధించారని తెలిపారు. అవమానకరంగా మాట్లాడారని ఆరోపించారు. దళితులకు సంబంధించిన 27 సంక్షేమ పథకాలను రద్దు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అరవింద్‌బాబుతో పాటు కొట్టాకిరణ్, కుంపటి రవి, మొండితోక రామారావు తదితరులు పాల్గొన్నారు.

## 'మార్పు కావాలి...కాంగ్రెస్ రావాలి'



నరసరావుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : మార్పు కావాలి...కాంగ్రెస్ రావాలంటూ పల్నాడు జిల్లాలో ర్యాలీ కార్యక్రమాలను ఇన్‌ఛార్జి అట్లూరి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ దివంగత సిఎం వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముద్దుబిడ్డ వై.ఎస్.షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవాన్ని సాధిస్తుందన్నారు. కాంగ్రెస్ గెలిస్తేనే పేదలకు మంచి జరుగుతుందన్నారు. రాష్ట్రం అంతటా కాంగ్రెస్‌కు ఈ ఎన్నికల్లో ఉత్సాహం వచ్చాయన్నారు. రాష్ట్రంలోని వైకాపా, తెలుగుదేశం పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వై.ఎస్.షర్మిల చేస్తున్న పోరాటానికి రైతులు, యువత, మహిళలు, అన్నివర్గాల ప్రజలు తమ మద్దతును ప్రకటిస్తున్నారని తెలిపారు. అధికారపార్టీ అరాచకాలను సహించబోమని అట్లూరి విజయ్‌కుమార్ బైక్ ర్యాలీ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్.నాగూర్‌బాషా, బత్తుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



నరసరావుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీనాథ సాహితీ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక కస్తూరిబాయి బాలికా విద్యాలయంలో విద్యార్థినులకు పోటీలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రమీల అధ్యక్షత వహించారు. నిర్వాహకులు స్వర్ణ చిన్నరామిరెడ్డి, బత్తుల మురళీ, అరుణ, రమణ, ఈవూరి వెంకటరెడ్డి, చలమారెడ్డి, వేమన మహేష్ పాల్గొని సందేశాలను, తెలుగుభాష ప్రాధాన్యతను తెలియజేశారు. మాతృభాష ప్రాధాన్యతపై తెలుగు గేయాలను, వకృత్వ పోటీలను, పాటలను, నృత్య ప్రదర్శనలను ఈ కార్యక్రమంలో నిర్వహించారు. తెలుగుభాష గొప్పతనాన్ని వక్తలు తెలియజేసి విజేతలకు సర్టిఫికెట్లు, ప్రశంసాపత్రాలను అందజేశారు.


## స్టేడియం పేరుతో నిధులు స్వాహాచేసిన 'బొల్లా': జీవి ఆరోపణ

వినుకొండ,ఫిబ్రవరి21,ప్రభాతవార్త: ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు అధికారం అడ్డుపెట్టుకొని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలెజి వద్ద స్టేడియం ఏర్పాటు చేస్తామని స్థలాన్ని ఆక్రమించుకొని భారీ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆరోపించారు. స్టేడియం పేరిట జరిగిన నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలని




డిమాండ్ చేస్తూ టిడిపి–జనసేన ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ స్టేడియాన్ని స్థలం కేటాయింపు అనుమతులు లేకుండా రూ. 1.80 కోట్లు ప్రజాధనాన్ని వృధా చేశారన్నారు. చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టి స్టేడియం అంటూ ఎమ్మెల్యే బొల్లా పేరు పెట్టుకోవడం సిగ్గు చేటన్నారు. పిచ్చిచెట్లు మొలిచి జీవాలు సంచరిస్తున్నాయని ఇదేనా స్టేడియం అని ప్రశ్నించారు. ప్రజలను మోసగించే బొల్లాకు గుణపాఠం చెప్తారన్నారు. తక్షణమే సమగ్ర విచారణ జరిపి ప్రజాధనాన్ని రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్‌ర్యాలీ



వినుకొండ,ఫిబ్రవరి21,ప్రభాతవార్త: ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్ షర్మిలారెడ్డి నాయకత్వంకు మద్దతుగా మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. రెడ్డినగర్, శివయ్య స్థూపం సెంటర్ మీదుగా ప్రధాన వీధుల్లో ఈ ర్యాలీ కొనసాగింది. నియోజకవర్గ ఇంచార్జి అట్లూరి విజయ్‌కమార్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే ఏపీ అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. కార్యక్రమంలో ఐదు మండలాల నాయకులు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చివరిదశకు చేరుకున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలి : ఆర్కే

మంగళగిరి, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ కార్యాలయంలో బుధవారం ఉదయం 10గంటలకు ఎమ్మెల్యే ఆర్కే,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.సమావేశంలో మంగళగిరి కార్పొరేషన్ పరిధిలో తుది దశకు చేరుకున్న పలు అభివృద్ధి పనుల గురించి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో చర్చించారు.తుది దశకు చేరుకున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని,ఎవరికి ఎటువంటి ఇబ్బందులున్నా తన దృష్టికి తీసుకురావాలని ఎట్టి పరిస్థితుల్లో అభివృద్ధి పనులు ఆగకూడదని కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులకు కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే ఆర్కే సూచనలు చేశారు.



## 'సచివాలయం ముట్టడి'కి కాంగ్రెస్ కార్యకర్తలు తరలి రావాలి

తాడేపల్లి, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : సచివాలయ ముట్టడి కార్యక్రమానికి గురువారం కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా తరలి వచ్చి జయప్రదం చేయాలని యువజన కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాయి సుధీర్ పిలుపునిచ్చారు.దగా డిఎస్సీ వద్దు..మెగా డిఎస్సీ వద్దు... అన్న నినాదంతో ఏపి సిసి అధ్యక్షురాలు షర్మిల ఆధ్వర్యంలో విజయవాడ నుంచి వెలగపూడి సచివాలయానికి నిరసన ర్యాలీగా వెళ్ళి అక్కడ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారని యువజన కాంగ్రెస్ మంగళగిరి నియోజకవర్గ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి తాయి సుధీర్ అన్నారు.ఈనెల 22వ తేదిన గురువారం జరగనున్న ఈ నిరసన కార్యక్రమానికి మంగళగిరి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.డిఎస్సీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి విడనాడే వరకు పోరాటం ఆగబోదని హెచ్చరించారు.నిరుద్యోగులను ఏపి ప్రభుత్వం చేసిన మోసాన్ని కాంగ్రెస్ పార్టీ తరపున విస్తృతంగా క్షేత్రస్థాయి నుండి ప్రజల్లోకి తీసుకెళ్తామని సుధీర్ స్పష్టం చేశారు.



# కిలో గంజాయి పట్టివేత

పొన్నూరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త: అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారినైనా కఠినంగా శిక్షిస్తామని పొన్నూరు రూరల్ సిఐ యాదల కోటేశ్వరరావు హెచ్చరించారు. రూరల్ సర్కిల్ పరిధిలోని చేబ్రోలు పోలీస్ స్టేషన్‌లో బుధవారం జరిగిన విలేకర్ల సమావేశంలో పలు అంశాలను వివరించారు. ఈ సందర్భంగా సిఐ కోటేశ్వరరావు మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాలకు బానిసై యువత తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచడంతోపాటు వారి కదలికలపై కూడా నిఘా ఉంచాలన్నారు. సులభమైన పద్ధతిలో డబ్బు సంపాదనకు అలవాటుపడ్డ కొంత మంది యువత గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తూ సొమ్ము చేసుకొంటున్నారన్నారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన గురు శెట్టి అనే వ్యక్తి అతని తల్లిదండ్రులతో కలిసి సుమారు రెండు సంవత్సరాల క్రితం చేబ్రోలు మండలానికి బ్రతుకు తెరువు కోసం వచ్చినట్లు చెప్పారు. ఇక్కడి లక్ష్మీ గోదావరి స్పిన్నింగ్ మిల్లులో పనిచేస్తున్నట్లు చెప్పారు. ఆ వ్యక్తి గంజాయి తాగుడుకు అలవాటుపడి, ఈ క్రమంలోనే అతనికి ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సోమనాథ్ అనే వ్యక్తి పరిచయమైనట్లు చెప్పారు. సోమనాథ్ అనే వ్యక్తికి కూడా గంజాయి అలవాటు ఉండడంతో ఇరువురు గంజాయి తాగడంతోపాటు ఒరిస్సా నుంచి గంజాయిని తెచ్చి స్పిన్నింగ్ మిల్లులో పనిచేస్తున్న వారికి విక్రయిస్తూ జీవితం సాగిస్తున్నారు. సోమనాథ్ అనే అతనం వారం రోజుల క్రితం తెచ్చిన గంజాయిని కొత్తరెడ్డిపాలెంలోని బాలకృష్ణకు ఇచ్చాడు. బాలకృష్ణ నుంచి గంజాయిని తీసుకొని ఆటోలో విక్రయించేందుకు వెళ్తుండగా పోలీసులకు ముందుగా వచ్చిన సమాచారం మేరకు రూరల్ సిఐ కోటేశ్వరరావు,ఎస్సై పరుచూరి మహేష్‌కుమార్‌లు సిబ్బందితో ఎన్ఆర్‌కే స్పిన్నింగ్ మిల్లు ఎదురు మెయిన్ రోడ్డుపై గురు శెట్టి పట్టుకొని అతని వద్ద నుంచి కిలో గంజాయిని, నేరానికి ఉపయోగించిన ఆటోను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ వివరించారు. ఈ కేసును ఛేధించడంలో ప్రతిభ కనబరచిన ఎస్సై మహేష్‌కుమార్, కానిస్టేబుళ్ళు జి.సుధీర్, పి.రామచంద్రారెడ్డి, ఎన్.ధర్మరాజు, పి.నాగరాజులను సిఐ అభినందించారు.



## ప్రభుత్వ పథకాలను అర్హులకు అందిస్తున్న వలంటీర్లు

### -వేమూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు

కొల్లూరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ చేరవేస్తున్న ఘనత వాలంటీర్లకే దక్కుతుందని వేమూరు నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం వాలంటీర్‌కు వందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా



అశోక్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న అత్యధిక పేదల కోసమే జగన్మోహనరెడ్డి నవరత్నాలను అమలు చేస్తున్నారన్నారు. గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయని విధంగా జగన్మోహనరెడ్డి సంక్షేమాన్ని పూర్తిస్థాయిలో అందిస్తున్నారన్నారు. జగన్మోహనరెడ్డి అమలు చేస్తున్న పథకాలు, వివిధరకాల సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తున్నాయన్నారు. వాలంటీర్ వ్యవస్థ, సచివాలయ వ్యవస్థలు అత్యంత ప్రతిభా వంతంగా పనిచేస్తున్నాయన్నారు. ఈ వ్యవస్థలను ఇతర రాష్ట్రాల్లో కూడా ఏర్పాటు చేసేందుకు ఆయా ప్రభుత్వాలు ఆలోచన చేస్తున్నాయన్నారు. అంటే జగన్మోహనరెడ్డి మంచి విజన్ వున్న ముఖ్యమంత్రి దేశం కొనియాడబడుతుందన్నారు. కరోనా సమయంలో వాలంటీర్ సేవలు అమూల్యమైనవన్నారు. వాలంటీర్లను సత్కరించుకోవడం ద్వారా వారిలో మరింత ఉత్సాహాన్ని పెంచడమేనన్నారు. జగన్మోహనరెడ్డి సేవ మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అని మూడు కేటగిరీలలో వాలంటీర్లను సేవలను గుర్తించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో కూడా జగన్మోహనరెడ్డిని అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ లక్ష్మీకుమారి, పంచాయితీ కార్యదర్శి బి.మల్లికార్జున్, ఎంపిపి కమ్మెల నాంచారమ్మ, వైస్ ఎంపిపి మురాల రాంబాబు, మాజీ ఎంపిపి పెరికల పద్మారావు, వైకాపా నాయకులు సూర్యదేవర రామకృష్ణ, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మహా సుదర్శన హోమం

బాపట్ల, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త: పట్టణంలోని చీలురోడ్డులో వేంచేసియున్న శ్రీ పాండురంగస్వామి దేవాలయంలో భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపైకి వేంచేపు చేసి తులసీదళ



సహిత పుష్పార్చన, మహిళలచే ఉచిత సామూహిక దీపలక్ష్మీపూజ నిర్వహించారు. శ్రీ లక్ష్మీ సుదర్శన హోమం నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని అగ్నిదేవునికి హోమద్రవ్యాలను సమర్పించి భక్తిప్రపత్తులు చాటుకొన్నారు. ఎమ్మెల్యే కోన రఘుపతి సతీమణి కోన రమాదేవి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రొంపిచర్ల కేశవాచార్యులు, మేడూరి వెంకటప్పలాచార్యులు, శ్రీనివాసుల విఘనసమూర్తి, కొల్లి ప్రసాద్‌స్వామి, పరాశరం రఘురామ్, పంగులూరి కౌండిన్య శర్మ, ఆలయ ధర్మకర్త మార్టూరి బదరీనారాయణ, జి.నీరజాదేవి, శ్రీ లలితా త్రిపుర సుందరీపీఠ వ్యవస్థాపకులు నెమలికంటి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

మాచర్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః మాచర్ల పట్టణ శివారులో ఆటో ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. ఆర్టీసీ గ్యారేజీ వద్ద మంగళవారం రాత్రి ఓ వ్యక్తి రోడ్డు దాటుతుండగా ఆటో ఢీకొంది. ఈ సంఘటనలో తీవ్ర గాయాలపాలు కావడంతో క్షతగాత్రుడ్ని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం నరసరావుపేట తరలించడగా పరిస్థితి విషమించడంతో గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతుని వివరాలు తెలిసిన వారు మాచర్ల పట్టణంలోని పోలీస్‌స్టేషన్లో సంప్రదించాలని పట్టణ సీఐ సూచించారు.



## టీడీపీ నేత 'యాగంటి' జన్మదిన వేడుకలు

మాచర్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః టీడీపీ సీనియర్ నేత, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు జన్మదిన వేడుకలను బుధవారం మాచర్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. యాగంటి తన కార్యాలయంలో టీడీపీ నేతలు, కార్యకర్తల కోలాహలం మధ్య కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తిక్కా కొండలు, గాజుల ఆంజనేయులు, దుర్భాకుల ప్రసాద్, మస్తాన్, శివ, శ్రీనివాసాచారి, కృష్ణ, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.



## 'రోటరీ క్లబ్ సేవలను విస్తృత పరచాలి'

మాచర్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః రోటరీ క్లబ్ సభ్యులను సేవలను విస్తృత పరచాలని క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ బూసిరెడ్డి శంకర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని వైభవ్ రెసిడెన్సీ ఫంక్షన్ హాలులో క్లబ్ అధ్యక్షుడు చిన్ని సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని




మాట్లాడారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు క్లబ్ తరుపున చేసిన సేవా కార్యక్రమాలు, భవిష్యత్తులో నిర్వహించనున్న కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఇక్కుర్తి శంకర్, కొండవీటి కృష్ణకుమారి, నిమ్మగడ్డ సురేఖ, డాక్టర్ కొండవీటి రామకోటయ్య, డాక్టర్ మురహరిరావు, తెర్లిక శ్రీనివాసరావు, కర్నాటి శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, విజయలక్ష్మి, గుండా నాగేశ్వరరావు, యనమదల వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## నూతన వైద్యశాల ప్రారంభం



మాచర్ల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః పట్టణంలోని రామాటాకీస్ లైన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసుధా అడ్వాన్స్ స్కాన్ హాస్పిటల్‌ను బుధవారం ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేయాలని నిర్వాహకులకు సూచించారు.

## పాత్రికేయులు, పత్రికా కార్యాలయాలపై దాడి సిగ్గు చేటు: 'యరపతినేని'

గురజాల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్తః రాష్ట్రంలో పాత్రికేయులు, పత్రికా కార్యాలయాలపై వైసీపీ మూకలు దాడి చేయడం సిగ్గు చేటని గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక పాత్రికేయులపై దాడులు జరుగుతున్నాయన్నారు. ప్రజాస్వామ్యవాదులంతా ఈ దాడులను ఖండించాలన్నారు. సమాజంలో జరుగుతున్న మంచి, చెడులను ప్రజలకు చేరువ చేసేది మీడియా అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా ఉన్న మీడియాపై దాడి అమానుషమన్నారు. వైసీపీ నాయకుల అక్రమాలు వెలికితీయడం పాత్రికేయుల విధి అన్నారు. అనంతపురం రాప్తాడు సిద్ధం సభలో ఓ పత్రిక ఫోటోగ్రాఫర్‌పై వైసీపీ శ్రేణుల దాడి సమాజానికి తలవంపన్నారు. కర్నూల్‌లో మరోపత్రికా కార్యాలయంపై దాడి, అమరావతిపై ఇసుక అక్రమాలను వెలికితీస్తున్న పాత్రికేయునిపై దాడి, మాచర్లలో విలేకరుపై దాడికి పాల్పడడం దేనికి సంకేతమో చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఈదాడులపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నోరు విప్పాలని యరపతినేని డిమాండ్ చేశారు.



## స్మశానానికి మట్టి తరలింపు



కారంపూడి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: మండలంలోని రజకుల స్మశాన స్థలానికి మాజీ సర్పంచ్ రామిదేని లక్ష్మీఆంజనేయులు 50 వేలతో 250 ట్రక్కుల మట్టిని తరలించారు. స్మశానం అధ్వానంగా ఉండటంతో రజకులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. మానవత్వంతో ఆయన సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామానికి చెందిన రజకులు అంబేపల్లి శివ, చందు, చినబ్రహ్మాం కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు శ్రీ ప్రసన్నాంజనేయస్వామి పున: ప్రతిష్ఠ మహోత్సవం



పెదకూరపాడు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థాన పున: ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో గారపాడులో 22వతేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 9 గంటలకు మహా కుంభ స్థాపన, అగ్ని ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహిస్తారని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## మీడియా స్వేచ్ఛను కాపాడాలి

రాజుపాలెం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : మీడియా స్వేచ్ఛను కాపాడాలని, జర్నలిస్టులపై దాడులను అరికట్టాలని రాజుపాలెం ప్రెస్‌క్లబ్ సభ్యులు కోరారు. ఈ మేరకు బుధవారం ఆర్డీవో మురళీకృష్ణకు వినతిపత్రం అందించారు. ముందుగా ఏబీఎన్ ఛానల్ ప్రతినిధులపై దాడులను ఖండిస్తూ రాజుపాలెం జర్నలిస్టులు నిరసన ర్యాలీ నిర్వహించారు. న్యూస్ కవర్ చేసేందుకు వెళ్ళిన రిపోర్టర్లపై దాడి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్న నేపథ్యంలో జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు చెవుల వెంకట మస్తాన్‌రావు, పోత్తూరి నాగరాజు, రామిశెట్టి శ్రీనివాసరావు, గరికపాటి శంకర్‌రావు, దంతాల మసలయ్య, బత్తుల సాంబశివరావు, పాశం నాగార్జునరెడ్డి, బొందలపాటి ప్రేమ్‌దాస్, మామిడి మహేష్, బోడపాటి రాఘవేంద్ర, పోలూరి వెంకటేశ్వర్లు, కోట బాబురావు, చెరుకూరి సూర్యం, భూక్య ఆంజనేయులు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల యుద్ధానికి 'అంబటి' సిద్ధం



రాజుపాలెం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు ఎన్నికల యుద్ధానికి సిద్ధమయ్యారు. ప్రచార రథానికి బుధవారం దేవరంపాడులోని శ్రీ నేతి వెంకన్నస్వామి ఆలయ సన్నిధిలో సతీసమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా ఆలయ నిర్వాహకులు అంబటి దంపతులను, నాయకులను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు తీసుకొని ప్రచార రథానికి పూజలు చేశారు. అనంతరం వాహనంపైకి ఎక్కి వందలాదిగా తరలివచ్చిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన అభివాదం చేశారు. ఆలయ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. నాయకులతో పనులు వేగంగా పూర్తి చేయాలని దిశా నిర్దేశం చేశారు. అనంతరం కార్యకర్తలు అందరితో కలిసి స్వామివారి సన్నిధిలో అన్నప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్లు, నియోజకవర్గ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వైకాపా అనుబంధ సంఘసాల బాధ్యులు, మహిళా నేతలు పాల్గొన్నారు.

## 'విద్యావ్యస్థను బలోపేతం చేస్తున్న ప్రభుత్వం'

పొన్నూరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యావస్థలో సమూలమైన మార్పులు తీసుకురావడంతోపాటు వ్యవస్థను బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తూ, అందులో సత్ఫలితాలను రాబడుతుందని ఇంటర్మీడియెట్ ఆర్ఐవో షేక్ జుబేర్ అన్నారు. మండల పరిధిలోని వెల్లలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్మీడియెట్ విద్యార్థుల ప్రథమ వార్షికోత్సవ సభ జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న షేక్ జుబేర్ మాట్లాడుతూ గ్రామస్తులు, విద్యా కమిటి, అధ్యాపకులు ఇంటర్మీడియెట్ విద్యార్థుల కసం వ్యయ ప్రయాసలకోర్చి అనేక సౌకర్యాలను కల్పించడం అభినందనీయమన్నారు. కళాశాల అధ్యాపకులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేస్తున్నారన్నారు. కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు వారి పిల్లలను సైతం ప్రభుత్వ కళాశాలల్లో చేర్పించడం ద్వారా ప్రభుత్వ కళాశాలలు ఆదర్శంగా నిలుస్తాయన్నారు. ప్రస్తుతం ఇంటర్మీడియెట్ పూర్తి చేసుకొని పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు మంచి ఫలితాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచి ఇక్కుర్తి మల్లిఖార్జునరావు, వైస్ ఎంపిపి అంబటి రాఘవరావు, బండి శివరామప్రసాద్(బాబు), కళాశాల అభివృద్ధి కమిటి చైర్మన్ పాకనాటి రామకృష్ణ, మస్తాన్ రావు, శివయ్య, అధ్యాపకులు ఎంఎం ఖుద్దూస్, పి.సృజన, పి.అరుణ్‌కుమార్, షేక్ షహనాజ్‌బేగం, చంద్రశేఖర్, శాంతరాజు, వి.రమేష్, శివపార్వతి, బి.బాబూరావు తదితరులున్నారు.



## 'ఛలో సెక్రటేరియట్'ను విజయవంతం చేయండి

పొన్నూరు, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త: డిఎస్సీ పేరుతో నిరుద్యోగులను వంచించిన ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఏపి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు జక్కా రవీంద్రనాథ్ పిలుపునిచ్చారు. దగా డిఎస్సీ వద్దని, మెగా డిఎస్సీ కావాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నేతృత్వంలో జరిగే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాస్వామ్యవాదులు, పోరాటయోదులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు.



## వలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేసి మంచి పేరు తీసుకురావాలి : తెనాలి ఎమ్మెల్యే 'అన్నాబత్తుని'

కొల్లిపర,పిబ్రవరి 21 ప్రభాతవార్త: వలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వానికి..తనకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర పాలకేంద్రం కళ్యాణ మండపంలో సేవామిత్ర,సేవారత్న,సేవావజ్ర పురస్కాలమ ప్రధానం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఎంపీడీఓ విష్ణుప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో శివకుమార్ మాట్లాడుతూ ప్రభుత్వానికి...ప్రజలకు మధ్య వారధిలాంటి వాళ్ళే వలంటీర్లని చెప్పారు.సచివాలయం..వలంటీరు ల వ్యవస్థను ముఖ్యమంత్రి తీసుకురావటంతో



దేశంలోనే ఆదర్శంగా నిలిచామన్నారు.ఎటువంటి అవినీతి లేకుండా వలంటీర్లు ద్వారా అర్హులందరికీ సంక్షేమం అందించిన ఘనత జగన్మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు.సంక్షేమం అందుకున్న ప్రతి కుటుంబం మరలా రాష్ట్రంలో వైసీపీ ని గెలిపించి రెండసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డిని,ఎమ్మెల్యేగా తనను గెలిపించటానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఉత్తమ సేవలందిస్తున్న వలంటీర్లు పై అక్కసుతో ప్రతి పక్షాలు తీవ్ర వ్యతిరేకతను పెంచుకున్నారన్నారు.ప్రతి పక్షాలు వలంటీర్లను రాజకీయాలకు బలిచేయాలని చూడటం ఎంత వరకు సమంజసమన్నారు.ప్రతిపక్షాల మాటల్ని...పచ్చమీడియా రాతల్ని ప్రజలు ఎవ్వరూ నమ్మే పరిస్థితుల్లోలేరన్నారు.వలంటీర్లు సేవాభావంతో పనిచేసి అవార్డులందుకున్నందుకు వారిని అభినందించారు.అనంతరం మండలంలోని సచివాలయాల్లో పనిచేస్తున్న వలంటీర్లకు ఎమ్మెల్యే శివకుమార్,ఎంపీటీసీ సభ్యులు,సర్పంచ్‌ల చేతుల మీదగా పురస్కారాలను అందిజేసారు.కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి,మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు,అద్దంకి బోసుబాబు,వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జొన్నల శివారెడ్డి,గ్రామ సర్పంచ్ పిల్లి రాధిక,వైసీపీ మండల కన్వినర్ అవుతు పోతిరెడ్డి,ఎంపీటీసీ సభ్యులు కేశన శ్రీలత,చిలుమూరు ఝాన్సి,ఆర్యవైశ్య సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు అన్నవరపు రమేష్,నాయకులు కళ్ళం వీరారెడ్డి,నెర్ల కుటుంబరెడ్డి,భీమవరపు శివకోటిరెడ్డి,బేతాళ

## దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారంపూడి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయంలో జీవధ్వజ, కీర్తిధ్వజ, విగ్రహ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన



మాట్లాడుతూ నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. దేవాలయాలు, చర్చిలు, మసీదులకు తనవంతు సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ సావిత్రి అల్లయ్య, జడ్పీటీసీ షఫి, సర్పంచ్ సైదులు, వజ్రాల వెంకట్రామిరెడ్డి, శివారెడ్డి, మండల పార్టీ కన్వీనరు సుబ్రహ్మణ్యం, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, అల్లు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## మండల టైలర్స్ అసోసియేషన్ కార్యవర్గం




కారంపూడి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: కారంపూడి మండల టైలర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బుధవారం స్థానిక చెన్నకేశవస్వామి దేవాలయంలో ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా ఆర్.వెంకటేష్‌నాయక్, ఉపాధ్యక్షులుగా ఎస్‌డీ మస్తాన్, కార్యదర్శి బొంకూరి శంకర్, ప్రచార కార్యదర్శి శ్రీను, గుళ్లపల్లి సైదా, గౌరవ అధ్యక్షులు ఎస్‌కే అక్బర్‌వలి, ఎం.వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు శ్రీనునాయక్, మస్కల్, పలిశెట్టి వెంకటేశ్వరఱ్లు ఎన్నికయ్యారు.

## శ్రీషిర్డీసాయి, సత్యసాయి మందిర 18వ వార్షికోత్సవం

కారంపూడి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: మండల కేంద్రమైన కారంపూడిలోని ఆర్యవైశ్య వీధిలో ఉన్న శ్రీశిసిడిసాయి, సత్యసాయి మందిరం 18వ వార్షికోత్సవం ఈ నెల 24న జరగనున్నట్లు దేవస్థాన



అధ్యక్షులు తుమ్మేపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి వెచ్చా వరలక్ష్మణరావు బుధవారం తెలిపారు. వార్షికోత్సవం సందర్భంగా 22, 23 తేదీల్లో ప్రత్యేక పూజలు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 24న అన్నదాన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. భక్తులు కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

## 'కంగువ' డబ్బింగ్ స్టార్ట్ చేసిన సూర్య

నేషనల్ అవార్డు విన్నర్, స్టార్ హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం కంగువ.. ఈసినిమాను భారీ నిర్మాణ విలువలతో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్నాయి. పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు.. దిశాపటానీ హీరోయిన్‌గా నటిస్తోంది.. కంగువలో బాబీడియోల్ కీరోల్ ప్లే చేస్తున్నారు.తాజాగా కంగువ సినిమాకు సంబంధించిన డబ్బింగ్ పనులు స్టార్ట్ చేశారు హీరో సూర్య. డబ్బింగ్ పనులు జరుగు



తున్న అద్నాన్ ఆర్ట్స్ స్టూడియోస్‌లో హీరో సూర్యతో డైరెక్టర్ శివ, ఇతర టెక్నీషియన్స్ ఫొటో షేర్ చేశారు. పాన్ వరల్‌నడ మూవీగా మొత్తం 10 భాషల్లో తెరకెక్కుతున్న కంగువలో వరల్డ్ క్లాస్ మేకింగ్, సూర్య పెర్ఫామెన్స్ హైలెట్ కానుది.. హీరో సూర్య కెరీర్‌లో హైబడ్జెట్ మూవీగా రూపొందుతున్న కంగువ ఇండియన్ సిల్వర్‌స్క్రీన్‌పై ఒక స్పెషల్ ఫిల్మ్ కాబోతోంది.. త్వరలోనే ఈసినిమా థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు. త్రీడీలోనూ కంగువ ప్రేక్షకుల ముందుకు రానుంది.

## 'హలో బేబీ' పోస్టర్ లాంచ్



ఎస్ కెఎల్‌ఎం పిక్చర్స్ నిర్మాణంలో హీరోయిన్ కావ్య కీర్తి ప్రధాన పాత్రలో హలో బేబీ చిత్రాన్ని నిర్మించారు.. నిర్మాత కాండ్రేగుల ఆదినారాయణ, ఈచిత్రం పోస్టర్‌ను దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్ విడుదల చేశారు. భారతదేశ చరిత్రలోనే తొలి హాకింగ్ విత్ సోలో క్యారెక్టర్‌తో నిర్మించబడ్డ చిత్రమిది.. అతి త్వరలో రిలీజ్ కాబోతున్న ఈచిత్రం పోస్టర్ చూడ్డానికి హాలీవుడ్ స్టైల్‌లో ఉందని కొత్త స్థానాన్ని ఎపుడూ కూడ పేక్షకులు ఆదరిస్తారని మంచి ఫ్యాషన్ ప్రొడ్యూసర్ అయిన ఆదినారాయణకు వీరశంకర్ శుభాకాంక్షలు తెలిపారు.. నిర్మాత ఆదినారాయణ మాట్లా డుతూ, ఇది చాలా డిఫరెంట్‌మూవీ అన్నారు. ఈమూవీ చేసేటపుడు కచ్చితంగా హిట్ అవుతుందని నమ్మకంతోచేశామన్నారు.. ఒక అమ్మాయి మొబైల్ హ్యాక్ చేస్తే, ఏం జరగబోతుంది, ఏం జరిగింది? అనే కథతో సినిమాను అద్భుతంగా తీశామని అన్నారు. అతి త్వరలో సినిమాను విడుదలచేస్తామని తెలిపారు.

## 'కింగ్-జాకీ-క్వీన్'

'దసరా' మూవీలో దీక్షిత్ శెట్టి తన నటనతో ఆకట్టుకున్నారు. నటుడు శివ ఓదెల, దీక్షిత్‌శెట్టి ,యుక్తి తరేజా కాంబోలో ఎస్‌ఎల్‌వి సినిమాస్ బ్యానర్‌పై ఓ సినిమా రాబోతోంది.. ఈ ప్రాజెక్టు ఈ ప్రతిష్టాత్మక బ్యానర్‌లో 8వ చిత్రంగా తెరకెక్కుతోంది.. కెకె ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని సుధాకర్ చెరకూరి, 90ల నాటి ఒక ప్రత్యేకమైన కథాంశంతో పీరియా



డికల్ క్రైమ్ డ్రామాగా నిర్మిస్తున్నారు. మేకర్స్ ఇటీవల కాన్సెప్ట్ గ్లింప్స్‌తో ప్రాజెక్టును ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా పూజా కార్యక్రమాలు కూడ పూర్తిచేశారు. ఈకార్యక్రమంలో దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల ప్రారంభ సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. కాగా బుధవారం ఈచిత్రానికి సంబంధించిన టైటిల్‌ను ప్రకటించారు.. ఈచిత్రంలో కింగ్‌గా దీక్షిత్‌శెట్టి, జాకీగా శశి ఓదెల, క్వీన్‌గా యుక్తి తరేజా కన్పించబోతున్నారు.. అందుకే ఈచిత్రానికి కింగ్-జాకీ-క్వీన్ అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్టు తెలిపారు. టైటిల్ పోస్టర్ ఆకట్టుకుంది. త్వరలో రెగ్యులర్ షూటింగ్ ప్రారంభంకానుందని మేకర్స్ తెలిపారు.

## '14 డేస్ లవ్' రిలీజ్ డేట్

సుప్రియ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై హరిబాబు దాసరి నిర్మాతగా అఖిల్ అండ్ నిఖిల్ సమర్పణలో నాగరాజు బోడెం దర్శకత్వంలో నిరినమంచిన యూత్‌ఫుల్ అండ్ కుటుంబ కథా



చిత్రం 14డేస్ లవ్.. అత్యధిక థియేటర్లలో విడుదల అవుతున్న ఈచిత్రంలో మనోజ్ పుట్టూర్, చాందిని భాగవని హీరోహీరోయిన్లుగా నటించారు. రాజా రవీంద్ర, సనా సుమార్ కీలక పాత్రలు పోషించగా, అంజలి ఐడ్రీమ్ రాజా శ్రీధర్ తదితరులు నటించారు.. కడటుంబ విలువలను కాపాడే యత్నంలో ఆ ఇంటి వారసులు ఎదుర్కొన్న సమస్యలు ఏంటి వారి మధ్య చిగురించిన ప్రేమకు ఎలాంటి ముగింపు దొరికింది అన్న కోణంలో దర్శకుడు నాగరాజు బోడెం అత్యంత ఆసక్తికరంగా ఈచిత్రాన్ని తెరకెక్కించారు. సంప్రదాయ విలువలున్న ఈచిత్రం అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి 23న విడుదల అవుతుంది.

vaartha.com

# 'దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్-2024' అవార్డుల ప్రదానం

ప్రతిష్టాత్మక 'దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్-2024' అవార్డుల వేడుక వైభవంగా జరిగింది.. తాజాగా ముంబాయిలో జరిగిన ఈ వేడుకలో చలనచిత్ర రంగానికి చెందిన ప్రముఖులు సందడి చేశారు.. కాగా, 2023లో విడుదలై బాక్సాఫీసు వద్ద ఘన విజయం సాధించిన 'యానిమల్'




చిత్రానికి దర్శకత్వం వహించిన సందీప్ వంగా ఉత్తమ దర్శకుడిగా ఎంపికయ్యారు. కాగా అట్లీ దర్శకుడిగా రూపొందిన 'జవాన్' మూవీ రికార్డు స్థాయిలో వసూళ్లు రాబట్టిన సంగతి తెలిసిందే. ఇందులో హీరోగా నటించిన షారూక్‌ఖాన్ ఉత్తమ నటుడుగా, స్టార్ బ్యూటీ నయనతార ఉత్తమ నటిగా ఎంపికయ్యారు..

**విజేతల వివరాలు ఇలా ఉన్నాయి:**

ఉత్తమ నటుడు (విలన్ పాత్ర)-బాబీ దేవోల్ (యానిమల్)
క్రిటిక్స్ ఉత్తమ నటుడు: విక్కీ కౌశల్ (సామ్ బహదూర్)
ఉత్తమ గీత రచయిత: జావేద్ అక్తర్ (నిక్లే ది కభి హమ్ ఘర్‌సే దున్కీ)
ఉత్తమ సంగీత దర్శకుడు: అనిరుధ్ రవిచందర్
ఉత్తమ ప్లేబ్యాక్ సింగర్ (పురుషుడు): వరుణ్‌జైన్
ఉత్తమ ప్లేబ్యాక్ సింగర్ (మహిళ): శిల్పారావు
ఉత్తమ ఔట్ స్టాండింగ్ కంట్రిబ్యూషన్ ఇన్ మ్యూజిక్ ఇండస్ట్రీ: యేసుదాసు







ఉత్తమ ఔట్ స్టాండింగ్ కంట్రిబ్యూషన్ ఇన్ ఫిల్మ్ ఇండస్ట్రీ: మౌషమీ చటర్జీ ఎంపికయ్యారు.

**టివి విభాగంలో :**

టెలివిజన్ సిరీస్ ఆఫ్‌ది ఇయర్ -ఘుమ్ హై కీసీకే ప్యార్ మెయిన్
ఉత్తమ నటుడు: నెయిల్ భట్ (ఘుమ్ హై కీసీకే ప్యార్ మెయిన్)
ఉత్తమ నటి: రూపాలీ గంగూలీ (అనుపమ)

**వెబ్‌సిరీస్‌లో:**

క్రిటిక్స్ ఉత్తమ నటి: కరిష్మా తన్నా (స్కూప్) ఎంపికయ్యారు.

## వరుణ్‌తేజ్ అతిథిగా 'మస్తు షేడ్స్ ఉన్నాయ్‌రా' ప్రీరిలీజ్

మంచి కెమెరామెన్‌గా పాపులారిటీ సంపాదించుకుని, తనకంటూ ఓ మార్క్‌ను క్రియేట్ చేసుకున్న నటుడు అభినవ్ గోమఠం.. తాజాగా మస్తు షేడ్స్ ఉన్నాయ్‌రా.. టైటిల్‌తో ఆయన హీరోగా ఓ చిత్రం రాబోతోంది.. వైశాలి రాజ్ హీరోయిన్.. కాసుల క్రియేటివ్ వర్క్స్ పతాకంపై తిరుపతిరావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల. ఆరెమ్ రెడ్డి, ప్రశాంత్.వి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 23న ఈచిత్రం విడుదల కానుంది. ఈనేపథ్యంలో ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ హీరో వరుణ్‌తేజ్ హాజరయ్యారు. అనంతరం




బిగ్ టికెట్‌ను ఆయనవిడుదల చేశారు. వరుణ్‌తేజ్ మాట్లాడుతూ, అభినవ్ తొలిసారిగా లీడ్‌రోల్ చేస్తున్నారని అన్నారు. విభిన్న పాత్రల ద్వారా ప్రేక్షకుల మనసు గెలుచుకున్నారని అన్నారు. ఈచిత్రంతో అభినవ్‌కు మంచి సక్సెస్‌రావాలని కోరుకుంటున్నానని తెలిపారు. కంటెంట్‌న నమ్మి చేసిన సినిమాగా అన్పిస్తోందన్నారు. టీం అంతా కాన్ఫిడెంట్‌గా ఉందన్నారు. అభినవ్ మాట్లాడుతూ, వరుణ్‌తేజ్ అంటేఎంతో ఇష్టమన్నారు. టీం అంతా కష్టపడ్డామన్నారు.. ఈసినిమా నా కెరీర్‌లోఎంతో స్పెషల్ అన్నారు. అందరి ఆదరణతో ఈచిత్రం విజయంసాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు తిరుపతిరావు, నిర్మాతల్లో ఒకరైన భవాని కాసుల, నిరానమతలు ఆరేమ్‌రెడ్డి, ప్రశాంత్,తోపాటు ఆలీరైజా, రాధామోహన్, కార్తికేయ, మెహిన్, సంజీవ్, లావణ్య, సిద్ధార్థ్ స్వయంభూ తదితరులు పాల్గొన్నారు.

## ఛాలెంజ్‌గా తీసుకుని చేశా: దీపక్ సరోజ్

టాలీవుడ్‌లోని దాదాపు అందరు స్టార్‌హీరోలతో పనిచేసిన పాపులర్ చైల్డ్ ఆర్టిస్టు, యంగ్ హీరో దీపక్ సరోజ్.. ఇపుడు సిద్ధార్థ్‌రాయ్ మూవీతో హీరోగా ఎంట్రీ ఇస్తున్నారు.. యశస్వీ ఈచిత్రానికి దర్శకుడు.. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ అండ్ విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెంబర్1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయిన సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈనెల 23న ఈచిత్రం రాబోతోంది. ఈసందర్భంగా హీరో దీపక్ సరోజ్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. బాలనటుడిగా చాలా సినిమాలు చేశాను.. 2016వరకూ యాక్టివ్‌గా చేస్తూనే ఉన్నాను. ఎంబిఏ చేసిన తర్వాత ఫ్యామిలీ బిజినెస్‌లోకి వచ్చాను. ఈసమయంలో దర్శకుడు యశస్వీగారు సంప్రదించారు. కథ విన్నాక షాకయ్యాను. అసలు అలాంటి పాత్ర చేయగలనా? అనుకున్నా... యశస్వీ గారు నన్ను బలంగా నమ్మారు.. అలా సిద్ధార్థ్ రాయ్ మొదలైంది.. ఇందులో పాత్ర చాలా లాజికల్‌గా ఉంటుంది.. మొదట్లో ఎంత కంట్రోల్‌గా ఉంటాడో తర్వాత అత అన్‌కంట్రోల్ అయిపోతాడు.. అలా జ్ఞానోదయం వచ్చినట్టే వచ్చి మళ్లీ పోయింది (నవ్వుతూ)... ఇది ప్లెయిన్ క్యారెక్టర్ కాదు.. దీనికోసం చాలా ప్రిపేర్ అయ్యాను. అనుకున్నట్టు వస్తుందా? రాదా? అనే విషయంలో ఒత్తిడి కూడ ఉండేది. దర్శకుడు చాలా అద్భుతంగా స్క్రీన్‌ప్లే చేశారు. సినిమా విడుదలైన తర్వాత దీని గురించి ఆయన ఇంకా వివరంగా చెబుతారు.. సామాజిక బాధ్యతతోనే ఈ క్యారెక్టర్‌ను డీల్ చేశాం... తను అలా మారటానికి , ప్రవర్తించటానికి మూలం ఎక్కడ మొదలైంది.. అది ఎలా రూపాంతరం చెందిందనేది చూపించబతున్నాం.. ఇది రెగ్యులర్ స్టోరీ, హోమ్లీ క్యారెక్టర్ కాదు.. దర్శకుడు చాలా కష్టపడ్డారు.. ఆయన చాలా కాన్ఫిడెంట్, గొప్ప కన్విక్షన్‌తో సినిమాను తీశారు.. మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి . మా జర్నీ వండర్‌ఫుల్‌గా ఉంది.. రెండు కొత్త సినిమాలు చేయబోతున్నా, మార్చి,. జూన్‌లో మొదలవు తాయి.. ఇవి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లు.



## వేదిక పుట్టినరోజు సందర్భంగా 'ఫియర్' పోస్టర్

కాంచన 3, రూలర్ సినిమా లతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన టాలెంటెడ్ హీరోయిన్ వేదిక. ఆమె లీడ్‌రోల్‌లో నటి స్తున్న సస్పెన్స్ థ్రిల్లర్ మూవీ ఫియర్. ఈసినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్ పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు.. సుజాతరెడ్డి, సామ సురేందర్ రెడ్డి కోప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. దర్శకురాలు హరిత గోగినేని ఫియర్ మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లో నటిస్తున్నారు. తాజాగా బుధవారం హీరోయిన్ వేదిక బర్త్‌డే సందర్భం గా ఆమెకు శుభాకాంక్షలు చెబుతూ, ఫియర్ టీం ఓ స్పెషల్ పోస్టర్‌ను రిలీజ్ చేసింది.. ఇందులో వేదిక బ్యూటిఫుల్ మేకోవర్‌లో ఆకట్టుకుంది. ఈచిత్రంలో ఆమె క్యారెక్టర్ కొత్తగా ఉంటుందని తెలుస్తోంది.. ఆమె కెరీర్‌లో ఇదొక స్పెషల్ మూవీ అవుతుందని యూనిట్ పేర్కొంది.. షూటింగ్ పూర్తిచేసుకుంది.. త్వరలోనే ఈసినిమా రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.



## 'రోటీ కపడా రొమాన్స్' రిలీజ్ డేట్

ప్రముఖ నిర్మాత, లక్కీమీడియా అధినేత బెక్కెం వేణుగోపాల్, సృజన్ కుమార్ బొజ్జంతో కలిసినిర్మించిన చిత్రం రోటీ కపడా రొమాన్స్. హర్ష నర్రా, సందీప్ సరోజ్, తరుణ్, సుప్రజ్ రంగా,సోనూ ఠాకూర్,నువ్వేక్ష, మేఘలేఖ ఖుష్బూచౌదరి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు.. విక్రమ్ రెడ్డి దర్శకుడు. ఇటీవల టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. లిరికల్ వీడియోకు మంచి స్పందన వచ్చింది.. తజాగా ఈచిత్రం విడుదల తేదీని మేకర్స్ ప్రకటించారు.. మార్చి 22న ఈచిత్రం



ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతుందని తెలిపారు. దర్శకుడు మాట్లాడుతూ, నలుగురు స్నేహితుల కథ అన్నారు. వారి స్నేహం, ప్రేమ,వారి లైఫ్ జర్నీ ఈచిత్రంలో చూపిస్తున్నామని తెలిపారు. నిర్మాత ఎక్కడా రాజీపడకుండా ఈచిత్రాన్ని నిర్మించినట్టు తెలిపారు. తప్పకుండా ఈచిత్రం యూత్‌కు మంచి ఫీస్ట్‌లా ఉంటుందన్నారు.

# నవాజ్, బెనజిర్ పార్టీ ఫిఫ్టీఫిఫ్టీ!

## • పాక్‌లో అధికారం చెరిసగం పంచుకోవాలని ఆ రెండు పార్టీలు నిర్ణయం • రాజకీయ అనిశ్చితికి తెర!



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 21:** తీవ్ర రాజకీయ, ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్‌లో సార్వత్రిక ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడి రెండు వారాలు గడచినా కొత్త ప్రభుత్వ ఏర్పాటు కాలేదు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్(పిఎంఎల్-ఎన్), బెనజిర్‌కు చెందిన పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ (పిపిపి)లు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అంగీకరించాయి. పిఎంఎల్-ఎన్ అధ్యక్షుడు షెహబాజ్ షరీఫ్ మళ్లీ ప్రధాని పదవిని చేపట్టనున్నట్లు పిపిపి అధ్యక్షుడు బిలావల్ భుట్టో ప్రకటించారు. మంగళవారం అర్ధరాత్రి షరీఫ్, బిలావల్ భుట్టోలు అత్యవసరంగా సమావేశమై సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుపై చర్చలు జరిపారు. ఒప్పందం ప్రకారం ప్రధానిగా షెహబాజ్ షరీఫ్, బిలావల్ భుట్టో తండ్రి ఆసిఫ్ జర్దారీ పాక్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టాలని నిర్ణయించారు. దేశంలో ఉన్న అంతర్గత సమస్యలను కలిసికట్టుగా ఎదుర్కొంటామని షెహబాజ్ షరీఫ్ వెల్లడించారు. ప్రభుత్వ ఏర్పాటుకు తమకు తగిన సంఖ్యాబలం ఉందని బిలావల్ ప్రకటించారు. దీంతో రెండు వారాలుగా కొనసాగుతున్న ప్రతిష్టంభనకు త్వరలో తెరపడనుంది. ఫిబ్రవరి 29లోగా కొత్త ప్రభుత్వం ఏర్పాటై పార్లమెంట్ సమావేశం కావాల్సి ఉందని ఆపద్ధర్మ ప్రభుత్వంలోని సమాచార మంత్రి ముర్తాజా సొలంజి తెలిపారు. ఫిబ్రవరి 8న జరిగిన పాకిస్థాన్ ఎన్నికల్లో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ మద్దతుదారులు అత్యధికంగా 101 స్థానాల్లో విజయం సాధించారు. మొత్తం 265 స్థానాలున్న పాక్ జాతీయ అసెంబ్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు సాధారణ మెజార్టీ 133. దీంతో 75 సీట్లు సాధించిన పిఎంఎల్-ఎన్, 54 స్థానాల్లో నెగ్గిన పిపిపిలు, 17 సీట్లు గెలిచిన ఎంక్యూఎం-పి సహా చిన్న చితకా పార్టీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చాయి. ఇరు పార్టీల మధ్య పలుసార్లు చర్చలు ఫలించడంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పిఎంఎల్ఎన్, పిపిపి ప్రకటించాయి. కాగా ఈ పరిణామాలపై ఇమ్రాన్ ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ-ఇన్సాఫ్ మద్దతుదారులు ఎలా స్పందిస్తారనేది ఉత్కంఠగా మారింది. ఎన్నికల్లో రిగ్గింగ్ ఆరోపణలపై ఇప్పటికే పిటిఐ మద్దతుదారులు పెద్దఎత్తున నిరసనలకు దిగారు. అవినీతి సహా పలు కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ప్రస్తుతం జైల్లో ఉన్నారు. ఆయన్ను ఎన్నికల్లో పోటీ చేయకుండా పాక్ ఎన్నికల కమిషన్ నిషేధించింది. అలాగే ఆయన పార్టీ పిటిఐ గుర్తు అయిన బ్యాట్‌ను కూడా రద్దు చేయడంతో స్వతంత్రులుగా పోటీచేయాల్సి వచ్చింది. పాక్‌లో ఏర్పడే కొత్త ప్రభుత్వానికి కఠినసవాళ్లు స్వాగతం పలుకుతున్నాయి. ఆసియాలో అత్యంత వేగవంతమైన ద్రవ్యోల్బణంతో కొట్టుమిట్టాడుతున్న ఆర్థిక వ్యవస్థను గాడినపెట్టాలి. అంతర్జాతీయ ద్రవ్య నిధితో కొత్త రుణం కోసం చర్చలు జరపాలి. షరీఫ్ ప్రధాని అయితే తన మొదటి ప్రాధాన్యతలలో ఇది ఒకటని చెప్పారు. కాగా దేశంలో సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటులో ప్రతిష్టంభన ఏర్పడుతుందని తాను ముందుగానే భావించినట్లు బిలావల్ భుట్టో చెప్పారు. దేశాన్ని ఏ ఒక్క పార్టీ కూడా నడపలేదని, అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నదే ప్రజల సందేశమని ఆయన వ్యాఖ్యానించారు.



బుధవారం రాష్ట్రపతి భవన్‌వద్ద గ్రీస్ ప్రధానికిరియాకోస్ మిట్సోటకిస్ దంపతులకు స్వాగతం పలుకుతున్న ప్రధిని మోడీ

## ప్రధాని మోడీ ప్రపంచానికి
# నిజమైన స్నేహితుడు
### గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటకిస్
### ఉభయ దేశాలమధ్య పలు ద్వైపాక్షిక ఒప్పందాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ప్రధాని మోడీ దూరదృష్టి కల్గిన నాయకుడని, ప్రంచానికి నిజమైన స్నేహితుడని గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటకిస్ కొనియాడారు. భారత ప్రధాని మోడీపై ఆయన బుధవారం ప్రశంసలు కురిపించారు. ప్రధాని మోడీ నాయకత్వాన్ని కీర్తించారు. భారత గ్రీస్ సంబంధాలు ద్వైపాక్షిక సంబంధాలకు అతీతమైనవని అభిప్రాయపడ్డారు. బుధవారం గ్రీస్ ప్రధాని కిరియాకోస్ మిట్సోటకిస్ భారత్ పర్యటనకు విచ్చేశారు. ఆయన అధికారుల బృందంతో కలిసి భారత పర్యటనలో పాల్గొంటున్నారు. రాష్ట్రపతి భవన్‌లో గౌరవ వందనం స్వీకరించారు. 15 ఏళ్ల తర్వాత తొలిసారిగా గ్రీస్ ప్రధాని భారత్‌లో పర్యటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కిరియాకోస్ మిట్సోటకిస్‌తోపాటు ఆయన సతీమణి మరియా ఇవా విర్జినియా ఈ పర్యటనలో ఉన్నారు. వారికి రాష్ట్రపతి భవన్‌లో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రీస్ ప్రధాని మాట్లాడుతూ కొన్ని నెలల క్రితం భారత ప్రధాని మోడీ గ్రీస్ పర్యటనకు వచ్చారని చెప్పారు. ఇందుకు ప్రతిఫలంగా తాను వచ్చానని, ఇది ఎంతో సంతోషకరమైన విషయమని అభిప్రాయపడ్డారు. ఈ అధికారిక పర్యటనలో గ్రీస్, భారత్‌కు మధ్య పలు వ్యూహాత్మక భాగస్వామ్యాలు ఉంటాయన్నారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం గ్రీస్‌కు చాలా ముఖ్యమైందన్నారు. ప్రధాని మోడీతో ద్వైపాక్షిక చర్చల కోసం తాను ఎదురు చూస్తున్నానని తెలిపారు. ఈ రెండు దేశాలకు ఈ విషయంలో ప్రత్యేక ప్రాముఖ్యత ఉందన్నారు. రెండు దేశాల ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయడం, ఆర్థిక సంబంధాలను పెంపొదించుకునే చర్యలు ఉంటాయని చెప్పారు. రాజకీయ సంప్రదింపులు, వ్యూహాత్మక భాగస్వామ్యం, పలు విస్తృత శ్రేణిలో చర్చలకు అవకాశాలున్నాయన్నారు. మంగళవారంఅర్ధరాత్రి ఆయన దేశ రాజధాని ఢిల్లీకి చేరుకు న్నారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ గ్రీస్ ప్రధానికి స్వాగతం పలికారు. ఆయనతోపాటు భారత విదేశాగం సహాయ మంత్రి మీనాకాశి లేఖి కూడా ఉన్నారు. కాగా భారత ప్రధాని మోడీ 2023 ఆగష్టు 25న ఏథెన్స్‌ను సందర్శించారు.



కాంగ్రెస్ ఖాతా నుంచి రూ.65 కోట్ల

## బకాయిల రికవరీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** కాంగ్రెస్ ఖాతా నుంచి ఆదాయ పన్ను శాఖ రూ.65 కోట్ల బకాయిలను రికవరీ చేసింది. ఆదాయపన్ను శాఖకు కాంగ్రెస్ రూ.115 కోట్ల పన్ను బకాయిలు చెల్లించాల్సి ఉండగా ఐటి శాఖ రూ.65 కోట్లు రికవరీ చేసింది. కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ ఖాతా నుంచి ఈ నిధులను ఐటి శాఖ రికవరీ చేసింది. రూ.65 కోట్ల రికవరీని సవాల్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇన్‌కంటాక్స్ అప్పిలేట్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించి రికవరీకి వ్యతిరేకంగా ఫిర్యాదు చేసింది. బెంచ్ ముందుకు విచారణ ఫలితం కోసం వేచిచూడకుండానే బ్యాంకుల వద్ద కాంగ్రెస్ ఖాతాల్లో ఉన్న డబ్బుల్లో కొంత ఐటి శాఖ బకాయిల కింద రికవరీ చేసిందని ఫిర్యాదులో పేర్కొంది. కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన స్టే దరఖాస్తు వ్యవహారం తేలేవరకు ఆదాయ పన్ను శాఖ చర్యలను నిలువరించాలని కోరింది. ఈ వ్యవహారంపై తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకు యథాతథస్థితి కొనసాగుతుందని ట్రిబ్యునల్ ఆదేశించింది.

# యుద్ధం ఆగినా.. 8వేల మరణాలు!



**గాజా,ఫిబ్రవరి 21:** వేల సంఖ్యలో గాజా ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటోంది. ఒకవైపు యుద్ధం చేస్తోన్న గాయాలు.. మరోవైపు వ్యాధుల విజృంభణతో మృతుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంతో గాజాలో దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. సామన్యుల బతుకు ఛిద్రమవుతోంది. ఇప్పటి కిప్పుడు యుద్ధం ఆపినా .. రానున్న ఆరు నెల్లల్లో సుమారు 8 వేల మంది మృతిచెందే అవకాశం ఉంది. ఈ మేరకు అమెరికా, లండన్‌లకు చెందిన నిపుణులు రూపొందించిన నివేదిక పేర్కొంది.లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రాపికల్ మెడిసిన్, జాన్స్ హాప్కిన్స్ సెంటర్ ఫర్ హ్యుమేనిటేరియన్ హెల్త్‌కు చెందిన నిపుణుల ఈ గణాంకాలు వెల్లడించారు.ఈ యుద్ధం కారణంగా 2.3 మిలియన్ల గాజాజనాభాలో 85శాతం మంది తాముంటున్న ఇళ్లను వదిలేసి వెళ్లిపోవాల్సి వచ్చింది. ఆసుపత్రులు ధ్వంసమయ్యాయి. కిక్కిరిసిన షెల్టర్లలో ప్రజలను పోషకాహార లోపం వెంటాడుతోంది. అతిసారం కేసులు పెరుగుతున్నాయి.

ఈ సమయంలో వైద్యవ్యవస్థ పటిష్ఠంగా ఉండటంతో ఇజ్రాయెల్‌లో ఇలాంటి పరిస్థితులు ఉండవని పేర్కొన్నారు.రెండు వర్గాల మధ్యఘర్షణ ఉధృతమైతే గాయాలు మరిన్ని మరణాలకు దారితీస్తాయని ఆ నివేదిక వెల్లడించింది. ఆగస్టునాటికి 85,570 మంది మృతిచెందచ్చని, వారిలో తీవ్ర గాయాలవల్లే 68,650మంది ప్రాణాలు కోల్పోతారని తెలిపింది. కాల్పుల విరమణ ప్రకటించిన నప్పటికి 11 వేల మంది ప్రాణాలు పోతాయని అంచనావేసింది గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రదాడి జరిపింది.అందు ప్రతిగా గాజాలో ఇజ్రాయెల్ చేస్తున్నభీకర దాడుల్లో 29వేలమందికి పైగా ఆసువులు బాసారని స్థానిక ఆరోగ్య విభాగం వెల్లడించింది.

## భారత్ -చైనా మధ్య కార్ప్స్ కమ్యాండర్ స్థాయి చర్చలు..

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** వాస్తవాధీన రేఖ వెంట సహ సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సుస్థిరతను కొనసాగించేందుకు భారత్,చైనా అంగీకరించాయి. ఈ వారంలో జరిగిన అత్యుత్తమ స్థాయి సైనిక చర్చల్లో ఇరుదేశాల మధ్య అంగీకారం కుదిరింది.అయితే, మూడేన్నరేళ్లుగా కొనసాగుతున్న వివాద పరిష్కారంపై స్పష్టమైన ముగింపును కనుగొనలేకపోయారు. భారత్-చైనా మధ్య21వ కార్ప్స్ కమాండర్‌స్థాయి చర్చలు ఈ నెల 13న చుషల్-మోల్డో బోర్డర్‌లో మీటింగ్ పాయింట్‌లో జరిగినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది.సరిహద్దు ప్రాంతాల నుంచి ఇరుదేశాల సైన్యాలను ఉపసంహరించుకోవడంపై గతపర్యటనల్లో జరిగిచర్చలు భారత్-చైనా మధ్య సరిహద్దు శాంతికి ముఖ్యమైన ప్రాతిపదిక అని మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. చర్చల సందర్భంగా ఇరు దేశాలు తమ అభిప్రాయలను పరస్పరం స్నేహపూర్వకంగా ముందుంచాయని తెలిపింది.మధ్యంతర కాలంలో సరిహద్దు ప్రాంతాల్లో శాంతి, సుస్థిరతను కాపాడేందుకు ఇరు పక్షాలు కట్టుబడి ఉన్నాయని మంత్రిత్వశాఖ పేర్కొంది.

# పుణేలో రూ. 2,200 కోట్ల మాదకద్రవ్యాలు పట్టివేత
### ఐదుగురు నిందితుల అరెస్టు



**పుణే ఫిబ్రవరి 21:** మహారాష్ట్ర, ఢిల్లీలో భారీ ఎత్తున మ్యావ్ మ్యావ్ (మెఫెడ్రిన్) అనే మాదక ద్రవ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. పుణె నగరం నుంచి 75 కిలోమీటర్ల దూరంలోని షోలాపుర్ వద్ద కుర్‌కుంభ సమీపంలోని ఓ ఫార్మాస్యూటికల్ ప్లాంట్‌లో 700 కేజీల డ్రగ్‌ను సీజ్ చేశారు. మరోవైపు ఢిల్లీలోని హౌజా ఖాస్ ఏరియాలో దాడులు నిర్వహించి 400 కేజీలను పట్టుకొన్నారు. ఈ మొత్తం మార్కెట్ విలువ ఏకంగా రూ.2,200 కోట్లుగా అంచనా వేశారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ ఘటనపై అదనపు పోలీస్ కమిషనర్ శైలేష్ బాల్కవాడే మాట్లాడుతూ, 'మేము ఆ ఫార్మా ప్లాంట్ ఓనర్‌ను అరెస్టు చేశాం. భీంబీ అలియస్ అనిల్ పరశురాం, కెమికల్ ఇంజినీర్ యువరాజ్ బబన్ భుజ్‌భాయ్‌నవ దీంతో సంబంధం ఉంది' అని పేర్కొన్నారు. తమ బృందం ఢిల్లీ వెళ్లి స్థానిక పోలీసుల సాయంతో అక్కడ దాడులు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ రాకెట్‌లో కొందరు విదేశీయులు, విదేశాల్లోని భారతీయుల హస్తం కూడా ఉన్నట్లు తాము గుర్తించామని పోలీసు కమిషనర్ చెప్పారు. డ్రగ్స్‌ను ప్యాక్ చేయడానికి నిందితులు ఉప్పు గోదాములను వినియోగించినట్లు పేర్కొన్నారు. ఫార్మా కంపెనీ యజమాని, ఈ డ్రగ్ మాఫియా మాస్టర్‌మైండ్ మధ్య సంబంధాలు ఎలా మొదలయ్యాయో గుర్తించేందుకు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మెఫెడ్రిన్ తయారీ, విక్రయంపై పూర్తిస్థాయిలో నిషేధం ఉంది. దీనిని ఉల్లంఘిస్తే ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసులు నమోదు చేయవచ్చు. ప్రస్తుతం స్వాధీనం చేసుకొన్న మాదక ద్రవ్యాన్ని కుర్‌కుంభ నుంచి ఢిల్లీలోని స్టోరేజీ పాయింట్లకు తరలించి భద్రపరుస్తున్నారు. తాజా దాడుల్లో వీటి సరఫరా దారులను కూడా అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.3.58 కోట్లు విలువైన మెఫెడ్రిన్‌ను స్వాధీనం చేసుకొన్నారు. గతేడాది ముంబైలో ఒక కర్మాగారంపై దాడి చేసి రూ.1400 కోట్లు విలువైన మాదక ద్రవ్యాన్ని స్వాధీనం చేసుకొన్నారు.

# నేడు భూమిపై కూలనున్న ఐరోపా ఉపగ్రహం

**బ్రసెల్స్,ఫిబ్రవరి 21:** ఐరోపాకు చెందిన భారీఉపగ్రహం నేడు భూ వాతావరణంలోకి ప్రవేశించనుంది.యూరోపియన్ స్పెస్ ఏజెన్సీకి చెందిన ఓ ఉపగ్రహం నేడు భూమిపై కూలిపోనుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. దాదాపు రెండు టన్నుల బరువున్న ఈ ఆర్ఎస్-2 కక్ష్య నుంచి జారిపోయి భూ వాతావరణానికి సమీపంలో చేరింది. దీనిని 1995లో భూమిని పరిశీలించేందుకు ప్రయోగించారు. 2011లో దీని కాలపరిమితి తీరింది. ఇది నేడు వాతావరణంలోకి ప్రవేశించనుంది. వేగం కారణంగా తలెత్తె ఘర్షణలకు మార్గ మధ్యలోనే చాలా వరకు కాలిపోయిన కొన్ని విడిభాగాలు భూమిపై పడే అవకాశముందని అంచనా వేశారు. నివాస ప్రదేశాలపై ఇవి పడే అవకాశాలు తక్కువ ఉన్నట్లు చెబుతున్నారు. చాలా వరకు శకలాలు సముద్రంలోనే పడతాయి. అంచనా వేస్తున్నారు.'భూ వాతావరణంలోకి చేరే ఈ ఉపగ్రహంలో ఎటువంటి రేడియోధార్మిక, విషపూరిత పదార్థాలు లేవ్న అని ఐరోపా స్పేస్ ఏజెన్సీకి చెందిన ఎర్త్ అబ్జర్వేషన్ గ్రౌండ్ సెగ్మెంట్ డిపార్ట్‌మెంట్ పేర్కొంది. 1990లో ప్రయోగించిన రెండు అత్యంత కీలకమైన ఉపగ్రహాల్లో ఇది కూడా ఒకటి. వీటిని ఐరోపా భూ పరిశీలనలో గ్రౌండ్ ఫాదర్స్‌గా అభివర్ణిస్తున్నారు.

ఇఆర్ఎస్-2 ఓజోన్‌పొర పని తీరును అంచనా వేసేందుకు కూడా వినియోగించారు. తొలుత దీనిని 780 కిలోమీటర్ల ఎత్తుకు చేర్చగా 2011లో తుది ఇంధనం మండించే నాటికి ఇది 570కిలో మీటర్ల ఎత్తుకు చేరింది. మరో 15 ఏళ్ల తర్వాత భూమిపై పడుతుందని అప్పట్లోనే అంచనా వేశారు. అంతర్గత ఫ్యానల్స్,లోహపు విడిభాగాలు, ఇంధన, ప్రెజర్ టాంకులు వంటివి భూమిపై పడే అవకాశాలున్నాయి.

## అన్నదాతలకు ఆసరాగా నిలుస్తాం: మల్లికార్జున్ ఖర్గే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ అన్నదాతలు చేపట్టిన ఆందోళనకు కాంగ్రెస్ అన్నిరకాలుగా బాసటగా నిలుస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లి కార్జున్ ఖర్గే బుధవారం స్పష్టం చేశారు.కనీస మద్దతు ధరకు చట్టబద్ధతు కల్పించాలని కోరుతూ అన్నదాతలు చేపట్టిన ఆందోళనకు చేపట్టిన రైతులకు కాంగ్రెస్‌పార్టీ వెన్నంటి ఉంటుందని, వారి న్యాయమైన డిమాండ్లనుకేంద్రం పరిష్కరించాలని తమ పార్టీ కోరుతుందని వివరించారు.రైతుల సమస్యలను తామ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరుసామని, ఎంఎస్‌పీకోసం చట్టాన్ని తీసుకు వస్తామని ఖర్గే హామీఇచ్చారు.రైతులకు ప్రభుత్వం అందించే ఎంఎస్‌సీ రెట్టింపు చేస్తామని 2014 ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ప్రధాని నరేంద్రమోడీ ఇప్పటి వరకు హామీల ఊసేత్తలేదని అన్నారు. ఎంఎస్‌పీ అమలు చేయాలని రైతులు ఎప్పటి నుంచో కోరుతున్నా మోడీ సర్కారు పట్టించుకోలేదని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ పట్వారి ఆందోళన వ్యక్తం చేశారు.ఎంఎస్ స్వామినాథన్ నివేదిక సిఫారుసలను మోడీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ కాషాయ పాలకులపై విరుకుచుకు పడ్డారు. దేశంలో 14లక్ష లకోట్ల విలువైన బ్యాంకు రుణాలను మాఫీ చేశారుని, రూ.1.8లక్షల కోట్ల కార్పొరేట్ రుణాలను మాఫీ చేశారిన,కానీ కొద్ది మొత్తంలోనైనా రైతు రుణాలను మాత్రం మాఫీ చేయలేదని రాహుల్ ఎద్దేవా చేశారు.

## ప్రముఖ రేడియో ప్రెజెంటర్ అమీన్ సయానీ మృతి




**ముంబై, ఫిబ్రవరి 21:** ప్రముఖ రేడియో ప్రెజెంటర్ అమీన్ సయానీ మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. పాపులర్ 'బినాకా గీత్ మాలా' కార్యక్రమం వెనుక ఉండే వాయిస్ ఆయనదే. ఈ కార్యక్రమం ఆయనకు ఎంతగానో పేరు తెచ్చిపెట్టింది. ఆయనకు ప్రస్తుతం 90 యేళ్ల వయసు. మంగళవారం రాత్రి అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో హుటాహుటినా ఆసుపత్రికి తరలించినట్లు ఆయన కుమారుడు రాజిల్ సయానీ తెలిపారు. రాత్రి ఆయన తుదిశ్వాస విడిచినట్లు చెప్పారు. ఆయన రేడియోలో తనను తాను 'నమస్కార్ భాయి యోం ఔర్ బెహ్నో, మై ఆప్కా దోస్త్ అమీన్ సయానీ బోల్ రహా హూన్' అనే డైలాగ్‌తో పరిచయం చేసుకునేవారు. ఇదే ఆయన్ను ప్రేక్షకులకు మరింత దగ్గర చేయడమే కాకుండా మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆయన డిసెంబర్ 21, 1932న ముంబైలో సాహితివేత్తల కుటుంబంలో జన్మించారు. కాగా ఆయన మృతి పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. ప్రముఖ టెలివిజన్ రాజ్‌దీప్ సర్దేశాయి అమీన్ సయానీని ఉద్దేశించి ఓ లెజెండర్ గాత్రం మన నుంచి దూరమయింది. ఆయన 'బినాకా గీత్ మాలా', బోర్న్ విటా క్విజ్ వంటి కార్యక్రమంల్లో తన గాత్రంతో ప్రేక్షకులను అలరించారు. అంతేకాకుండా 50 వేలకుపైగా రేడియో షోలు చేసిన వ్యక్తిగా రికార్డు సృష్టించిన గొప్ప వ్యక్తి కనుమరుగవ్వడం బాధకరమైన విషయమంటూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## దేశంలో కరోనా తాజాకేసులు-161
### మరో ఇద్దరు మృతి

**ప్రభాతవార్త ప్రధానప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి21:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 161 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ఇద్దరు మృతి. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,28,429కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,94,075 మంది కోలుకోగా 879 మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,475కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,831కి చేరగా, 80,27,006మంది వరకు కోలుకున్నారు.

## సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది
# ఫాలీ నారిమన్ కన్నుమూత



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ప్రముఖ న్యాయ నిపుణుడు, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది ఫాలీ నారీమన్ (95) కన్నుమూశారు. బుధవారం ఉదయం ఢిల్లీలోని ఆయన స్వగృహంలో తుదిశ్వాస విడిచారు. బాంబే హైకోర్టులో న్యాయవాదిగా తన వృత్తి జీవితాన్ని ప్రారంభించిన నారీమన్, సుప్రీంకోర్టు న్యాయవాదిగా నియమితులు కావడంతో ఢిల్లీ వెళ్లారు. 1972లో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను అడిషనల్ సొలిసిటర్ జనరల్‌గా నియమించింది. 1975లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటించడాన్ని నిరసిస్తూ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన కుమారుల్లో ఒకరైన జస్టిస్ రోహింటన్ నారీమన్ సుప్రీంకోర్టు న్యాయ మూర్తిగా పని చేశారు. 2011 నుంచి 2013 వరకు ఆయన కూడా సొలిసిటర్ జనరల్‌గా విధులు నిర్వర్తించారు. 1991 నుంచి 2010 వరకు బార్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాకు ఫాలీ నారీమన్ అధ్యక్షుడిగా పనిచేశారు. 1991లో పద్మభూషణ్, 2007లో పద్మవిభూ షణ్ పురస్కారాలు అందుకున్నారు. 1999నుంచి 2005వరకు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు.

తాను రాసిన బిఫోర్ మెమరీ ఫేడ్స్ ఆటోబయోగ్రఫీలో ' సెక్యులర్ దేశంలో జీవించాను..మంచి పేరు తెచ్చుకున్నాను.. దేవుడు దయ చూపితే సెక్యులర్ భారత్‌లో తుదిశ్వాస విడుస్తా'...అని సగర్వంగా ప్రకటించారు. మైలురాయి అనదగ్గ కేసులను ఆయన వాదించారు. శంకరి ప్రసాద్ దియో వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, కేశవానంద భారతి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ, ఐటి గోలక్‌నాథ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ పంజాబ్ , మినర్వా మిల్స్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా, టిఎంఎ పాయ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్నాటక..అయితే, ఆయన జీవితంలో వాదించిన కేసుల్లో భోపాల్ గ్యాస్ విషాదం కూడా ఒకటి..ఈ విషాదానికి యూని యన్ కార్బైడ్ కార్పోరేషన్‌దే బాధ్యత... ఈ కేసులో యాజమాన్యం తరపున వాదించడం తాను చేసిన పెద్ద తప్పిదంగా ఆయన అంగీకరిం చడం విశేషం. అంతేగాక గొప్ప మానవతావాది కూడా...నర్మదా ప్రాజెక్టు నిర్మాణం సందర్భంగా గుజరాత్ ప్రభుత్వం తరపున వాదించేందుకు నిరాకరించారు. బాధితులకు న్యాయం చేయాలని ఆనాడు గుజరాత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసి తనలోని మానవతావాదాన్ని చాటుకున్నారు. ఒక తరం ముగిసిందంటూ నారీమన్ మృతిపై కాంగ్రెస్ నేత అభిషేక్ సింఘ్వీ, సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వంటి న్యాయ నిపుణులు సంతాపం ప్రకటించారు.

## వివాహం తర్వాత సైన్యంలో నర్సు తొలగింపు
### రూ.60 లక్షలు, ఉద్యోగం ఇవ్వాలని సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** వివాహం కారణంగా ఒక మహిళను ఉద్యోగం నుంచి తొలగించడం వివక్షాపూరితమైనదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. లింగ వివక్షను చూపే ఏ చట్టాన్ని రాజ్యాంగం అనుమతించబోదని స్పష్టం చేసింది. సైన్యంలో నర్సుగా పనిచేసిన ఓ మహిళను వివాహం అనంతరం తొలగించిన కేసు విచారణలో భాగంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. అలాగే ఆమెకు రూ.60 లక్షల బకాయిలు చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వివాహం అనంతరం సెలినాజాన్ అనే నర్సును 1988లో విధుల నుంచి తొలగించారు. అప్పుడు ఆమె సైన్యంలో లెఫ్టినెంట్ హోదాలో ఉన్నారు. తనను తొలగించడంపై 2012లో సాయుధ దళాల ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా, తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ తీర్పు ఇచ్చింది. ఆ ఆదేశాలను

2019లో అత్యున్నత న్యాయస్థానంలో కేంద్రం సవాలు చేసింది. ఇరు వర్గాల వాదనలు విన్న జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం ఇటీవల తీర్పు వెలువరించింది. ట్రిబ్యునల్ తీర్పులో ఎలాంటి జోక్యం అవసరం లేదని ధర్మాసనం పేర్కొంది. వివాహ కారణాలతో మిలిటరీ నర్సింగ్ సర్వీస్ నుంచి తొలగించేందుకు అనుమతించే నిబంధనలను 1995లో ఉపసంహరరించుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించింది. బాధితురాలు ప్రైవేటుగా కొంతకాలం నర్సుగా పనిచేసిన విషయాన్ని గుర్తుచేసింది. అయితే తిరిగి విధుల్లోకి తీసుకోవాలంటూ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును సవరించింది. ఆమెకు బకాయిల రూపంలో రూ.60లక్షలు చెల్లించాలని కేంద్రాన్ని ఆదేశించింది. సుప్రీం ఆదేశాలు అందిన ఎనిమిది వారాల్లోగా ప్రభుత్వం ఈ చెల్లింపులు చేయాలని ఆదేశించింది.

22-2pg6exHMNWJQE.qxd:22-2pg6exHMNWJQE.qxd 22/02/24 12:00 AM Page 1



# శ్రీశైల మల్లన్న క్షేత్రంలో వైభవంగా మహాకుంభాభిషేకం

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి21,ప్రభాతవార్త** అష్టధశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో వైభవంగా మహాకుంభాభిషేక మహోత్సం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ నెల 16 వ ఏతదిన ప్రారంభమైన కుంభాభిషేక మహోత్సవ క్రతువులు నేటితో ముగిసాయి. ఈ మహాకుంభాభిషేక మహోత్సవంకు కంచికామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతీ మహాస్వామి, శ్రీశైల జగద్గురు పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ చెన్నసిద్ధరామ పండితారాధ్య శివాచార్య మహాస్వామి, పుష్పగిరి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ విధ్యాశంకర బారతీ మహాసా ్వమి, కాశీ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మల్లికార్జున విశ్వారాధ్య శివాచార్య మహాస్వామివార్లు మహాకుంభాభిషేకంలో పాల్గొన్నారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో ఏపి ఉపముఖ్యమంత్రి మరియు దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర దేవదాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వళవన్, రాష్ట్ర దేవదాయశాఖ కమీషనర్ ఎస్. సత్యనారాయణ, నంద్యాల ఏపి పోచాబ్రహ్మా నందరెడ్డి, శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి, ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, శ్రీశైల దేవస్థానం ఈఓ డి. పెద్దిరాజు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ మహాకుంభాభిషేకం ప్రధానాలయంలో శివాజీ గోపుర పునర్నిర్మాణం, ఆలయప్రాంగణం లోని ఉపాలయాల పునరుద్ధరణ, పంచ మఠాలలోని మూడు మఠాల పునరుద్ధరణ మరియు ఆయా ఉపాలయాలో, మఠాలలో, శివలింగ, నందీశ్వరుల ప్రతిష్ట సందర్భగా ఈ మహా కుంభాభిషేకం జరిపించబడింది. ఈ కుంభాభిషేక మహోత్సవం అత్యంత కట్టుదిట్టమైన భద్రత నడుమ కార్యక్రమం జరిపించారు. ఈ కుంభాభిషేకం చేసినందువల్ల ఆలయ విమాన శిఖరాన్ని దర్శించినంతనే చతుర్విధ పురుషార్ధసిద్ధి, మానసిక ప్రశాంతత, భక్తి, అద్యాత్మిక పరిపుష్టి, ఆయు ర్వృద్ధి, కీర్తి జయం కలుగుతాయని, శారీరక, మానసిక వ్యాదులు నశిస్తాయని, సకల ఆపదలు తోలుగుతాయని, అబివృద్ధి చేకూరుతుందని చెప్పబడుతోంది. శ్రీగిరి మహాకుంభాభిషేకం నాభూతో నాభవిషత్:మంత్రి కొట్టు:-శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో జరిగిన ఈ మహాకుంభాభిషేకం నాభూతో నాభవిషత్ అని వ్యాక్యనించారు. శ్రీశైలంలో గల భ్రమరాంభా అతిది గృహంలో విలేఖర్ల సమావేశంలో మాట్లడుతూ బారతదేశంలోనే అత్యాద్భుత మహా కుంభాభిషేకం ఈరోజు శ్రీశైల మల్లికార్జునస్వామివారికి ఉత్తర రాజగోపురమైన శివాజీరాజగోపురంకు మహాకుంభాభిషేకం చేయడం జరిగిందని అన్నారు. కుంభాభిషేకా ముహర్తా సమయానికి శ్రీశైలక్షేత్రంలో ఉన్నా 45 ఉపాలయాలు, ప్రాంగణంలోని ఉన్నా 5 రాజగోపురాలు, స్వామివారి గోపురం, అమ్మవారి గోపురం మరియు ఇతర అలయాలు అన్ని గోపురాయాలతో పాటు ఇష్టా కామేశ్వరి అమ్మవారి ఆలయంతోపాటు 45 అలయాల్లో ఒక ప్రణాళిక బద్దంగా ఎకకాలంలో చేసిన మహాకుంభాభిషేకం ఏపి రాష్ట్రంలోనే జరిగిందన్నారు. వ్యాక్యనించారు.



శివాజీ గోపురం కళశప్రతిష్టలో పాల్గొన్న జగద్గురు పీఠాధిపతులు

# రైల్వే బకాయిలను చెల్లించండి డివిజన్ అభివృద్ధికి సహకరించండి

## - సీమ రైల్వే ఫ్రైట్ కస్టమర్స్‌తో డిఆర్ఎం వినీత్ సింగ్




రైల్వే వర్తకుల సమావేశంలో మాట్లాడుతున్న డిఆర్ఎం వినిత్ సింగ్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** రాయలసీమ జిల్లాల్లోని గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో గత కొన్నేళ్లుగా చెల్లించవలసిన పాత బకాయిలను తక్షణం చెలి ంచి డివిజన్ అభివృద్ధికి సహకరించాలని సరుకు రవాణా వర్తకులను డిఆర్ఎం వినీత్ సింగ్ కోరారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయం సమావేశ మందిరంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, సీనియర్ డిఓఎం శ్రావణ్‌కుమార్, సీనియర్ డిసిఎం మనోజ్‌లతో కలిసి, ఆయన డివిజన్ పరిధిలోని సరుకు రవాణ్మా వర్తకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత ఆర్తిక సంవత్సరం కాల వ్యవధి మార్చి 31తో ముగుస్తున్నందున ఈలోపుగా పాత బకాయిలను చెల్లించాల్సిందిగా కోరారు. అవసరమైతే కొత్తగా లోడింగ్ స్టేషన్లను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. భద్రతకు సంబంధించి మాట్లాడుతూ.. లెవెల్ క్రాసింగ్ గేట్‌లన్నింటిని మూసివేయడం జరుగుతుందన్నారు. స్టేషన్‌లో నుంచి సైడింగ్ వెళ్లే మార్గాలలో వేగాన్ని పెంచుతామని, తమ సరుకుతో వచ్చిన గూడ్స్ రైలు పార్మేషన్‌లను ఆలస్యం చేయకుండా వెంటనే ఆన్ లోడింగ్ చేసి సహకరించాలని, వినియోగదారుల సౌకర్యార్థం సరుకు రవాణా చేసే స్టేషన్లలో మరిన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాయలసీమ జిల్లాల నుంచి వివిధ ప్రాంతాల నుంచి
సరుకు రవాణా చేసే వర్తకులు సమావేశంలో పాల్గొని తమ తమ సమస్యలను రైల్వే అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లారు. సమావేశంలో ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన టిఐలు, సిసిఐలు, గూడ్స్ సూపర్‌వైజర్లు, ఆపరేటింగ్ కమర్షియల్ విభాగాల సంబంధిత సీనియర్ సబార్డినెట్లు తదితరులు పాల్గొన్నారు.

# నారాభువనేశ్వరిని కలసిన డాక్టర్ గుండ్లూరు సురేంద్ర

## - చిత్తూరు ఎంపి టిక్కెట్టు ప్రయత్నిస్తున్నట్లు వెల్లడి

**పుంగనూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** జిల్లాలోని చౌడేపల్లికు చెంది దళిత కుటుంబంలో పుట్టి తన ప్రతిభతో మంచి వైద్యుడుగా ఎదిగి తెలంగాణాలో వైద్యశాలలు నిర్వహిస్తున్న డాక్టర్ గుండ్లూరు సురేంద్రబాబు బుధవారం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరిని కుప్పంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా సురేంద్రబాబు ఆమెకు తాను చిత్తూరు ఎంపిటిక్కెట్టు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు వివరించారు. తన కుటుంబ పరిస్థితుల నుంచి ఎదిగి ఏవిధంగా సమాజసేవలో సాగుతున్న రీతిని ఆమెకు వివరించారు. పీడియాట్రీషన్‌గా రెండు రాష్ట్రాలలో మంచి గుర్తింపు సాధించిన డాక్టర్ సురేంద్రబాబు, స్వామి వివేకానంద స్ఫూర్తితో గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. జాతీయ భావాలు కలిగిన 500 మంది డాక్టర్లతో నేషనల్ డాక్టర్స్ అకాడమీ ద్వారా సమాజ సేవలు విస్తరిస్తున్నారు. ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్ విభాగ ప్రధాన కార్యదర్శిగా, సిరిసిల్లలో అమృత చిన్నపిల్లల వైద్యశాల కూడా నిర్వహిస్తున్నారు. ఇప్పటికే తెలుగుదేశం అధిష్టానం దృష్టిలో పడిన ఈయువ డాక్టర్ బుధ వారం నిజంగెలవాలి కార్యక్రమంలో భాగంగా కుప్పం, పుంగనూరులలో పర్యటిస్తున్న నారా భువనేశ్వరిదేవిని కలిసి తన ప్రయత్నాన్ని వివరించడంతో ఆమె కూడా సానుకూలముగా స్పందించి ఆల్‌ద బెస్ట్ చెప్పినట్లు తెలిసింది. చిత్తూరు ఎంపి టిక్కెట్టుకు ఇప్పటికే వైకాపా అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపి ఎన్. రెడ్డెప్పను ప్రకటించగా, తెలుగుదేశం నుంచి పోటీచేసేందుకు ప్రయత్నిసు_న్న ఆశావహులలో డాక్టర్ గుండ్లూరు సురేంద్రబాబు పేరు ప్రధానంగా వినిపిస్తోంది. ఈక్రమంలో ఆయన నారాభువనేశ్వరీదేవిని కలవడం మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.

# యేటి ఉత్సవానికి విస్తృత ఏర్పాట్లు, స్వర్ణముఖి ముస్తాబు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త** దక్షిణ కైలాసం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సిద్ధమౌతుంది. ఈ మేరకు అధికారులు చక చకా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. ఈ ఏడాది ఇటు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, మరో వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఉత్సవాలను జనరంజకంగా నిర్వహించుటకు అధికారులను పరుగులు తీయిస్తున్నారు. ఈ నెల 24న జరిగే ఉత్సవాలకు భారీ ఎత్తున జనం తరలి వస్తారని భావించి చర్యలు తీసుకుంటున్నారు. వేలాది మంది చక్రస్నానానికి హాజరౌతారనే అంచనాలతో ఇక మీదట శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేపట్టారు. ఇక నదిలో ప్రతి ఏడాది సద్యోముక్తి ఉత్స వంలో మహిళా భక్తులు ఉత్సవాల్లో తోసులాట చోటు చేసుక ుంటుంది. ఈ సమస్యపై అవగాహన ఉన్న చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇక్కడ ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. బుధవారం ఆలయ ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు కలసి ఏటి ఉత్సవం ఏర్పాట్లు గురించి ఇంజనీరింగ్ అధికారులు వివరించారు. సద్యోముక్తి కి ఏర్పాట్లు పూర్తి చేసామని ఇఇ నూకారత్నం వివరణ ఇచ్చారు. మహాశివరాత్రికి ముందు వచ్చే పెద్ద ఉత్సవం ఏటి ఉత్సవం, సద్యోముక్తి ఉత్సవం, త్రిశూల స్నానం అని పిలుస్తారు. ఈ ఉత్సవం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు సంకేతం. ఈ రోజు పంచమూర్తుల ఉరేగింపు కన్నుల పండువగా నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో జరిగే 'ఏటి ఉత్సవానికి' భారీ ఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. ఉదయం ఆలయం నుంచి పంచమూర్తుల్ని జీవనది స్వర్ణముఖి నదిలోకి తరలిస్తారు. ఇక్కడ వేదపండితులు వేద మంత్రాల్ని పఠిస్తూ సద్యోముక్తి ప్రాధాన్యతను వివరిస్తూ స్వామి అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహిస్తారు. త్రిశూలాన్ని జీవనది పవిత్ర నీటిలో స్నానమాచరింపజేస్తారు. ఇందుకు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. శుద్దనీటిని ఏర్పాటు చేశారు. గతానుభవాల దృష్టి ఇక్కడ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఏర్పాటు చేశారు. తోసు లాట తొక్కిసలాట జరగకుండా వచ్చే మహిళా భక్తులు ప్రశాంతంగా కూర్చొని ఉత్సవాల్ని తిలకించే విధంగా ఏర్పాట్లు చేశారు. ప్రత్యేకంగా వేదికలను రూపొందించారు. కాగా చలమలో భక్తులు మునిగి మొక్కులు తీర్చుకోవటం ఆనవాయితి. ఇందుకు ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు.
చలమ చుట్టూబారికేడ్లను ఏర్పాటు చేస్తున్నారు. మహాశివరాత్రి పది రోజుల ముందు వచ్చే ఈ కార్యక్రమాల్ని మాఘపౌర్ణమి సందర్భంగా ఏర్పాటు చేయటం ఆనవాయితి. ఇందుకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారు. త్రిశూల స్నామాచరించే స్వర్ణముఖి నదిలో స్వామి అమ్మవార్లను ప్రతిష్టించే చోట సర్వాంగ సుందరంగా శోభాయమానంగా తీర్చి దిద్దుతున్నారు. త్రిశూల స్నానంకు భక్తులు అధిక సంఖ్యలో హాజరౌతారని భావిస్తున్నారు. దాంతో విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. ఈ నేపథ్యంలో బుధవారం పరిశీలనల్లో డెప్యూటీ ఇఓలు ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఏకాంబరం, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఇఇ నూకారత్నం, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, ఎఇఓ సతీష్‌మాలిక్, సూపరింటెండెంట్‌లు నాగభూషణం యాదవ్, శ్రీహరి, టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, రాజేశ్వరి, వెంకటస్వామి, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్, పారోహితుడు అర్ధగిరి స్వామి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటస్వామి వర్క్ ఇన్స్‌పెక్టర్ ప్రతాప్, సూర్య ప్రసాద్ పాల్గొన్నారు.

# మత్స్యకారజాతికి చంద్రశేఖర్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి

## ఎపిఫిషర్‌మెన్ జెఎసి సెక్రటరీ సైకం రాజశేఖర్ డిమాండ్




మీడియాతో మాట్లాడుతున్న సైకం రాజశేఖర్

**విజయవాడ, జనవరి 20, ప్రభాత'వార్త' :** మత్సకారుల మనోభావాలను గాయపరిచిన చంద్రశేఖర్‌రెడ్డి మత్సకారజాతికి భేషరతుగా క్షమాపణ చెప్పాలంటూ ఏపి ఫిషర్‌మెన్ జెఎసి సెక్రటరీ సైకం రాజశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా మత్స్యకారజాతిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవమానపరుస్తూ భౌతిక దాడులకు దిగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా ద్వారంపూడి వ్యాఖ్యలనుండి మాచర్లలో పోలీసుల వేధింపులు తట్టుకోలేక దుర్గారావ్ బలవత్మరణం, అనం తపురం మత్సకార విలేకరి బెస్తకృష్ణ, సుళ్ళూరు పేట ఎమ్మెల్యే సంజీవయ్య మత్సకారుల సమస్యలు పరిష్కరించాలని తమ సమస్యలు చెప్పుకోడానికి వెళితే ఈ కుక్కల గొడవేంటని హేళనచేసేలా అవమానపరిచేలా విపరీత వ్యాఖ్యలు చేసిన సంఘటనలు ప్రభుత్వ ప్రోద్భలంతోనే జరుగుతున్నాయన్నారు. ఈ సంఘటనలకు కారణమైన వారిని వెంటనే బర్తరఫ్ చేయాలని వైఎస్ఆర్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధ్యులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బహిరంగంగా చంద్ర శేఖర్‌రెడ్డి క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహేష్ తదితర నేతలు పాల్గొన్నారు.

# పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా రవికుమార్ నియామకం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (నెడ్ కాప్) రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన వేల్పుల రవికుమార్‌ను నియమిస్తూ సంస్థ స్పెషల్ ప్రిన్సిపల్ సెక్రటరీ విజయనంద్ ఉత్తర్వులు జారీచేశారు. జగ్గయ్యపేట ఎం ఎల్‌ఏ, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సిఫార్స్‌తో సం బంధితశాఖ అధికారులు నియామక ఉత్తర్వులు విడుదలచేశారు. చెందిన వేల్పుల రవికుమార్ సతీమణి పద్మకుమారి పెనుగంచిప్రోలు సర్పంచ్‌గా వ్యవహరిస్తుండగా, రవికుమార్ నిజాయితీగా ఉదయభాను అనుచరునిగా రాజకీయాల్లో కొనసాగుతున్నారు.

# ఇద్దరు మావోయిస్టు సానుభూతిపరుల అరెస్టు

## పేలుపదార్థాలతో పాటు ద్విచక్రవాహనం సీజ్



పోలీసులు సీజ్ చేసిన పేలుడు పదార్థాలు

**చింతూరు డిశంబర్ 21 ప్రభాతవార్త** మావోయిస్టులకు పేలుడు పదార్థాలు సరఫరా చేస్తున్న ఇద్దరు మావోయిస్టు సానుభూతి పరులను చింతూరు పోలీసులు బుధవారం అరెస్టు చేసి వారి వద్ద పేలుడు పదార్థాలు, ద్విచక్రవాహనాన్ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా చింతూరు ఎయస్‌పి కార్యాలయంలో ఒయస్‌డి మహేశ్వర్‌రెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టులకు పేలుడు పదార్థాలు సరఫరా అవుతున్నట్టు చింతూరు పోలీసులకు పక్కాసమాచారం అందిందని, దాంతో ఎపి-తెలంగాణా-ఛత్తీస్‌ఘడ్‌లను కలిపే జాతీయ రహదారి యన్. హెచ్. 30పై వీరాపురం గ్రామం వద్ద బుధవారం ఉదయం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టగా పోలీసులను పసిగట్టిన ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనాన్ని వెనక్కు తిప్పుకొని పారిపోతుండగా వారిని వెంబడించి పట్టుకొని తనఖీ చేయగా వారి వద్ద ఉన్న సంచిలో 95 డిటోనేటర్లు, 15మీటర్ల వైరు, 190 జిలెటెన్ స్టిక్స్, రూ॥13వేల నగదు, మావోయిస్టులు సామాన్లు తెమ్మని రాసిచ్చిన చీటి పట్టుబడ్డాయని, దాంతో వారి వద్ద ఉన్న పేలుడు పదార్థాలు, సిజి26ఇ8915 నెంబరు గల స్కూటి(ద్విచక్రవాహనాన్ని) సీజ్ చేశామని తెలిపారు. వారిని విచారించగా వారిలో ఒకరు నక్కా దావీదు, అనతంపల్లి గ్రామం, మల్కనగిరి జిల్లా, ఒరిస్సా రాష్ట్రం, మరో వ్యక్తి విజయ్ విశ్వాస్ సుకుమా జిల్లా ఛత్తీస్‌ఘడ్ చెందిన వ్యక్తులుగా స్పష్టమైందని, గతంలో వీరిద్దరు గత సెప్టెంబరు, అక్టోబర్ మాసాల్లో ఖమ్మం-సూర్యపేట మద్య పేలుడు పదార్థాలు కొనుగోలు చేసి మావోయిస్టులకు సరఫరా చేసినట్టు తెలిందన్నారు. దాంతో ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్టు ఒయస్‌డి తెలిపారు. ఈ సమావేశంలో చింతూరు సిఐ గజేంద్రకుమార్, యస్. ఐ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వైఎస్సార్సీ ప్రభుత్వం దోచుకోవటంలో నంబర్ వన్

## - టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకోవటంలో నెంబర్ వన్ స్థానాన్ని సాధించుకుందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ఆరోపించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 26వ వార్డులో బుధవారం జరిగిన బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజావ్యతిరేక విధానాలతో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం అరాచకాలకు పాల్పడుతుందంటూ తన పర్యటనలో ప్రజలకు వివరిస్తూ, రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఏవిధంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నారో తెలియజేస్తూ సూపర్ సిక్స్ మేనిఫెస్టో కరపత్రాలను పంచిపెట్టారు. రాష్ట్రంలో గడచిన ఐదేండ్లలో యువతకు ఉపాధిలేక నిరుద్యోగం తాండవిస్తుందన్నారు. నారా చంద్రబాబునాయుడు మాత్రమే రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దే సమర్థుడన్నారు. యువత తమ తలరాతను తామే రాసుకోవాలని, పరిశ్రమలు, కంపెనీలు రావాలన్నా, యువత జీవితాల్లో వెలుగులు కావాలన్నా చంద్రన్న రావాల్సిన అవసరం ఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలు సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యటం తథ్యమన్నారు.

# కళ్యాణదుర్గం టిడిపిలో అనూహ్య పరిణామం

## - విభేదాలు విస్మరించి కలసిన వైరి వర్గాలు

**అనంతపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీలో అనూహ్యమైన పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. టిడిపి టికెట్ కోసం ఇద్దరు నేతలు ఫోటాపోటీగా ఇన్నాళ్లూ ప్రజలు ముందుగా ప్రజల ముందుకెళ్లి ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకున్నారు. గ్రూపుల వారీగా కార్యక్రమాలు నడిపారు. అయితే ఆ ఇద్దరు నేతలు ఒక వేదిక మీదికి వచ్చి మాట్లాడడం చర్చినయాంశంగా మారింది. ఇటీవల ప్రముఖ వ్యాపారవేత్త, ఎస్ఆర్ కన్‌స్ట్రక్షన్స్ అధినేత అలిమినేని సురేంద్రబాబు తమకు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు నుంచి కళ్యాణదుర్గం టికెట్టు ఇస్తున్నట్లు సంకేతాలు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోసం అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో టిడిపి క్యాంపు కార్యాలయం స్వగృహ నిర్మాణానికి శంకుస్థాపన చేసి కార్యకలాపాలకు శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇంతకాలం ఉప్పు నిపులా ఉన్న క ళ్యాణదుర్గం నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి వర్గాలు తమ ఇద్దరి మధ్య నెలకొన్న విబేధాల నేపథ్యంలో మూడో వ్యక్తికి టికెట్టు దక్కే అవకాశం ఉందన్న భావనల మధ్య అనూహ్యంగా బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రెండు వర్గాలు ఒకే వేదిక పైన కలిశారు. రెండు వర్గాలకు సంబంధించిన టిడిపి నాయకులు, కార్యకర్తలను అందరినీ సమావేశ పరిచి కళ్యాణదుర్గంలో తెలుగుదేశం పార్టీ కోసం రెండు వర్గాలు వేరువేరుగా పని చేసిన మాట వాస్తవమేనని చిన్నచిన్న మన్పర్థాలు కారణంగా విడివిడిగా కార్యక్రమాలు నిర్వహజంచామని, అయితే తమలో ఉన్న విభేదాలను ఆసరాగా తీసుకొని కొందరు వ్యాపారులు కాంట్రాక్టర్లు కళ్యాణదుర్గం నియోజకవర్గంలో రాజకీయం చేసేందుకు తెగబడుతున్నారని, ఈ నేథ్యంలో తాము విబేధాలు విస్మరించి రెండు వర్గాలు కలిసికట్టుగా పనిచేసే కళ్యాణదుర్గంలో తెలుగుదేశం జెండాను ఎగురవేసేందుకు సన్నద్ధం కావాలని, ఇప్పటి వరకు తెలుగుదేశం అధినేత అభ్యర్థిత్వంపై ఎలాంటి ప్రకటన చేయలేదని కనుక సమిష్టి పోరాటంతో ముందుకు సాగుదామని ఇన్‌చార్జ్ ఉమా మహేశ్వరనాయుడు మాజీ ఎమె ్మల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరిలు సంయుక్తంగా ప్రకటించి సంచలనం సృష్టించారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జ్‌గా ఉమామహేశ్వరనాయుడు, మాజీ ఎమ్మెల్యేగా ఉన్నం హనుమంతరాయ చౌదరిలు టికెట్ కోసం పోరాటం చేస్తూనే ఉన్నామని అయితే ఇంత కాలం పార్టీ కోసం జెండా పట్టిన ఏ నాయకుడైనా టికెట్ వస్తే వారి కోసం కలిసికట్టుగా పని చేద్దామని పిలుపునివ్వడం గమనార్హం.

# మున్సిపల్ సిబ్బంది కౌన్సిలర్లను ఖాతరు చేయటంలేదని ధ్వజమెత్తిన అధికార, ప్రతిపక్ష సభ్యులు

## - రూ.19.60 కోట్ల ప్రారంభనిల్వతో ఏకగ్రీవంగా ఆమోదమైన జగ్గయ్యపేట మున్సిపల్ బడ్జెట్



మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అధికారుల పనితీరులను ఆక్షేపిస్తూ ప్రశ్నిస్తున్న చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర.

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పురపాలక సంఘ 2024-25 వార్షిక బడ్జెట్ సమావేశంలో సుధీర్ఘంగా చర్చించిన కౌన్సిల్ సభ్యులు తుదకు రూ.19,60, 27,686ల ప్రారంభనిల్వతో ప్రతిపాదించిన అంచనాల బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అయితే సమావేశంలో అధికార, ప్రతిపక్ష సభ్యులు మున్సిపల్ సిబ్బంది కౌన్సిలర్లను ఖాతరుచేయటంలేదని మండిపడ్డారు. బుధవారం బడ్జెట్ ప్రత్యేక కౌన్సిల్ సమావేశం బుధవారం చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అధ్యక్షతన జరిగింది. పట్టణంలో అనధికార లేఅవుట్లు కొనసాగుతున్నా అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవటం లేదంటూ టిడిపి కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు ప్రశ్నించారు. అక్రమ లేఅవుట్లతో వ్యాపారాలు జరుగుతుంటే అధికారులు ఏమి చేస్తున్నారంటూ టిడిపి కౌన్సిలర్ నకిరికంటి వెంకట్ ధ్వజమెత్తారు. ఇందుకు చైర్మన్ స్పందిస్తూ అవసరమైన చర్యలు తప్పవంటూ కమిషనర్ మల్లేశ్వరరావును వివరణ కోరారు. ఇందుకు కమిషనర్ మాట్లాడుతూ అక్రమ లేఅవుట్లకు సంబంధించి సమాచారం సేకరించామని, వారికి నోటీసులు జారీచేస్తున్నామని అన్నారు. పట్టణాభివృద్ధిపై చర్చిస్తున్న సందర్భంలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎవరు ఏమి మాట్లాడుతున్నారో అర్థం కాని రీతిలో ఇరుపక్షాల వారు స్వరంపెంచి వాదప్రతివాదాలు చేసుకోవటంతో సభలో గంద్రగోళ వాతావరణం నెలకుంది. పట్టణానికి కృష్ణాజలాలు వస్తున్నాయా లేవా అంటూ రామలక్ష్మి ౖ ప్రశ్నించగా డిఇఇ శివకోటేశ్వరరావు మాట్లాడుతూ కొన్నిట్యాంకులకు ఇస్తున్నామని, మరమ్మతులు ఉన్నప్పుడు మాత్రం పాలేటి నీటిని పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ పి రోశయ్య, కోఆప్షన్ సభ్యులు ఖాదర్‌ఖాన్ మాట్లాడుతూ పట్టణంలో శానిటేషన్ నిర్వహణ పరమ ధరిద్రంగా ఉన్నదని, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. మున్సిపల్ సిబ్బంది సమయపాలన పాటించటం లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇందుకు చైర్మన్ సమాధానమిస్తూ ఇక నుండి ఉదయం గం.10.30ల కల్లా విధుల్లోకి రాని వారిపై చర్యలు తీసుకుంటామని, అలాగే మూమెంట్ రిజిస్టర్స్‌ను కూడా సిబ్బంది విధిగా నిర్వహించాలని కమిషనర్‌ను ఆదేశించారు. 1వ వార్డులో నెల రోజులుగా మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్ సామినేని మనోహర్ ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా, తాను కూడా సమస్య గురించి అధికారులకు తెలియజేసినా ఎందుకు పట్టించుకోవటం లేదంటూ వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకర్ విచారం వ్యక్తంచేశారు.

# శిక్షణ నైపుణ్యంతో ఏరంగంలోనైనా యువతకు ఉపాధి అవకాశాలు

## - రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కిల్ ట్రైనింగ్ సెంటర్లు ద్వారా శిక్షణ పొందితే ఏ రంగంలోనైనా స్తిరపడవచ్చని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైస్ డెవలప్మెంట్ ఇన్ ఏపీ (సిడాప్) దీన్ దయాల్ ఉపాధ్యయ గ్రామీణ కౌశల్ యోజన (డిడియూజికె వై) ద్వారా శిక్షణ పొంది బహుళ జాతీయ కంపెనీల్లో అత్యున్నతమైన ఉద్యోగాలు పొందిన యువతతో పూర్వ విద్యార్థుల సమ్మేళనం (అల్యూమిని మీట్) కార్యక్రమం బుధవారం విజయవాడలోని తమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గృహ నిర్మాణ శాఖామం త్రి జోగి రమేష్ మాట్లాడుతూ పేద విద్యార్థుల్లో చదవాలన్న ఆసక్తి ఉండి చదువుకోలేకపోయిన లక్షలాది మందికి జగనన్న ప్రభుత్వం చుక్కానిలా నిలిచిందన్నారు. విద్యార్థులకు ఆసక్తి వున్న రంగాల్లో నైపుణ్య శిక్షణ ఉచితంగా అందించి పేరున్న సంస్థల్లో ఉపాధి పొందేలా చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఆర్థిక స్థోమత సహకరించక చదువును మధ్యలోనే ఆపివేసిన వారికి సైతం శిక్షణ ఇచ్చి వారి కాళ్లపై వారు నిలబడేలా చేయడం సంతోషకరమన్నారు ఉపాధి పొందిన వారు మరోపది మందికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడంలో సీడాప్ స్కిల్ డవలప్‌మెంట్ సంస్థలు చేస్తున్న కృషిని కొనియాడారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా మన యువతకు రాష్ట్ర ప్రభుత్వం శిక్షణ ఇచ్చి తామున్న ప్రాంతంలోనే ఉపాధి పొందేలా చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద సంఖ్యలో యువతను కలిగిఉందని అందుకునే ప్రపంచ దేశాలు ఇప్పుడు మన దేశంవైపు చూస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న పారిశ్రామిక విధానాలతో దిగ్గజ సంస్థలు పెద్ద సంఖ్యలో రాష్ట్రానికి తరలిరావటం శుభసూచకమని మంత్రి జోగి రమేష్ అన్నారు.

# 24న కలెక్టర్లతో ధరణి కమిటీ భేటీ

## రేపు విడియో కాన్ఫరెన్స్‌లో పలు వివరాలపై సమగ్ర అధ్యయనం

### అజెండా పంపిన కమిటీ, కలెక్టర్లు సిద్ధంగా ఉండాలని ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఆర్వోఆర్ చట్ట సవరణ, పాత రెవెన్యూ పాలనే లక్ష్యంగా ఈ నెల 24న ధరణి కమిటీ కలెక్టర్లతో భేటీ కానుంది. అన్ని స్థాయిల్లో తహశీల్దార్లు, ఆర్డీవోలు, జేసీలకు మళ్లీ బాధ్యతల విభజన, క్షేత్ర స్థాయిలో వీఆర్ఏ, వీఆర్వోల పునరుద్ధరణ, మెరుగైన భూపరిపాలనకు కలెక్టర్లతో సమావేశమై ప్రభుత్వానికి అందించే నివేదికలో పొందుపర్చేందుకు కమిటీ రెడీ అయింది. ఈ నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ విధానంలో ధరణి సమస్యలు, లోపాలు, పరిష్కార మార్గాలతో ఉదయం 10.30 గంటలకు చర్చించనుంది.

ఈ సమా వేశంలో ధరణిలో పెండింగ్ దరఖాస్తులు, ఎందుకు పెండింగ్‌లో పెట్టారో వాటి కారణాలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు వంటి వాటితోపాటు పలు వివరాలను రెడీగా పెట్టుకోవాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నిషే ధిత జాబితా(సెక్షన్ 22ఏ)లోని ఆస్తుల వివరాలు ఈ జాబితా సవరణకు, తప్పొప్పుల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, అడ్‌హక్ ల్యాండ్ ట్రిబ్యునల్స్ డిస్పోజ్ చేసిన కేసులు, ముందుకు వెళ్లేందుకు తీసుకోవాల్సిన చర్యలు, సాదాబైనా మాల స్టేటస్ వివరాలు, ఆర్ఎస్ఆర్, సేత్వా ర్‌లలో నమోదుకాని, తప్పుడు నమోదు భూ ముల వివరాలు, ఆర్వోఆర్ చట్టంలో మార్పులు, వివిధ స్థాయిల్లో రెవెన్యూ వ్యవస్థల పనితీరు, తహశీదార్లందరు, ఆర్డీవోలు, జాయింట్ కలెక్టర్లకు బాధ్యతల వికేంద్రీకరణ, భూముల రిజిస్ట్రేషన్లలో వివాదాలు, సమస్యలు, భూ సమస్యలు, వివా దాలు, కేసులు, ఇతర చట్టాలు, ఇనాం, జాగీర్, ఎవెక్యూ ప్రాపర్టీ, వాటి పెండింగ్‌ల పరిష్కారం, షెడ్యూల్ ఏరియాలలోని భూముల సమస్యలు, రెవెన్యూ అటవీ శాఖల మధ్య సమస్యలు, ఎండోమెంట్ వక్ఫ్ రెండింటి మధ్య భూ వివా దాలు, రికార్డుల లోపాలు, రెవెన్యూ పాలనలో మార్పులు, సమర్థవంతమైన భూ పరిపాలనా దిశగా మార్పులు, చేర్పులు, సలహాలు, సూచ నలు కోరేందుకు కమిటీ సమావేశమవుతోంది.

# కానిస్టేబుళ్ల శిక్షణను ప్రారంభించిన కొత్వాల్



బుధవారం పేట్లాబూర్జులో కానిస్టేబుళ్ల శిక్షణను ప్రారంభించేందుకు వచ్చిన కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డికి మొక్క ఇచ్చి స్వాగతం పలుకుతున్న కాలేజి ప్రిన్సిపాల్ మద్దిపాటి శ్రీనివాస రావు. చిత్రంలో సాయుధ బలగం జాయింట్ సిపి సత్యనారాయణ కూడా ఉన్నారు.

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు కానిస్టేబుళ్ల శిక్షణ మొదలయ్యింది. ఏడాదిన్నర క్రితం పోలీసు నియామక మండలి చేబట్టిన భర్తీలలో 16 వేలకు పైగా పోస్టులు భర్తీ కావడం తెలిసిందే. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో కానిస్టేబుళ్ల శిక్షణ బుధవారం మొదలుకాగా నగరంలోని పేట్లా బూర్జులో గల సిటీ సాయుధ బలగం హెడ్ క్వార్టర్స్‌లో సాయుధ బలగం (మహిళలు) 260 మంది, పోలీసు రవాణా విభాగంలో చేరిన 17 మందికి సంబంధించిన శి క్షణను సిటీ కొత్వాల్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.

ఈ సందర్భంగా పేట్లాబూర్జులోని పోలీసు శిక్షణా కాలేజి ప్రిన్సి పాల్ మద్దిపాటి శ్రీనివాసరావు కొత్వాల్ శ్రీ నివాస్ రెడ్డికి మొక్క ఇచ్చి స్వాగతం పలికారు. అంతకు ముందు కొత్వాల్‌కు సాయుధ పోలీసులు గౌర వ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పోలీసు ఉద్యోగాల కోసం లక్షలాది మందితో పోటీపడి ఉద్యోగాలు సాధించిన యువతీ, యువకులు శిక్షణను పట్టుదలతో, నైపుణ్యంతో పూర్తి చేయాల ని కోరారు. రాబోయే 35 ఏళ్ల పాటు మీరంతా పోలీసు ఉద్యోగంలో వుండాల్సి వుండడంతో శిక్షణలో నేర్పే అన్ని విషయాలను కులంకుశంగా నేర్చుకోవాలని ఆయన కోరారు. విధి నిర్వహణలో ఎదురయ్యే సవాళ్లను ఎలా ధైర్యంగా ఎదుర్కో నాలో? ఇక్కడ నేర్పుతారని ఆయన తెలిపారు. అంతర్గతంగా ఎదురయ్యే సవాళ్లను ధీటుగా ఎ దుర్కొనాలని, పోలీసు శాఖలో కీలకంగా వుండే క్రమశిక్షణను విడనాడరాదని ఆయన కోరారు. పోలీసు శాఖ ప్రధాన ఉద్దేశం శాంతి భద్రతల పరి రక్షణయేనని, ఇందుకోసం పోలీసులంతా నిరంతరం పాటుపడాలని ఆయన కోరారు. ఇతర సర్కారీ విభాగాల ఉద్యోగులు సాయంత్రం అయితే ఇళ్లకు వెళ్లిపోయే వీలున్నా పోలీసులు మాత్రం 24 గంటల పాటు విధుల్లో వుండాల్సి వుంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సాయుధ బలగం జాయింట్ సిపి సత్యనారాయణ సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జగజ్యోతికి రెండు వారాల రిమాండు

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** కాంట్రాక్టర్ నుంచి 84 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఎసిబికి దొరికిపోయిన గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ జగజ్యోతికి నాంపల్లి ఎసిబి కోర్టు రెండు వారాల రిమాండు విధించింది. ఈ మేరకు ఎసిబి కోర్టు న్యాయమూర్తి బుధవారం ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం జగజ్యోగి నగరంలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో లంచం తీసుకుంటూ పట్టుబడడం తెలిసిందే. ఈ సందర్భంగా ఆమె కార్యాలయాన్ని, ఇంటిని సోదా చేయగా 65 లక్షల 50 వేల రూపాయల నగదు, కోటీ 51 లక్షల 8175 రూపాయల విలువచేసే 3.639 కిలోల బంగారు నగలతో పాటు ప్లాట్లు, వ్యవసాయ భూముల పత్రాలు లభ్యమవడం విదితమే. అయితే ఎసిబికి పట్టుబడిన తరువాత బోరున విలపిం చి అనారోగ్యం పాలైన జగజ్యోతిని ఎసిబి అధికారులు ఉస్మానియా ఆసుపత్రికి తరలించి వైద్యం అందించగా బుధవారం కోలుకుంది. దీని తరువాత ఆమెను ఎసిబి అధికారులు నాంపల్లిలోని ఎసిబి కోర్టులో హాజరు పరిచారు.

ఈ కేసును విచారించిన ఎసిబి కోర్టు న్యాయమూర్తి నిందితురాలికి రెండు వారాల రిమాండు విధించారు. అనంతరం జగజ్యోతిని చంచల్‌గూడ మహిళా జైలుకు తరలించారు.

# పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా అభివృద్ధి

## మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆర్కియాలజీ అధికారులతో సమీక్ష

### డీపీఆర్ తయారు చేయాలని అధికారులను ఆదేశించిన తుమ్మల





బుధవారం ఖమ్మంలో ఆర్కియాలజీ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :** కాకతీయ రాజులు నిర్మించిన వందల ఏళ్ళ చరిత్ర కలిగిన ఖమ్మం ఖిల్లాను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఖిల్లా ప్రాంతాన్ని అందంగా తీర్చిదిద్ది పర్యాటకులను ఆహ్లాదపరిచే విధంగా తయారు చేసేందుకు అవసరమైన డీటెయిల్ ప్రాజెక్టు రిపోర్ట్ డీపీఆర్‌ను వెంటనే తయారు చేసి అందజేయాలని ఆయన ఆర్కియాలజీ అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయాల్లో ఆర్కియాలజీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఖమ్మం ఖిల్లాను తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలకు సంబంధించి ఆయన అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పర్యాటకులను ఆకర్షించే విధంగా నిపుణులైన కన్సల్టెంట్లతో మౌలిక సదుపా యాలు, ఖమ్మం ఖిల్లాలో రోప్‌వే, త్రాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్, ఫుడ్ కోర్టు, మెట్ల రైలింగ్, లైటింగ్ వంటివి ఏర్పాటు చేయాలన్నారు. గజిబోస్, సిట్టింగ్ బెంచీలు, విద్యుత్ సరఫరాకోట ప్రాంత పరిరక్షణతో కూడిన ఇతర పర్యాటక సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పిం చాలని మంత్రి అన్నారు. ఆర్కియాలజీ అండ్ మ్యూజియంశాఖ డిప్యూటీ డైరెక్టర్ నారాయణ, తెలంగాణ రాష్ట్రపర్యాటక శాఖ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ఇంజనీర్‌లు రామకృష్ణ, శ్రీధర్, జిల్లా పర్యాటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, స్థానికప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన భారతీయులను వెనక్కి తీసుకురండి

## కేంద్రానికి ఎంపి అసదుద్దీన్ ఓవైసీ విజ్ఞప్తి

**హైదరాబాద్,ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** ఉక్రెయిన్‌లో చిక్కుకుపోయిన 12మంది భారతీయులను తిరిగి వెనక్కు తీసుకురావాలని ఎంఐఎం అధినేత ,హైదరాబాద్ ఎంపి అసదుద్దీన్ఓవైసి కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని నాంపల్లి బజార్ ఘాట్ ప్రాంతానికి చెందిన మహమూద్ అస్ఫాన్‌తోపాటు ఇతర రాష్ట్రాలకు చెందిన 12మంది లేబర్ పనికోసం గత ఏడాది గల్ఫ్ దేశానికి వెళ్లారు. అక్కడి వెళ్ళిన తర్వాత సెక్యూరిటీలేబర్‌గా పనిచేస్తే ఎక్కువ జీతం వస్తుందని స్థానిక ఏజెంట్లు ఆశచూపి రష్యాకు పంపించారు. అక్కడ రష్యన్ ఆర్మీలో సెక్యూరిటీ లేబర్‌గా పనిచేయించుకుంటున్నారు. రష్యా -ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో గతేడాది డిసెంబర్ 31న రష్యన్ ఆర్మీతో కలిసి వారు ఉక్రెయిన్‌కు వెళ్ళారు. ఆతర్వాత వారి దగ్గర నుంచి ఎలాంటి సమాచారం అందలేదు. దీంతో బాధితుల కుటుంబాలు ఎంపి అసదుద్దీన్ ఆశ్రయించగా ఆయన కేంద్రప్రభుత్వాన్ని సంప్రదించారు. మొత్తం 12మంది భారతీయుల్లో తెలంగాణతోపాటు కర్ణాటక, గుజరాత్, యూపి, జమ్మూకాశ్మీర్‌కు చెందిన వారు ఉన్నట్లు తెలిపారు.

# నేటి నుంచి జైల్ వార్డర్లకు శిక్షణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్ర జైళ్ల శాఖలో వార్డర్లుగా ఎంపికైన వారికి గురువారం నుంచి శిక్షణ మొదలు కానుంది. చంచల్‌గూడ జైలులోని సికా ప్రా ంగణంలో మొదలుకానున్న ఈ శిక్షణను జైళ్ల శాఖ డిజి డాక్టర్ సౌమ్యా మిశ్రా ప్రారంభించనున్నారు. ఇటీవల పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు నిర్వహించిన భర్తీలలో జైళ్ల శాఖ నుంచి 136 మంది వార్డర్లు (పోలీసు శాఖలో కానిస్టేబుళ్లతో సమానం) ఎంపికయ్యారు. అయితే ఇందులో 85 మంది మాత్రమే శిక్షణలో చేరడం గమనార్హం. వీరిలో ఏడుగురు మహిళలు వున్నారు. మిగతా వారు ఇటీవల విడుదలైన గ్రూప్ 4 సహా పోలీసుశాఖలోని ఇతర కొలువులకు ఎంపికవడంతో వారు ఈ ఉద్యోగాన్ని త్యజించారు. కాగా జైలు వార్డర్లకు తొమ్మిది నెలల పాటు శిక్షణ వుంటుందని జైళ్లశాఖ అధికారులు తెలిపారు. దేహదారుఢ్య అంశాలతోపాటు ఆయుధాల వినియోగం, కరాటే, స్వీయ రక్షణ, యోగా, న్యాయ పరమైన అంశాలు, ఐపిసి, సిఆర్‌పిసి చట్టాల గురించి శిక్షణలో వివరిస్తారు.

**దేశ వ్యాప్తంగా అనేక రాష్ట్రాల జైళ్ల సిబ్బందికి శిక్షణ ఇచ్చిన ఘనత రాష్ట్ర జైళ్ల శాఖది:** ఇదిలావుండగా రాష్ట్ర జైళ్ల శాఖ సర్కారీ విభాగల్లో చిన్నదే అయినా ఇతర రాష్ట్రాల జైళ్ల శాఖల సిబ్బందికి కూడా శిక్షణ ఇచ్చిన ఘనతను సొంతం చేసుకుంది. ఇంతకు ముందు దేశంలోనే ప్రసిద్దిగాంచిన తీహార్ జైలుకు చెందిన రెండు వందల పైచిలుకు సిబ్బంది సుమారు ఏడాది పాటు ఇక్కడ శిక్షణ తీసుకున్నారు. ఇతర రాష్ట్రా జైళ్లకు చెందిన వందలాది మంది సిబ్బంది ఇక్కడ శిక్షణ పొంది తమ తమ రాష్ట్రాల్లో విధులు నిర్వహిస్తుండడం గమనార్హం. ఇందుకోసం చంచల్‌గూడ జైలుకు ఎదురుగా గల ప్రింటింగ్ స్టేషనరీ విభాగం వెనుక భాగంలో విశాలంగా వున్న ప్రాంతంలో రాష్ట్ర జైళ్ల శాఖ అధునాతన శిక్షణా కేంద్రాన్ని నిర్మించింది. శిక్షణార్థుల కోసం మహిళలు, పు రుషులకు విడివిడిగా బ్యారక్‌లు వుండగా అభ్యర్థులు శిక్షణ పొందేందుకు వీలుగా పోలీసు శిక్షణా కళాశాలలో వునటువంటి మౌలిక వసతులు ఇక్కడ వుండడం విశేషం. ఈ క్రమం లోనే తెలంగాణ జైళ్లశాఖ దేశంలోని ఇతర రాష్ట్రల జైళ్ల శాఖల సిబ్బందికి శిక్షణ ఇచ్చేస్థాయికి ఎదిగింది.

# మేం ఆడుకునే పార్కును కాపాడండి

## హైకోర్టు సిజేకు ఆదిలాబాద్ పిల్లల లేఖ

## పిల్‌గా స్వీకరించిన సిజే

## ప్రభుత్వానికి నోటీసులు

## విచారణ మార్చి 7కి వాయిదా

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 , ప్రభాతవార్త :** తాము ఆడుకుంటున్న పిల్లల పార్కు కబ్జాలకు గురవుతోందని, కాపాడాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి చిన్నారులు రాసిన లేఖను హైకోర్టు ప్రజాప్రయోజన వ్యాజ్యం (పిల్ )గా స్వీకరించింది. వివరాలు ఇలా ఉన్నాయి. అదిలాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న పార్కు స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, కబ్జాబారి నుంచి పార్కును కాపాడాలని డిసెంబర్‌లో అదే పట్టణానికి చెందిన 23 మంది పిల్లలు సంతకాలతో సిజేకు లేఖరాశారు. అంతేగాక అప్పటి మున్సిపల్ కమిషనర్ తమ ఫిర్యాదును పట్టించుకోలేదని కూడా తమ లేఖలో పేర్కొన్నారు. ఈ లేఖను పిల్‌గా స్వీకరించి ప్రధాన న్యాయమూర్తి అలోక్ అరాధే ధర్మాసనం విచారించింది. కబ్జాకు సంబంధించిన పూర్తి వివరాలు సమర్పించాలని అదిలాబాద్ పురపాలక సంఘం కమిషనర్, జిల్లా కలెక్టర్, రాష్ట్ర పుంపాలన, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను మార్చి 7కి వాయిదా వేసింది.

# అణగారిన ఆడబిడ్డలకు కాంగ్రెస్ సర్కార్ అన్యాయం చేస్తోంది

## ఆ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలి: కవిత ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి21:** అణగారిన వర్గాల ఆడబిడ్డలకు కాం గ్రెస్ సర్కార్ అన్యాయం చేస్తోందని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. ఇటీవల జారీ చేసిన గ్రూప్-1 నోటిఫికేషన్‌లో రోస్టర్ పాయింట్లు ఇవ్వకుండా, హారిజంటల్ పద్ధతిలో రిజర్వేషన్లు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారని విమర్శించారు. తద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీ మహిళలు ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని వాపోయారు. రోస్టర్ పాయింట్లు లేకుండా మహిళలకు 33.3 శాతం రిజర్వేషన్లు కల్పించగలరా అని ప్రభుత్వాన్ని కవిత ప్రశ్నించారు. 546 గ్రూప్-1 పోస్టుల్లో మహిళలకు ఎన్ని పోస్టులు కేటాయించారని కవిత ప్రశ్నించారు. రోస్టర్ పాయింట్లను రద్దు చేస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 3ను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాత పద్దతిలోనే రిజర్వేషన్లు అమలు చేయాలని, మహిళల ప్రయోజనాలను, హక్కులను తెలంగాణ సర్కార్ కాపాడాలని కవిత ట్వీట్ చేశారు.

# పోలీసు డ్యూటీ మీట్ విజేతలను సన్మానించిన డిజిపి



**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఉత్తరప్రదేశ్‌లో జరిగిన అఖిల భారత పోలీసు డ్యూటీ మీట్‌లో ఛాంపియన్ షిప్ సాధించిన తెలంగాణ పోలీసు జట్టును డిజిపి రవి గుప్తా బుధవారం నాడు సన్మానించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన డ్యూటీమీట్‌లో పాల్గొని పతకాలు సాధించిన క్రీడాకారులను సన్మానించి రివార్డులను అందించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ 12 సంవత్సరాల తరువాత తెలంగాణ పోలీసు జట్టు ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించడం ఆనందంగా వుందని అన్నారు. జాతీయ స్థాయిలో తెలంగాణ పోలీసు క్రీడాకారులు ఐదు బంగారు, ఏడు వెండి పతకాలతో పాటు ప్రొఫెషనల్ ఫోటోగ్రఫిలో ఓవరాల్ విన్నర్స్‌తో పాటు, ప్రొఫెషనల్ వీడియోగ్రఫిలో ఓవరాల్ రన్నర్స్ ట్రోఫిని గెలుపొందిన క్రీడాకారులను ఆయన అభినందించారు. జాతీయ క్రీడల్లో మంచి ప్రతిభ కనబరచి న క్రీడాకారులు భవిష్యత్తులో మరింతగా రాణించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి మన పోలీసులు అనేక అంశాలలో శిక్షణ ఇచ్చేస్థాయికి ఎదగడం శుభ పరిణామని ఆయన అన్నారు. భవిష్యత్ డ్యూటీ మీట్‌లు రాష్ట్ర స్థాయితో పాటు జిల్లా స్థాయిలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు.

కాగా డ్యూటీమీట్ చీఫ్ కోచ్, ఐఎస్‌డబ్ల్యు ఎస్‌పి రామకృష్ణ యుపిలోని లక్నోలో జరిగిన డ్యూటీమీట్ తీరుతెన్నులను డిజిపి వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు క్రీడలు, హోంగార్డుల ఐజి స్టీఫెన్ రవీంద్ర, ఏఐజి రమణ తదితరులు పాల్గొన్నారు.

# కిలో మల్లెలు రూ.1,300

## పెళ్లిళ్ల సీజన్‌తో భారీగా పెరిగిన డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** తెలంగాణలో మల్లెపూల ధరలకు రెక్కలొచ్చాయి. ప్రస్తుతం వివాహాల సమయం కావడంతో మల్లెలకు పెద్ద ఎత్తున డిమాండ్ పెరిగింది. దీంతో వాటి ధరలు భారీగా పెరిగాయి. రాష్ట్రంలో పెళ్లిళ్ల సీజన్ కావడంతో మార్కెట్‌లో డిమాండ్‌కు తగినట్లుగా మల్లెపూలు అందుబాటులో లేకపోవడంతో ధరలు విపరీతంగా పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రస్తుతం తెలంగాణలో కిలో మల్లెపూలు డిమాండ్‌ను బట్టి 1,100 రూపాయల నుండి 1,300 రూపాయల వరకూ రేటు పలుకుతోంది. అయితే సీజన్ జోరుగా సాగుతుండటంతో మల్లెపూలకు మంచి ధర పలుకుతున్నప్పటికీ మంచింగ్ తుపాను ప్రభావంతో ఈ సారి ఆశించిన స్థాయిలో పూలు పూయ లేదు. దీంతో మల్లెపూలకు కొరత ఏర్పడింది. దీన్ని అవకాశంగా చేసుకుని వాటి ధరలను ఇష్టారాజ్యంగా నిర్ణయిస్తున్నారనే ఆరోపణలు చోటు చేసుకుంటున్నాయి.

# బిఆర్ఎస్ మునిగిపోతున్న నావ: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

## తెలంగాణలో 17 స్థానాలు గెలుస్తాం : డికె అరుణ

### మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్రలో విజయసంకల్ప యాత్ర



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** పాలమూరు జిల్లాకు బిజెపితోనే న్యాయం జరుగుతుందని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. బిజెపి తలపెట్టిన బిజెపి పాలమూరు విజయసంకల్ప బస్సు యాత్ర బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రానికి చేరుకున్నది. ఈ సందర్భంగా స్థానిక కొత్త బస్టాండు కూడలి వద్ద పార్టీ దేవరకద్ర నియోజకవర్గం ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి అధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ సమావేశంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ప్రసంగించారు. బీజేపి పార్టీ ప్రతి పేద ప్రజానీకానికి రేషన్ బియ్యం, రైతులకు పెట్టుబడి నిధులు,మహిళలకు గ్యాస్ కనెక్షన్ ఇస్తుందన్నారు. 500 ఏళ్ళ నాటి హిందువుల అకాంక్ష నెరవేర్చి అయోధ్యలో రామమందిరం కట్టిన మహానాయకుడు మోడి అని అన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్,కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తే మీ ఓటు వృథా అయినట్లేనని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఓ మునిగిపోతున్న నావ అని అన్నారు. వికారాబాద్-కృష్ణా రైల్వే లైన్ తెచ్చింది మోడి అన్నారు. పాలమూరు యూనివర్సిటికి రూ.100 కోట్లు ఇచ్చింది, జాతీయ రహదారులు వేయించింది మోడినే అని అన్నారు. ప్రజలు బాగా ఆలోచించి వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేయాలని కిషన్‌రెడ్డి కోరారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో 17 స్థానాలు గెలుస్తామని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ధీమా వ్యక్తపరిచారు. అందులో మహబూబ్‌నగర్ కూడ ఉంటుందన్నారు. అబ్‌కీ బార్ మోడి సర్కార్ అని ఆమె నినదించారు. మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్, మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇంచార్జి డోకూర్ పవన్ కుమార్‌రెడ్డి, పార్టీ జిలా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

# ఆర్ఆర్ఆర్ సూపర్ గేమ్ ఛేంజర్

## కాంగ్రెస్‌ను టచ్ చేస్తే రాష్ట్రంలో బిజెపి ఉండదు: కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 21 , ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీని టచ్ చేస్తే రాష్ట్రంలో బిజెపి నామరూపాలు లేకుండా పోతుందని రాష్ట్ర రహదారులు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని కేంద్రమంత్రి జి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మంత్రిపై విధంగా స్పందించారు. రీజినల్ రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ ఆర్ ) తెలంగాణ రాష్ట్రానికి సూపర్ గేమ్ ఛేంజర్‌గా మంత్రి అభివర్ణించారు. బుధవారం ఇక్కడ కోమటిరెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. నల్లొండ బైపాస్ నిర్మాణానికి రూ. 700 కోట్లు మంజూరు చేసినందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. బైపాస్ రోడ్డు నిర్మాణంవల్ల నల్గొండ పట్టణం శరవేగంగా అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖరరెడ్డి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మించి హైదరాబాద్ గేం ఛేంజర్‌గా మార్చారని తెలిపారు. రాష్ట్రంలోని 16 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చేందుకు గడ్కరీ సానుకూలత వ్యక్తం చేశారని చెప్పారు. అంతేగాక సిఆర్ఐఎఫ్ కింద మరో రూ.855 కోట్లు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు వెంకటరెడ్డి వెల్లడించారు. కేసిఆర్ కాళేశ్వరం కట్టి రూ.లక్షలు వృధా చేస్తే , సిఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్ర దశ,దిశ మార్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.

# యేళ్లకు యేళ్లు జైలు జీవితం..

## ఎట్టకేలకు సొంత గ్రామాలకు బాధితులు

## దుబాయ్ దేశంలో 18 సంవత్సరాల జైలు నుంచి విముక్తి

## కుటుంబ సభ్యుల ఆనందబాష్పాలు...





ఎయిర్ పోర్టులో కుటుంబ సభ్యులతో బాధితులు

**సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** ఉన్న ఊర్లో ఉపాధి లేక దుబాయ్ వెళ్ళిన వారు అనుకోకుండా కేసుల్లో ఇరుక్కోవడంతో వారితో పాటు కుటుంబ సభ్యులు అనుభవించిన కష్టాలు వర్ణణా తీతంగా ఉంటాయి. ఏండ్లకు ఏండ్లు జైలు జీవితం అనుభవించి ఎట్టకేలకు సొంత గ్రామాలకు బాధితులు రావడంతో వారి కుటుంబ సభ్యులు ఆనందబాష్పాలు రాల్చారు. జైలు నుంచి విడుదల కోసం మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు ప్రత్యేక చొరవతో సొంత గ్రామాలకు చేరుకున్నారు. హత్య కేసులో ఇరుక్కుని జైలు జీవితం గడుపుతున్న ఐదుగురు జిల్లా వాసులలో కోనరావుపేట మండలంకు చెందిన దండుగుల లక్ష్మణ్ రెండు నెలల క్రితం దుబాయ్ జైలు నుంచి విడుదల అయ్యాడు. మరోకరు రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన శివరాత్రి హన్మంతు రెండురోజుల క్రితం విడుదల అయి ఇంటి చేరుకున్నాడు. ప్రస్తుతం దుబాయ్ కోర్టు క్షమాబిక్షతో ఒక్కొక్కరు సొంత గ్రామాలకు చేరుకుంటున్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన శివరాత్రి మల్లేశం, రవి అనే ఇద్దరన్నదమ్ములు బుధవారం ఇంటికి చేరుకున్నారు. చందుర్తి మండలంకు చెందిన మరో వ్యక్తి వెంకటేశ్ వచ్చే నెలలో విడుదల కానున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పెద్దూరుకు చెందిన ఇద్దరు అన్నదమ్ములు 18 ఏండ్లపాటు జైలులో ఉండడంతో ఆ కుటుంబం నరకయాతన అనుభవించింది. ఎమ్మెల్యే కెటిఆర్ ఇద్దరు అన్నదమ్ములకు విమాన టికెట్లు సమకూర్చారు. బతుకుదెరువు కోసం వెళ్ళి జైలు జీవితం గడిపి సొంత గ్రామానికి అన్నదమ్ములు రావడంతో కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లారు. వారిని చూడగానే కుటుంబ సభ్యులు కన్నీరు పెట్టారు. వీరు దుబాయ్ వెళ్లిన ఆరు నెలల తరువాత నేపాల్‌కు చెందిన బహదూర్ సింగ్ అనే వాచ్‌మెన్ అక్కడ హత్యకు గురయ్యాడు. అక్కడ పని చేస్తున్న జిల్లాకు చెందిన ఐదుగురు ఈ కేసులో ఇరుక్కున్నారు. నేరం రుజువు కావడంతో దుబాయ్ కోర్టులో జైలు శిక్ష విధించారు. దుబాయ్ చట్టాల ప్రకారం హత్యకు గురైన వ్యక్తి కుటుంబ సభ్యులు క్షమాబిక్ష పెడితే విడుదల చేసేందుకు అవకాశం ఉండడంతో 2011లో ఎమ్మెల్యే కెటిఆర్ చొరవ తీసుకుని నేపాల్‌కు చెందిన బహదూర్ కుటుంబ సభ్యులతో లాయర్ అనురాద, ఇతర ప్రతినిధుల సహకారంతో క్షమాబిక్షపై సంతకాలు చేయించారు. వారందరికి కెటిఆర్ ఆర్థికంగా పదిహేను లక్షల రూపాయలను అందించారు. అప్పుడే దుబాయ్‌లో చట్టాలు మారడంతో విడుదల కష్టతరంగా మారి క్షమాబిక్ష పిటిషన్‌ను కొట్టివేసింది.

సెప్టెంబర్ నెలలో మంత్రి కెటిఆర్ దుబాయ్ కోర్టులో బాధిత కుటుంబ సభ్యులతో తిరిగి కేసు వేయించి కేంద్ర విదేశాంగ సహకారంతో దుబాయ్ రాజు అపాయింట్‌మెంట్ సాదించి ఈ కేసులో క్షమాబిక్ష కోరడం అక్కడి అధికారులతో సమీక్షించారు. ఎట్టకేలకు ఇద్దరన్నదమ్ములు సొంత గ్రామాలకు రావడంతో కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కెటిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ జీవింతాంతం రుణపడి ఉంటామని తెలిపారు.

22-2pg10.qxd:22-2pg10.qxd 22/02/24 12:02 AM Page 1



# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో టాప్ పొజిషన్‌లో జైస్వాల్




**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** తన ఆట తీరుతో అందరినీ ఆకట్టుకుని ఇటీవలే ద్విశతకం సాధించిన స్టార్ క్రికెటర్ యశస్వీ జైస్వాల్ తాజాగా అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ టెస్ట్ ర్యాంకింగ్స్‌తో తన పాయింట్లను మెరుగుపరుచుకుని టాప్ పొజిషన్ చేరుకున్నాడు. ఈ నేపథ్యంలో టెస్టు బ్యాటర్ల ర్యాకింగ్స్‌లో 14వ స్థానాలు పైకి ఎగబాకి 15వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. రాజ్‌కోట్ టెస్ట్‌కు ముందు 29వ ర్యాంకులో ఉన్న జైస్వాల్, తాజాగా జరిగిన మ్యాచ్‌లో ద్విశతకాన్ని సాధించి 15వ స్థానానికి ఎగబాకాడు. తాజాగా జైస్వాల్ వద్ద 699 పాయింట్లు ఉన్నాయి. అయితే టెస్టు బ్యాటర్ల ర్యాకింగ్స్‌లో భారత్ నుండి కేవలం రన్నింగ్ మెషిన్ విరాట్ కోహ్లీ మాత్రమే ఉన్నాడు. ప్రస్తుతం 752 పాయింట్లతో విటార్ 7వ స్థానంలోఉన్నాడు.

మరోవైపు టీమిండియా సారధి, హిట్ మ్యాన్ రోహిత్ శర్మ ఒక స్థానం ఎగబాకి 12వ ర్యాంక్‌కు చేరుకున్నాడు. రాజ్‌కోట్ వేదికగా టెస్టుల్లో 88 బంతుల్లోనే సెంచరీ చేసిన ఇంగ్లాండ్ ప్లేయర్ బెన్ డకెట్ 12 స్థానాలు మెరుగుపరుచుకుని 13వ ర్యాంక్‌ను సాధించాడు. ఇక ఇదే వేదికగా సెంచరీ సాధించిన టీమ్ ఇండియా ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా 7 స్థానాలు ఎగబాకి 34వ ర్యాంక్‌ను అందుకున్నాడు.

అయితే ఈ జాబితాలో న్యూజిలాండ్ స్టార్ క్రికెటర్ కేన్ విలియమ్సన్ మాత్రం టాప్ పొజిషన్‌లో ఉన్నాడు. ఇక టెస్టు బౌలర్ల జాబితాలో టీమ్ ఇండియా స్టార్ పేసర్ జస్ప్రిత్ బుమ్రా టాప్ పొజిషన్‌లో ఉండగా, రవిచంద్రన్ అశ్విన్ రెండో స్థానాన్ని సాధించాడు. జడ్డూ 3 స్థానాలు ఎగబాకి 6వ ర్యాంకుకు చేరుకున్నాడు. ఇలా టాప్ 10లో ముగ్గురు భారత్ బౌలర్లు ఉండటం గమనార్హం. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించిన ర్యాంకులు ఈ విధంగా ఉన్నాయి.

జస్ప్రీత్ బుమ్రా (టీమిండియా) 876 పాయింట్లు, రవిచంద్రన్ అశ్విన్ (టీమిండియా) 839 పాయింట్లు, కగిసో రబాడ (దక్షిణాఫ్రికా) 834 పాయింట్లు, పాట్ కమిన్స్ (ఆస్ట్రేలియా) 828 పాయింట్లు, జోష్ హేజిల్ వుడ్ (ఆస్ట్రేలియా) 818 పాయింట్లలో ఉన్నారు.

# రేపే ఉమెన్ ప్రీమియర్ లీగ్

## ఐదు జట్లు 22 మ్యాచ్‌లు

## 23 నుండి మార్చి 17 వరకూ మ్యాచ్‌లు

## ఉమెన్ క్రికెట్ 2024కు కౌంట్ డౌన్ ప్రారంభం




**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యుపీఎల్) 2వ ఎడిషన్ కౌంట్ డౌన్ ప్రారంభమైంది. మరో కొత్త సీజన్తో క్రికెట్ లవర్స్‌ను అలరించేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 23వ తేదీ నుండి రెండో సీజన్ ప్రారంభం కానున్న వేళ ఆయా ప్లేయర్లు తమ జట్లతో చేరుకుంటున్నారు. మహిళల ప్రీమియర్ లీగ్-2024 23వ తేదీ నుండి మార్చి 17వ తేదీ వరకూ జరుగనున్నాయి. ఫైనల్ మ్యాచ్ చివరి రోజు మార్చి 17న జరగనుంది. ఈ మ్యాచ్‌ల్లో మొత్తంగా ఐదు జట్లు 22 మ్యాచ్‌లను ఆడనున్నాయి. ఈ సీజనులో మొదటి దశ మ్యాచ్‌లు బెంగుళూరులోను, ఆ తర్వాత మ్యాచ్‌లు ఢిల్లీలో జరగనున్నాయి. టోర్నీ తొలి మ్యాచ్ బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్లు ముంబై ఇండియన్స్, రన్నరప్ ఢిల్లీ క్యాపిటల్స్ తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు ముందు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రారంభ వేడుకలను నిర్వహిస్తోంది. ఈ వేడుకలకు బాలీవుడ్ హీరోలు ముఖ్య అతిధిలుగా పాల్గొనున్నారు. బాలీవుడ్ స్టార్ కార్తీక్ ఆర్యన్ ఈ సారి డబ్ల్యూపీఎల్ ప్రారంభోత్సవ వేదికపై అలరించనున్నారు. కాగా ఉమెన్ ప్రీమియర్ లీగ్ టోర్నీలో ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ జెయింట్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు, యూపీ వారియర్స్ జట్లు తలపడనున్నాయి. ఈ ఏడాది జరిగినే మొత్తం 22 మ్యాచ్‌ల్లో 20 లీగ్ మ్యాచ్‌లు, ఓ ఎలిమినేటర్, ఫైనల్ ఉంటాయి. పాయింట్ల పట్టికలో ఫస్ట్ ఉండే జట్టు నేరుగా ఫైనల్‌కు చేరుకుంటుంది. రెండు, మూడు స్థానాల్లో ఉండే జట్లు ఎలిమినేటర్ ఆడతాయి. ఎలిమినేటర్ గెలిచే జట్టు ఫైనల్ చేరుతుంది. ఈ ఉమెన్ ప్రీమియర్ లీగ్‌లో ముంబై ఇంఇయన్స్ జట్టుకు భారత సారధి హన్మన్ ప్రీతికౌర్, ఢిల్లీకి ఆస్ట్రేలియా ప్లేయర్ మెగ్ లానింగ్, గుజరాత్ జెయింట్స్ జట్టుకు ఆసీస్ స్టార్ బెత్ మూనీ, రాయల్ ఛాలెంజర్స్ జట్టుకు టీమిండియా స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన, యూపీ వారియర్స్ టీమ్‌కు ఆస్ట్రేలియా క్రికెటర్ అలీసా హేలీ కెప్టెన్సీ చేయనున్నారు. ఈ డబ్ల్యూపీఎల్ టోర్నీ మ్యాచ్‌లు బెంగుళూరులోని చిన్నస్వామి స్టేడియం, ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలలో జరగనున్నాయి. ఈ టోర్నీలో అన్ని మ్యాచ్‌లు రాత్రి 7 గంటల 30 నిముషాలకు మొదలవుతాయి.

# రచిన్, డెవాన్‌ల దంచుడు

## హ్యాపీగా తమిళ తంబిలు







**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024 సీజన్ ఆరంభానికి సమాయుత్తమవుతున్న వేళ డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్. ఈ సీజన్‌లో సీఎస్కే తరపున ఆడనున్న న్యూజిలాండ్ స్పిన్ ఆల్ రౌండర్ రచిన్ రవీంద్ర స్వదేశంలో ఆస్ట్రేలియాతో బుధవారం నుండి మొదలైన టీ20 సీరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్‌లో దంచి కొట్టాడు. 35 బంతుల్లోనే 2 బౌండరీలు, 6 సిక్సర్ల సాయంతో 68 పరుగులు చేశాడు. అతడికి తోడు సీఎస్కే ఓపెనర్ అయిన డెవాన్ కాన్వే 46 బంతుల్లో 5 బౌండరీలు, 2 సిక్సర్ల సాయంతో 63 పరుగులు చేశాడు. ఈ ఇద్దరి బాదుడుతో తొలి మ్యాచ్‌లో కివీస్ నిర్ణీత ఓవర్లలో 215 పరుగుల భారీ స్కోరు చేసింది. గత ఏడాది భారత్ వేదికగా ముగిసిన వన్డే ప్రపంచకప్‌లో 10 మ్యాచ్‌లు ఆడి ఏకంగా 578 పరుగులు చేసిన రచిన్ రవీంద్ర మూడు సెంచరీలు బాదాడు. వరల్డ్ కప్ సింగిల్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆరంగేట్ర ఆటగాడిగా నిలిచాడు. దీంతో ఐపీఎల్‌లో అతడిని తమ సొంతం చేసుకునేందుకు ఫ్రాంచైజీలు ఆసక్తిగా ఎదురు చూశాయి. చివరకు చెన్నై సూపర్ కింగ్స్ అతడిని 1.8 కోట్ల రూపాయలతో దక్కించుకుంది. కివీస్‌తో తొలి మ్యాచ్‌లో కాన్వే, రచిన్‌లు రెండో వికెట్‌కు 113 పరుగులు జోడించారు. మిచెల్ స్టార్క్, జోష్ హెజిల్‌వుడ్, పాట్ కమిన్స్ పేస్ త్రయంతో పాటు స్పిన్నర్ గ్లెన్ మ్యాక్స్‌వెల్, ఆడమ్ జంపా బౌలింగ్‌లో ఈ ద్వయం భారీగా పరుగులు రాబట్టింది. కాన్వే కాస్త నెమ్మదిగానే ఆడినా రచిన్ కూడా అతడు ఎదుర్కొన్న తొలి 16 బంతుల్లో 14 రన్స్ మాత్రమే చేశాడు. కానీ ఆ తర్వాత 19 బంతుల్లో ఏకంగా 54 పరుగులు సాధించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆరంభానికి ముందు ఈ ఇద్దరూ చెన్నై ప్లేయర్లు దంచికొట్టడంతో తమిళ తంబీలు ఫుల్ జోష్‌లో ఉన్నారు.

# భారీ లక్ష్యాన్ని ఛేదించిన ఆసీస్

## టి20లో మార్ష్, డేవిడ్ వీరవిహారం




**హైదరాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** న్యూజిలాండ్, ఆస్ట్రేలియా మధ్య మొదటి టి20లో ఆసీస్ భారీ విజయంతో ఆరంభించింది. వెల్లింగ్టన్ వేదికగా ముగిసిన తొలి టీ20లో మిచెల్ మార్ష్ సారథ్యంలోని కంగారూలు కివీస్ నిర్దేశించిన 216 పరుగుల భారీ లక్ష్యాన్ని ఆఖరి బంతికి ఛేదించారు. ఆ జట్టు సారధి మిచెల్ మార్ష్ కెప్టెన్సీ ఇన్నింగ్స్‌లో 44 బంతుల్లో 72 నాటౌట్, 2 ఫోర్లు, 7 సిక్సర్లు ఆడగా, మిడిలార్డర్ బ్యాటర్ టీమ్ డేవిడ్ 10 బంతుల్లోనే 2 ఫోర్లు, 3 భారీ సిక్సర్ల సాయంతో 31 పరుగులతో రాణించడంతో ఆసీస్ జట్టు 6 వికెట్ల తేడాతో తొలి టీ20లో ఘన విజయాన్ని అందుకుంది. వెల్లింగ్టన్‌లోని స్కై సేడియంలో బుధవారం జరిగిన తొలి టీ20లో మొదట బ్యాటింగ్ చేసిన కివీస్ నిర్ణీత 20 ఓవర్లలో 36 వికెట్లు మాత్రమే కోల్పోయి 215 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర 35 బంతుల్లో 68 పరుగులు, 2 ఫోర్లు, 6 సిక్సర్లు, డెవాన్ కాన్వే 46 బంతుల్లో 63 పరుగులు, 5 ఫోర్లు, 2 సిక్సర్లు, ఫిన్ అలెన్ 17 బంతుల్లో 32 పరుగులు, 2 ఫోర్లు, 3 సిక్సర్లు చేసి రాణించడంతో కివీస్ జట్టు ఆస్ట్రేలియా ముందు భారీ లక్ష్యాన్ని ఉంచింది. కాగా లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా కూడా దూకుడుగానే ఆడింది. ఓపెనర్ డేవిడ్ వార్నర్ 20 బంతుల్లో 32 పరుగులు, ఒక ఫోరు, 3 సిక్సర్లు, ట్రావిస్ హెడ్ 15 బంతుల్లో 24 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్, జోష్ ఇంగ్లీస్ 20 పరుగుల అండతో ఆస్ట్రేలియాను విజయం దిశగా తీసుకెళ్లాడు. ఛేదనలో 16 ఓవర్లు ముగిసేటప్పటికీ ఆసీస్ 3 వికెట్లు కోల్పోయి 170 పరుగులు చేసింది. 26 బంతుల్లో 45 పరుగులు చేయాల్సి ఉన్న క్రమంలో శాంట్నర్ వేసిన 17వ ఓవర్లో 3 పరుగులే ఇచ్చి ఇంగ్లీస్‌ను ఔట్ చేశాడు. ఫెర్గూసన్ వేసిన 18వ ఓవర్లో కూడా 8 పరుగులే వచ్చాయి. కానీ ఆడమ్ మిల్నే వేసిన 19వ ఓవర్లో డేవిడ్ వీరవిహారం చేశాడు. ఈ ఓవర్లో తొలి మూడు బంతుల్లో మూడు పరుగులే రాగా ఆఖరి మూడు బంతుల్లో 4, 6, 6తో 19 రన్స్ రాబట్టాడు. ఆఖరి ఓవర్లో 16 పరుగులు అవసరం కాగా, రెండు బంతుల్లో టీమ్ సౌథీ మూడు పరుగులే ఇచ్చాడు. చివరి నాలుగు బంతుల్లో డేవిడ్ 4, 6, 2. నాలుగు పరుగులు బాది కంగారూలను విజయం వైపు నిలిపాడు. ఈ మ్యాచ్‌లో కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడిన మార్ష్‌కే ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది.

# వాణిజ్యం

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు, ఐటి, ఫైనాన్షియల్, ఫార్మా రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకి జారుకున్నాయి. దీంతో ఆరు రోజుల వరుస లాభాల అనంతరం తొలిసారి సూచీలు నష్టాలను చవిచూశాయి. ఉదయం 73,267.48 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైన సూచీలు, మధ్యాహ్నం వరకు లాభాల్లోనే కొనసాగాయి. తర్వాత అమ్మకాల ఒత్తిడితో నష్టాల్లోకిజారుకుంది. ఇంట్రాడేలో 72,450.56పాయింట్ల వద్ద కనిష్టానికి చేరగా, చివరికి 434.31 పాయింట్లు క్షీణించి 72,632.09 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 141.90 పాయింట్లు నష్టపోయి 22,100 పాయింట్ల దిగువకు చేరింది. టాటా స్టీల్, ఎస్‌బిఐఎన్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, నెస్లే ఇండియా, ఎంఅండ్‌ఎం, ఐసిఐసిఐ బ్యాంకు, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, భారతీఎయిర్‌టెల్, అల్ట్రాటెక్ సిమెంట్, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్, టైటాన్, ఐటిసి, బజాజ్ ఫిన్ సర్వ్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టి, టెక్ మహీంద్రా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఇన్ఫో సిస్, విప్రో, పవర్ గ్రిడ్, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నిఫ్టీలో బిపిసి ఎల్, కోల్ ఇండియా, హీరోమోటో కార్ప్, పవర్‌గ్రిడ్ కార్ప్, ఎన్‌టిపిసి అత్యధికంగా నష్టపోగా, టాటాస్టీల్, ఎస్‌బిఐ, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక శాతం చొప్పున పడిపోయాయి. జీ ఎంటర్ టైన్‌మెంట్ స్టాక్ బుధవారం 14శాతం పడిపోయింది. రూ.165 వద్ద ముగిసింది. జీ ఎంటర్ టైన్‌మెంట్ ఎంటర్ ప్రైజెస్ లిమిటెడ్‌కి ఎదురుదెబ్బ తగిలింది.



## బాబ్స్ రెడ్ మిల్ వ్యవస్థాపకుడు కన్నుమూత

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** ఒక సంస్థ లాభాల బాట పట్టిందంటే సాధారణంగా ఉద్యోగులకు జీతాలు పెంచడం, బోనస్ ప్రకటించడం చేస్తుంది. కానీ ఒక మిలియనీర్ మాత్రం 700 మంది ఉద్యోగులకు ఏకంగా తన కంపెనీ యాజమాన్య బాధ్యతలే అప్పగించాడు. వారికీ సంస్థపై హక్కులు కల్పించిన 'బాబ్స్ రెడ్ మిల్' వ్యవస్థాపకుడు బాబ్ మూర్ (94) కన్నుమూశారు. అమెరికాకు చెందిన మూర్ ఈ సంస్థను 1978లో నెలకొల్పారు. ఇది చిరుధాన్యాల నాణ్యమైన ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందింది. మూర్ తన కృషితో కంపెనీని ఉన్నత స్థాయిలో నిలిపారు. దానిలో తన ఉద్యోగుల పాత్ర గురించి ఉన్నతంగా ఆలోచించారు. తన కంపెనీలో వారికి యాజమాన్యం ఇవ్వాలనుకున్నారు. 2010లో తన 81పుట్టిన రోజు సందర్భంగా నాటి 209మంది ఉద్యోగులకు యాజమాన్య వాటాలను కేటాయించారు. అప్పటికే మూర్ యాజమాన్యం నుంచి వైదొలగడం విశేషం. ప్రస్తుతం 700 మంది ఉద్యోగులున్నారు. దీంతో ఇది పూర్తిగా ఉద్యోగుల కంపెనీగా మారిపోయింది. 'ఒక కంపెనీ



ఉద్యోగుల కంటే లాభాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే సంప్రదాయాన్ని నివారించడమే నా ఉద్దేశం. సంస్థను విక్రయించమని చాలా మంది నన్ను కలిశారు. నా నిర్ణయాన్ని చెబితే అవహేళన చేశారు. విజయం సాధించేందుకు కృషితో పాటు మన కోసం పనిచేసే వారి పట్ల దయతో మెలగడం కూడా ముఖ్యం. అందుకే సంస్థ లాభాల బాటపట్టిన వెంటనే ఉద్యోగుల కోసం నిర్ణయం తీసుకున్నా. నా దగ్గర ఎంతో డబ్బు ఉంది. వాటిని వృథాగా ఖర్చుచేయకుండా, మంచి లక్ష్యానికి చేరేందుకు వినియోగిస్తున్నాం' అని మూర్ ఓ సందర్భంగా తెలిపారు. ఫోర్బ్స్ ప్రకారం, బాబ్స్ రెడ్ మిల్ ఆదాయం 2018 నాటికి 100 మిలియన్ డాలర్లుగా అంచనా.

## కొత్త బిజినెస్‌లోకి టాటా గ్రూప్..

**ముంబై, ఫిబ్రవరి 21:** ఇటీవల ఆపిల్ కంపెనీతో భాగస్వామ్యం కుదుర్చుకుని టాటా గ్రూప్ చరిత్ర సృష్టించింది. కాగా ఇప్పుడు మరో కొత్త రంగంలోకి అడుగులు పెట్టేందుకు సిద్ధమవుతోంది. సెమీకండక్టర్స్ తయారీని ప్రోత్సహించేందుకు భారత ప్రభుత్వం పలు విధాల ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా ఆ రంగానికి 76వేల కోట్ల ప్రోత్సాహకాలను కూడా ప్రకటించింది. దీంతో సెమీకండక్టర్ పరిశ్రమలో అవకాశాలను చేజిక్కించుకునేందుకు వివిధ కంపెనీలు పోటీపడుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లోనూ వాటికి మంచి డిమాండ్ ఉండడంతో అందరి కళ్లూ దీనిమీదే ఉన్నాయి. ఇప్పటి వరకు అమెరికాకు చెందిన మైక్రాన్ మాత్రమే భారత్‌లో సెమీకండక్టర్ ప్లాంట్ ఏర్పాట్లుకు చర్యలు చేపట్టింది. దేశీయ కంపెనీలు ఏవీ ఈ తరహా కార్యకలాపాల్లో పాలుపంచుకోలేదు. ఈ లోపాన్ని అధిగమించేందుకు టాటా గ్రూప్ ముందుకొచ్చింది. అస్సాంలో 25వేల కోట్లతో సెమీకండక్టర్ ప్లాంట్ ఏర్పాటుకు సిద్ధమైంది. ప్రభుత్వం నుంచి ఆమోదం లభిస్తే సెమీకండక్టర్ పరిశ్రమలో అడుగుపెట్టిన మొట్టమొదటి దేశీయ కంపెనీగా టాటా గ్రూప్ చరిత్ర సృష్టించడం ఖాయం. అనుమతుల ప్రక్రియ చివరి దశలో ఉందని ఎలక్ట్రానిక్స్, ఐటిశాఖ సహాయమంత్రి రాజీవ్ చంద్రశేఖర్ కూడా స్పష్టం చేశారు. ప్రాజెక్ట్ మొత్తం వ్యయంలో ప్రభుత్వం 50 శాతం సబ్సిడీని కూడా ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. కాగా ఇప్పుడు టాటా గ్రూప్‌తో పాటు సిజి పవర్, గెయిన్స్ టెక్నాలజీ, ఫాక్స్‌కాన్- హెచ్‌సిఎల్, హిరానందని గ్రూప్ కూడా సెమీకండక్టర్ ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి దరఖాస్తు సమర్పించాయి.

## నోకియా నుంచి 250 మంది ఔట్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 21:** ఉద్యోగులకు ప్రముఖ స్మార్ట్‌ఫోన్ తయారీసంస్థ నోకియా భారీ షాకిచ్చింది. పునర్వ్యవస్థీకరణ ప్రణాళికల్లో భాగంగా భారత్‌లో పనిచేస్తున్న 250 మంది ఉద్యోగుల్ని విధుల నుంచి తొలగిస్తున్నట్లు తెలిసింది. దేశీయంగా పలు టెలికం సంస్థలు 5జి కార్యకలాపాల్ని ముమ్మరం చేస్తున్నాయి. అయితే వాటికి ఉన్నంత డిమాండ్ నోకియా 5జి పట్ల లేదు. దీంతో 5జి మార్కెట్‌లో నోకియా సత్తా చాటుతుందా? లేదా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్న తరుణంలో నోకియా ఉద్యోగులకు ఉద్వాసన నిర్ణయం తీసుకుంది. ఫలితంగా మనీ, టెక్నాలజీ, లీగల్ స్టఫ్ ఇన్‌ఛార్జ్‌ల వంటి పలు కీలక విభాగాల్లో ఉద్యోగుల్ని ఇంటికి సాగనంపేందుకు ప్రయత్నిస్తుంది. అదేసమయంలో మొబైల్ నెట్‌వర్క్స్, క్లౌడ్, నెట్‌వర్క్ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి మూడు విభాగాలుగా విభజించనుంది. ప్రతి విభాగం భారత్‌లో నోకియా వ్యాపారాల్లో వివిధ విభాగాలపై దృష్టిసారించింది.

## జీ ఎంటర్‌టైన్‌మెంట్ షేర్ల పతనం

**ముంబై, ఫిబ్రవరి 21:** జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ షేర్లు బుధవారం మళ్లీ నష్టాల్లోకి జారుకున్నాయి. సోనీ పిక్చర్స్‌లో విలీనం కోసం మళ్లీ ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వెలువడడంతో మంగళవారం జీ షేర్లు 8.03 శాతం పెరిగిన విషయం విదితమే. అయితే కంపెనీ ఖాతాల్లో దాదాపు రూ.2వేల కోట్ల విలువ చేసే అవకతవకలను మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి ఇటీవల గుర్తించినట్లు బుధవారం వెల్లడైంది. ఈ నేపథ్యంలో షేరు విలువ బుధవారం 11శాతానికిపైగా నష్టపోయి రూ.171 వద్ద ట్రేడయింది. ఓ కేసులో భాగంగా జీ వ్యవస్థాపకులపై విచారణ జరుపుతున్న క్రమంలో కంపెనీ నుంచి రూ.2వేల కోట్లు అక్రమంగా తరలించినట్లు సెబి గుర్తించిందని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వర్గాలు వెల్లడించాయి. అయితే కంపెనీ అధికారుల నుంచి సమాచారం అందిన తర్వాత ఈ మొత్తంలో మార్పు ఉండే అవకాశం ఉందని సమాచారం. అందుకోసం జీ వ్యవస్థాపకుడు సుభాష్ చంద్ర, ఆయన కుమారుడు పునీత్ గోయెంకా, బోర్డు సభ్యులను సెబి వివరణ కోరినట్లు తెలుస్తోంది. దీనిపై ఇప్పటి వరకు జీ, సెబి అధికారికంగా స్పందించలేదు. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్‌తో కుదిరిన విలీన ఒప్పందాన్ని కల్వర్ మ్యాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ రద్దు చేసుకున్న విషయం విదితమే. అయితే దీన్ని తిరిగి పునరుద్ధరించేందుకు ఇరు సంస్థలు చర్చలు జరుపుతున్నాయని వచ్చిన వార్తలను జీ తోసిపుచ్చింది. సుభాష్ చంద్ర గోయెంకా తమ సొంత ప్రయోజనాల కోసం కంపెనీ నిధులను దారి మళ్లించారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. దీనిపై సెబి గతకొంత కాలంగా దర్యాప్తు జరుపుతోంది.

## జునిపర్ హోటల్స్ ఐపిఒ షురూ..

**ముంబై, ఫిబ్రవరి 21:** జునిపర్ హోటల్స్ ఐపిఒ బుధవారం ఓపెన్ అయింది. ఈ పబ్లిక్ ఇష్యూ ఫిబ్రవరి 23తో ముగుస్తుంది. సరాఫ్ హోటల్స్, దాని అనుబంధ సంస్థ జునిపర్ ఇన్వెస్ట్‌మెంట్స్, టూ సీస్ హోల్డింగ్స్ యాజమాన్యంలో ఇది కొనసాగుతోంది. ఇది హయత్ హోటల్స్ కార్పొరేషన్ పరోక్ష అనుబంధ సంస్థ కూడా జునిపర్ హోటల్స్ యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.810 కోట్లు రాబట్టింది. ఒక్కో షేరుకు రూ.360 చొప్పున 2,25,00,000 ఈక్విటీ షేర్లను కేటాయించినట్లు కంపెనీ పేర్కొంది. ఫిడిలిటీ ఫండ్స్, గవర్నమెర్ పెన్షన్ ఫండ్ గ్లోబల్, కామిగ్నాక్ పోర్ట్‌ఫోలియో, ది ప్రుడెన్షియల్ అస్యూరెన్స్ కంపెనీ, హెచ్‌ఎస్‌బిసి గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్, నెడ్‌గ్రూప్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్, మార్షల్ వేస్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజీస్, నాటిక్సిస్ ఇంటర్నేషనల్ ఫండ్స్, ష్రోడర్ ఇంటర్నేషనల్, జిఎఎం మల్టిస్టాక్ జనరల్, గోల్డ్‌మ్యాన్ ఐపిఒలో యాంకర్ ఇన్వెస్టర్లుగా పాల్గొన్నాయి. కోటాక్ మహీంద్రా ట్రస్టీ, టాటా మ్యూచువల్ ఫండ్, క్వాంట్ మ్యూచువల్ ఫండ్, బరోడా బిఎన్‌పి పారిబాస్ మ్యూచువల్ ఫండ్, ఐసిఐసిఐ ప్రుడెన్షియల్‌లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్ ఇన్సూరెన్స్, ఇన్వెస్కో ఇండియా ఈక్విటీ ఫండ్, జుపిటర్ ఇండియా ఫండ్, ఆదిత్య బిర్లా కంపెనీ, సన్‌లైఫ్ మ్యూచువల్ ఫండ్, అవెండస్, టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ కూడా పెట్టుబడి పెట్టాయి. 15 పథకాల ద్వారా ఏడు మ్యూచువల్ ఫండ్‌లకు 75 లక్షల షేర్లు కేటాయించారు. లగ్జరీ హోటల్ డెవలపర్ ఐపిఒ ద్వారా రూ.1,800 కోట్లను సమీకరించాలని భావిస్తోంది. ఇది ఆఫర్-ఫర్-సేల్ కంపోనెంట్ లేకుండా పూర్తిగా తాజా ఇష్యూ. యాంకర్ రౌండ్‌కు నిర్వాహకులు ఐసిఐసిఐ సెక్యూరిటీస్ లిమిటెడ్, జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, సిఎల్‌ఎస్ఎ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వ్యవహరించింది. ఇష్యూకి సంబంధించిన ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.342-360గా నిర్ణయించారు.




## ఇపిఎఫ్‌ఒలో కొత్తగా 8.41 లక్షల మంది చేరిక

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21:** ఇపిఎఫ్‌ఒలో డిసెంబర్ 2023లో 8.41లక్షల మంది కొత్త సభ్యులు చేరారు. ఇందుకు సంబంధించి ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ నివేదిక విడుదల చేసింది. ఇది గత మూడు నెలల్లో అత్యధికం. నవంబర్ 2023తో పోలిస్తే కొత్త సభ్యుల చేరిక 14.21శాతం పెరిగింది. గత నెల నవంబర్ 2023తో పోలిస్తే ప్రస్తుత నెలలో నికర సభ్యుల చేరికలో 11.97 శాతం పెరుగుదల నమోదు అయింది. ఈ మెంబర్‌షిప్ పెరుగుదలకు ఉపాధి అవకాశాలు పెరగడం, ఉద్యోగి ప్రయోజనాలపై పెరుగుతున్న అవగాహన కారణమని చెబుతున్నారు. డిసెంబర్‌లో చేరిన మొత్తం కొత్త సభ్యులలో 57.18 శాతం మంది 18-25యేళ్ల మధ్య ఉన్న వారు ఉన్నారు. వ్యవస్థీకృత వర్క్‌ఫోర్స్‌లో చేరిన వ్యక్తులలో ఎక్కువ మంది యువత, ప్రధానంగా మొదటి సారి ఉద్యోగార్థులుగా ఉన్నారు. కాగా అదే నెలలో దాదాపు 12.02 లక్షల మంది సభ్యులు నిష్క్రమించారు. అ సంఖ్య నవంబరు 2023 మునుపటి నెలతో పోలిస్తే గణనీయమైన 12.61 శాతం పెరుగుదలను నమోదు చేసింది. గత ఐదు నెలల్లో ఇది అత్యధికంగా ఉంది. ఇక కొత్తగా చేరిన 8.41లక్షల మంది దాదాపు 2.09 లక్షల మంది మహిళా సభ్యులు ఉన్నారు. ఈ సంఖ్య గత మూడు నెలల్లో అత్యధికంగా మహిళా శ్రామికశక్తిని నమోదు చేసింది. అంతకుముందు నవంబర్ 2023 నెలతో పోలిస్తే 7.57శాతం పెరుగుదల కనిపించింది. రాష్ట్రాల వారీగా చూస్తే మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, హర్యానా నుంచి ఎక్కువ మంది పిఎఫ్‌లో సభ్యులుగా చేరారు. ఈ రాష్ట్రాలు నికర సభ్యుల చేరికలో దాదాపు 58.33శాతంగా ఉన్నాయి. ఈ నెలలో మొత్తం 9.11 లక్షల మంది నికర సభ్యులను జోడించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14